ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గుంటూరు fb.com/vaartha

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

19-9-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 232 పేజీలు: 12 వెల: 6.50

జానీ మాస్టర్‌పై అత్యాచారం కేసు 2లో

చంద్రయాన్-4కు కేంద్ర కేబినెట్ ఆమోదం 9లో




# భారత్ మయన్మార్ సరిహద్దుకు కంచె

## రూ.31వేల కోట్లతో పనులకు శ్రీకారం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 18:** భారత్‌మైన్మార్ సరిహద్దుల్లో 31 వేల కోట్లరూపాయల వ్యయంతో సరిహద్దుకు కంచెనిర్మాణం చేపట్టాలని కేంద్రం నిర్ణయించింది. 1643 కిలోమీటర్లమేర విస్తరించిన భారత్ మైన్మార్ మధ్య ఉన్న అంతర్జాతీయ సరిహద్దుకు కంచె నిర్మాణం జరగాలని ప్రతిపాదించింది. అంతేకాకుండా ఇందుకు 31 వేల కోట్లు ఖర్చువుతాయనికూడా ప్రతిపాదనలు అందాయి. ఆయుధాలు, మందుగుండుసామగ్రి, మాదకద్రవ్యాల అక్రమరవాణాతోపాటు చొరబాట్లకు ఈ సరిహద్దు కేంద్రంగా మారింది. ఈక్రమంలో వీటిని నియంత్రించేందుకు 1643 కిలోమీటర్ల భారత్ మయన్మార్ సరిహద్దులో ఫెన్సింగ్ రోడ్ల నిర్మాణానికి కేబినెట్‌భద్రతా కమిటీ ఆమోదం తెలిపింది. మణిపూర్‌లో భద్రతాపరిస్థితిని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా క్రమం తప్పకుండా సమీక్షిస్తున్నారని అవసరమైన చర్యలు తీసుకుంటున్నారని ఆవర్గాలు వెల్లడించాయి. కాగా మణిపూర్, మిజోరం, నాగాలాండ్, అరుణాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల సరిహద్దులో భారత్‌మైన్మార్ సరిహద్దు ఉంది. 2018లో అమలుచేసిన భారత్ ఈస్ట్‌పాలసీలోభాగంగా సరిహద్దుకు సమీపంలో నివసించేప్రజలు ఎలాంటి పత్రాలులేకుండా ఒకరిభూభాగంలోకి మరొకరు 16 కిలోమీటర్లపరిధివరకూ వెళ్లవచ్చు. అయితే మయన్మార్‌లో ఆర్మీపాలన, సంఘర్షణలవల్ల ఆదేశప్రజలు గత ప్రభుత్వ అనుకూల సైనికులు అధికారులు భారత్‌లోకి చొరబడుతున్నారు. ఈ నేపథ్యంలో భారత్‌మైన్మార్ స్వేఛ్ఛా కదలికల వ్యవస్థను కేంద్రం రద్దుచేసింది.

# ఇక కొత్త మద్యం విధానం



బుధవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో సిఎం చంద్రబాబు

## ప్రజారోగ్యానికి ప్రాధాన్యమిస్తూ 'స్టేమి' పథకం

## పోలవరం డయాఫ్రంవాల్ నిర్మాణం పాత ఏజెన్సీకే

## బిట్స్ పిలానీ విద్యాసంస్థ స్థాపనకు చర్యలు

## కేబినెట్ నిర్ణయాలు

**విజయవాడ సెప్టెంబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో నూతన మద్యం విధానం అమలుకు మంత్రి మండలిలో కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. మంత్రివర్గం కొత్త లిక్కర్ పాలసీకి ఆమోదం తెలిపింది. ప్రైవేట్ మద్యందుకాణాలకు అనుమతిస్తూ తీసుకున్న నిర్ణయానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ.99కి నాణ్యమైన మద్యం అందుబాటులోకి తేవాలని మంత్రివర్గం నిర్ణయించింది సిఎం చంద్రబాబు ప్రకటించిన వరద సాయం ప్యాకేజీకి కేబినెట్ ఆమోదం తెలిపింది. మహిళలకు రూ.10 లక్షల వడ్డీలేని రుణాలు,ఉచిత బస్సు ప్రయాణంపై సమావేశంలో చర్చ జరిగింది. వీటిలో వేటిని దీపావళి నాటికి మహిళలకు కానుక ఇవ్వాలనే అంశంపై కేబినెట్‌లో చర్చ జరిగింది. ఉచిత వంట గ్యాస్ అందిద్దామా? లేక మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పిద్దామా? అనే అంశంపై మంత్రుల అభిప్రాయం తీసుకున్నారు సిఎం చంద్రబాబు నాయుడు ఏడాదికి మూడు ఉచిత వంటగ్యాస్ సిలిండర్లను ఇచ్చే పథకం వైపు మెజార్టీ మంత్రుల మొగ్గు చూపించారు. ఇక బిసిలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు సిఎం చంద్రబాబు చట్ట సభల్లో బిసిలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని మంత్రి మండలి సమావేశంలో తీర్మానం చేశారు. బిసిలకు రిజర్వేషన్లపై కేంద్రానికి సిఫార్సు చేసింది కేబినెట్ దీంతో బిసిలకు రిజర్వేషన్ల తీర్మానంపై చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. మంత్రి సవిత.. బిసిల నుంచి పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని తీసుకుని వస్తున్నట్లు సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. బీసీ-ఏలో ఉన్నత అత్యంత వెనుకబడిన కులాల అభివృద్ధికి స్కీమ్ ఫర్ ఎకానిమిక్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ డీనోటిఫైడ్.సెమినోమాడిక్ ట్రైబ్స్(సీడ్) కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామన్నారు. బిసిల వృత్తి నైపుణ్యాలను మెరుగుపరచి పీఎం-విశ్వ కర్మ పథకం వర్తింపచేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కులాల వారిగా తలసరి ఆదాయం ఆధారం బీపీఎల్ కుటుంబాలను గుర్తించి వారి ఆర్థికాభివృదికి సమగ్ర ప్రణాళిక రూపొందిస్తామన్నారు.బిసి ఉపకులాల,ఎక్కడెక్కడ నివసిస్తున్నారు వంటి వివరాలను తెలుసుకునేందుకు సర్వే నిర్వహిస్తామన్నారు. బిసి కార్పోరేషన్‌ను పునరుద్ధరించే ఆలోచన చేస్తున్నారు.

అనుసరణ జౌళీ, చేనేత రంగాలపై మరింత అధ్యయనం చేద్దామన్నారు. జౌళీ, చేనేత రంగాల అభివృద్ధికి ఆర్థిక రాయితీలతో పాటు,ఆయా రంగాల ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పిస్తామన్నారు.ఇక వాలంటీర్ల వ్యవస్థ పునరుద్దరణపై క్యేబినెట్‌లో చర్చ జరిగింది. వాలంటీర్ల వ్యవస్థ పునరుద్ధరణపై కేబినెట్ సమావేశంలో చర్చించారు. గతేడాది ఆగస్టులోనే వాలంటీర్ల కాలపరిమితి >>2




## 'ఒకే దేశం-ఒకే ఎన్నిక'కు కేంద్ర కేబినెట్ ఓకే

### జమిలిని నిర్వహించి చూపుతాం: అమిత్‌షా

### శీతాకాల సమావేశాల్లో పార్లమెంటుకు బిల్లు

### 18 రాజ్యాంగ సవరణలకు ప్యానల్ సిఫారసు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 18:** ఒకేదేశం ఒకే ఎన్నిక విధానానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో జమిలి ఎన్నికలకు ఏకగ్రీవంగా ఆమోదముద్రపడింది. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్ రూపొందించిన నివేదికను మంత్రివర్గం ఆమోదించింది. వచ్చే పార్లమెంటు శీతాకాలసమావేశాల్లో ఈ బిల్లునుప్రవేశపెట్టే అవకాశంఉంది. సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తులు, హైకోర్టు న్యాయమూర్తులతోసహా 32 పార్టీలు ప్రముఖ న్యాయమూర్తులు దీనిని సమర్థించారు. 18 రాజ్యాంగ సవరణలను ప్యానల్ సిఫారసుచేసింది. అదేవిధంగా చంద్రాయన్-4కు, గగన్‌యాన్, చంద్రయాన్ విస్తరణకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. ఒకే దేశం ఒకే ఎన్నికలు విధానాన్ని అమలుచేయడంద్వారా ఎన్నికల ప్రక్రియనున సులభతరం అవుతుందని, తద్వారా వేగవంతమైన ఆర్థికవృద్ధికి దారితీస్తుందని ప్యానెల్ వెల్లడించింది.

లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీ, పంచాయతీలకు మూడు స్థాయిల్లో ఎన్నికలు నిర్వహించడం వల్ల వలస కార్మికులు పలుమార్లు ఓటేయడంకోసం సెలవులపై తమ ప్రాంతాలకు వెళ్లాల్సివస్తోందని దీనివల్ల ఉత్పత్తిలో అంతరాయం కలుగుతుందని వెల్లడించింది. దానిని నివారించాలంటే జమిలి ఎన్నికలే ఏకైక పరిష్కారమని వెల్లడించింది. ప్రస్తుత ఎన్డీయే ప్రభుత్వ హయాంలోనే జమిలి ఎన్నికలు అమలు చేసి చూపిస్తామని కేంద్ర హోంమంత్రి ఇటీవలే స్పష్టంచేసారు. గతనెల స్వాతంత్ర్య దినోత్సవం రోజున ప్రధాని మోడీ ఎర్రకోట >>2

# వైఎస్సార్సీకి బాలినేని గుడ్‌బై

## నేడు జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌తో భేటీ



**ఒంగోలు, ప్రభాతవార్త :** ఏపీలో వైఎస్సార్సీకి మరో బిగ్‌షాక్ తగిలింది. మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి వైఎస్సార్ పార్టీకి రాజీనామా చేశారు. రాజీనామా లేఖను బుధవారం జగన్‌కు పంపించారు. అంతర్గత విభేధాలతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. గురువారం జనసేన పార్టీ అధినేత పవన్‌కల్యాణ్‌ను తాడేపల్లిలో ఆయన పార్టీ కార్యాలయంలో బాలినేని శ్రీనివాసరెడ్డి భేటీ కానున్నట్లు తెలిసింది. వైఎస్సార్సీకి వరుసగా షాక్‌ల మీద షాక్‌లు తగులుతున్నాయి. తాజాగా మరో సారి భారీ షాక్ తగిలింది.

పార్టీలో కీలకంగాఉన్న ఒక నేత రాజీనామా చేయడంతో ప్రకాశం జిల్లాలో వైఎస్సార్సీలో ప్రకంపనాలు మొదలయ్యాయి. ఒంగోలు నియోజకవర్గం నుండి బాలినేని ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మంత్రి వర్గంలో ఒక సారి మంత్రిగా, జగన్ కేబినెట్‌లో మరోసారి మంత్రిగా పని చేశారు. గత కొంత కాలంగా వైవీ సుబ్బారెడ్డితో విభేధాల కారణంగా ఆయన అధిష్టానంపై తీవ్ర అసంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తుంది. ఇటు తాను మంత్రిగా రెండున్నర సంవత్సరాల తరువాత ఆయన మంత్రి పదవిని తొలగించిన నేపథ్యంలో కూడా బాలినేని జగన్‌పై అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం. వీటితో పాటు కొన్ని అంశాల దృష్ట్యా కొద్ది రోజులు పాట అధిష్టానంపై తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలిసింది. ఇటీవల జగన్ బాలినేనికి ఫోన్ చేసి తనను కలవాలని కోరగా మరుసటి రోజు జగన్‌ను కలిసి >>2



## మరో షాక్.. గంటా పద్మశ్రీ టిడిపిలోకి

**మంగళగిరి,సెప్టెంబరు 18,ప్రభాతవార్త :** అభివృద్ధిని కాంక్షించి పలువురు వైఎస్సార్సీ నేతలు టిడిపిలో చేరుతున్నారు.ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో వైఎస్సార్సీకి భారీ షాక్ తగిలింది.ఏలూరు జిల్లా టిడిపి అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు నేతృత్వంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ గంటా పద్మశ్రీ వైఎస్సార్సీకి రాజీనామా చేసి మంత్రి నారా లోకేష్ సమక్షంలో >>2

## వరద ప్రభావిత ప్రాంతాలకు పన్ను వసూలు వాయిదా

**విజయవాడ కార్పొరేషన్, సెప్టెంబరు 18, ప్రభాతవార్త:** విజయవాడ నగరంలోని వరద ప్రభావిత ప్రాంతాలైన 32 డివిజన్లలో పన్ను వసూళ్లను తాత్కాలికంగా మూడు నెలల పాటు వాయిదా వేసినట్లు మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ప్రస్తుతం విజయవాడలో నెలకొన్న వరద పరిస్థితుల దృష్ట్యా ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు >>2

## రాష్ట్రంలో ఎఐ వర్సిటీ, స్కిల్లింగ్ అకాడెమీ



**విజయవాడ,సెప్టెంబరు18, ప్రభాత వార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఎఐ విశ్వవిద్యాలయం, స్కిల్లింగ్ యూనివర్శిటీ ఏర్పాటు చేస్తున్నట్లు సమాచార శాఖా మంత్రి కొలసు పార్థసారథి వెల్లడించారు. బుధవారం సచివాలయంలోని ప్రజా సమాచార సమావేశ ప్రాంగణంలో మీడియాతో మాట్లాడుతూ ఆ మేరకు సిఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన >>2

## జత్వానీ కేసులో మరింత లోతైన విచారణ

### -డిజిపి ద్వారకా తిరుమలరావు

**విజయవాడ,సెప్టెంబరు 18,ప్రభాతవార్త ప్రతినిధి :** ముంబయి హీరోయిన్ కాదంబరి జెత్వానీ కేసులో కీలక ట్వీస్ట్ చోటుచేసుకుంది. ఈ కేసులో కీలకంగా వ్యవహరించిన ముగ్గురు ఐపిఎస్ అధికారులను ఎపి ప్రభుత్వం సస్పెండ్ చేసింది. మరో వైపు ఈ అంశంపై ఎపి డిజిపి ద్వారకా తిరుమలరావు స్పందిస్తూ జత్వానీ కేసులో ప్రాథమిక విచారణ పూర్తయ్యిందని మీడియాకు వెల్లడించారు., ఈ కేసులో ఇంకా లోతైన విచారణ జరగాల్సి ఉందని చెప్పారు. ప్రజలకు మెరుగైనసేవలందించడమే తమ లక్ష్యమని,లైంగిక దాడులను నివారించడం కోసం ప్రజల్లో అవగాహన కల్గిస్తున్నామన్నారు. డిజిపి కార్యాలయం నుంచి వెలువడిన ప్రకటనలో పోలీసులు ధైర్యంగా పని చేసేలా వారిని సంసిద్ధం చేస్తున్నామని డిజిపి చెప్పారు. పోలీసులు సంక్షేమం కోసం కొన్ని కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. పోలీస్ క్యాంటీన్ల వర్కింగ్ కేపిటల్ క్రింద రూ.4.7 కోట్లు ఇచ్చామని చెప్పారు. పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో మౌలిక వసతులను మెరుగుపర్చేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.ప్రస్తుతం విజయవాడ,విశాఖలో మాత్రమే సైబర్ క్రైం పోలీస్ స్టేషన్లు ఉన్నాయని, అన్ని జిల్లా కేంద్రాల్లో సైబర్ క్రైం పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలను అరికట్టడానికి యాంటీ నార్కోటిక్స్ విభాగానికి సంబంధించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని తెలిపారు. విధి నిర్వహణలో ఎక్కడైనా పొరపాట్లు జరిగితే ఎప్పటికప్పుడు సమీక్షించుకొని ముందుకు సాగుతామని చెప్పారు. చిన్నపిల్లలు,బాలికలపై జరుగుతున్న లైంగిక దాడులను అందరూ కలిసి అరికట్టాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు.

100 రోజుల్లో ఒడ్డుకు చేరాం 2లో





బుధవారం రాజస్థాన్‌లోని జైపూర్‌లో ఎంఎన్ఐటి స్నాతకోత్సవంలో పాల్గొన్న రాష్ట్రపతి ముర్ము

# కేంద్ర కేబినెట్ ఓకే

>> నుంచి ప్రసంగిస్తూ జమిలి ఎన్నికల గురించి ప్రస్తావించారు. దేశవ్యాప్తంగా ఎటా ఏదో ఒక రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతున్నాయని వీటి ప్రభావం దేశ పురోగతిపై పడుతోందని ఆందోళన వ్యక్తంచేసారు. దీనినుంచి బయటపడాలంటే జమిలి ఎన్నికలే పరిష్కారమని అన్నారు. ఆదిశగా అన్ని రాష్ట్రాలు ముందుకురావాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ఎన్డీయే 3.0 సర్కారులోనే జమిలి ఎన్నికలు అమలులోకి వస్తాయని రాజకీయ వర్గాలు చెపుతున్నాయి.

ఒకదేశం ఒకేసారి ఎన్నిక నినాదం కొత్తదేమీ కాదు. భారతీయ జనతాపార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో చెపుతూనే వచ్చింది. 2019, 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూడా ఈ నినాదాన్ని వినిపించింది. అయితే ప్రతిపక్షాలనుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చింది. రాజ్యాంగ సవరణలకు అనుభవపూర్వక సవాళ్లు మరిన్ని పెరుగుతాయని వాదించాయి. అయితే ప్రధాని నరేంద్రమోడీ మూడోసారి పాలన పగ్గాలు చేపట్టిన వెంటనే ఈ సారే ఈ వ్యవస్థను అమలుచేయాలని ధృఢ సంకల్పంతో నిలిచింది. ఈ బిల్లు చట్టరూపంలోకి రావడం, వ్యవస్థను తక్షణమే అమలుచేయాలంటే చట్టసభల్లో మూడింట రెండొంతుల మెజార్టీ అవసరం అవుతుంది. ఆరుపర్యాయాలు రాజ్యాంగ సవరణలు కూడా చేయాల్సిన అవసరం ఉంది. ఇదొక సుదీర్ఘకసరత్తు అనే చెప్పాలి. బిజెపి ఆధ్వర్యంలోని కేంద్రంలోని ఎన్డీయే సర్కారుకు ఉభయసభల్లోను స్వల్ప మెజార్టీ మాత్రమే ఉంది. మెజార్టీకి 52 ఓట్లు రాజ్యభలో తగ్గుతుంటే లోక్‌సభలో 72 ఓట్లు తగ్గుతున్నాయి. ఆ తర్వాత ఈ బిల్లును అన్ని రాష్ట్రాలు కేంద్రపాలితప్రాంతాలు ఆమోదించాల్సి ఉంటుంది. ఇందుకోసం మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన ప్యానెల్ మాత్రం నిధులు ఆదాచేయడంతోపాటు వ్యయభారం తగ్గుతుందని, ఎన్నికల ప్రక్రియను మరింత పారదర్శకంగా చేసుకోగలుగుతామని చెప్పింది. మొత్తం 32 పార్టీలు, న్యాయకోవిదులు, సుప్రీంకోర్టుమాజీ ప్రధాన న్యాయమూర్తులు, హైకోర్టు న్యాయమూర్తులు ఈ ప్రక్రియకు సంపూర్ణమద్దతునిచ్చారు. ఈ కొత్తప్రక్రియ అమలుకువస్తే ఓటర్లకు మరింత సులువు అవుతుంది. ఒకే ఎన్నికల నిర్వహణ వల్ల శరవేగంగా ఆర్థికవృద్ధికి కూడా బాటలు వేస్తుంది. సుస్థిర ఆర్థికవ్యవస్థ ఏర్పడుతుందని ప్యానెల్ వాదించింది. ఒకే రౌండ్‌లో ఎన్నికల నిర్వహణ వల్ల వ్యాపార వాణిజ్య, కార్పొరేట్ సంస్థలు ఎలాంటి భయాందోళనలు లేకుండా నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంటుందని తెలిపింది. మూడంచెల్లో ఎన్నికలు నిర్వహించుకోవచ్చని కూడా సవరణలు తెచ్చింది.

లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలు, పంచాయత్‌లకు ఎన్నికలు నిర్వహించడంవల్ల ఉత్పత్తి, సరఫరా సైకిల్స్‌కు విఘాతాన్ని కూడా నివారించ వచ్చు. వలస కార్మికులు ఉద్యోగులు, ఇతర వేతన జీవులు వారిఓటు హక్కు వినియోగించు కునేందుకు సుదూర ప్రాంతాలు వెళ్లాల్సినవసరంకూడా ఉండదు. విధానాల్లో ఉన్న లోపభూయిష్ట పారదర్శకతను కూడా ఈ వన్‌నేషన్ వన్ ఎలక్షన్ కట్టడిచేస్తుంది. అనిశ్చితిని తరిమేస్తుందని ప్యానెల్ వాదించింది.

# 100 రోజుల్లో ఒడ్డుకు చేరాం

## గత ప్రభుత్వ అప్పులతో వచ్చాం, రూ. 10 లక్షల కోట్లు దాటిన రుణాలు

### మహిళలకు దీపావళి కానుకగా ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం

**విజయవాడ,సెప్టెంబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాన్ని గత ప్రభుత్వం అప్పులు పాలు చేసిం దని సిఎం చంద్రబాబు ఆరోపించారు. రాష్ట్రంలో టిడిపి,జనసేన,బీజెపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100రోజులవు తుంది. ఈ క్రమంలో ఈ వ్యవధిలో జరిగిన అభివృద్ది ఇతరంశాలపై మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ ఇది మంచి ప్రభుత్వం పేరిటఎన్డీయే శాసనసభా పక్ష సమావేశం జరిగింది.

ఎన్‌డిఏ శాసనసభా పక్షంలోని టిడిపి, జనసేన, బిజెపి ఎంఎల్ఏలు ఈ సమావేశానికి హాజరయ్యారు.ఈ సమా వేశంలో చంద్రబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వం నిధులు దుర్వినియోగం చేసింది. కేంద్రం నిధులను పక్కదారి పట్టించిందని విమర్శించారు.రాష్ట్రానికి రూ.10లక్షల కోట్లు అప్పు, రూ.లక్ష కోట్ల పెండింగ్ బిల్లులు ఉన్నాయన్నారు.

ఎంపీలు, ఎంఎల్ఏలు తమ,తమ నియోజక వర్గాల అభివృద్ధికి ఒక దార్శనీకత కలిగి ఉండాలన్నారు.అధికారంలోకి వచ్చినప్పుడు ఖజానాలో ఎక్కడా డబ్బులు లేవు,జీతాలు కుడా ఇవ్వలేని పరిస్థితి ఉందన్నారు.అయినప్పటికి ఆత్మస్థయి ర్యంతో , మొక్కవోని ధైర్యంతో ముందుకు వెళ్తున్నాం, వచ్చే అయిదేళ్ళలో 20లక్షల ఉద్యోగాల కల్పన దిశగా పనిచేస్తు న్నామన్నారు. కేంద్రం సహకారం లేకపోతే రాష్ట్రం అభివృద్ధి చెందదు. వచ్చే రెండేళ్ళలో పోలవరం ఫేజ్-1 పూర్తి చేస్తామన్నారు. రాష్ట్రంలో మహిళలకు ఎన్డీయే ప్రభుత్వం సూపర్ సిక్స్‌లో భాగంగా ప్రకటించి ఉచిత గ్యాప్ సిలిండర్లు పంపిణీ పథకాన్ని దీపావళి పండుగ సందర్భంగా అమలు చేయాలని సిఎం చంద్రబాబు నిర్ణయించారు. మహాశక్తి పథకం కింద పేదలకు ఉచి తంగా మూడు వంట గ్యాస్ సిలిండర్లు ఇస్తామని ఎన్ని కల ప్రణాళికలో ప్రకటించామన్నారు. అన్ని వాగ్దానాలు నిలపుకుంటామన్నారు.ఈ పథకం ద్వారా తెల్లరేషన్ కార్డుఉన్న లబ్దిదారులకు, ప్రతి ఇంటికి 3గ్యాస్ సిలిండర్లును ఉచితంగా ప్రభుత్వం అందించనుంది

**సీఎం చంద్రబాబు గొప్ప దార్శనికుడు:పవన్**

చంద్రబాబు దార్శినికులని, ఆయన అను నిత్య తనను ఆశ్చర్యపరుస్తూనే ఉంటారని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.ఎన్డీఏ శాసనసభాపక్ష సమావేశంలో ఆయన మాట్లా డుతూ చంద్రబాబు నాయకత్వంలో పనిచేయడం సంతోషంగా ఉందన్నారు.

100 రోజుల్లో చాలా హామీలు నెరవేర్చా మన్నారు.ఫించన్ పెంచేందుకు ఖజానాలో డబ్బులు లేవు, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికి ఫించన్లుపెంచామన్నారు. నిర్జీవమవు తున్న పంచాయతీలకు రూ.1,452 కోట్లు ఇచ్చాన్నారు.

**ఇది ప్రజా ప్రభుత్వం - దగ్గుబాటి పురందేశ్వరి**

సమావేశంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు,ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధికి కేంద్రం ఎంతగానో సహకరమందిస్తు న్నారు. ప్రజల పక్షాన ఎన్డీఏ కూటమి 100 రోజులు అనుహ్యంగా పాలనను అందించింద న్నారు.

సిఎం చంద్రబాబు, డి.సీఎం పవన్ కల్యాణ్, బిజెపి మంత్రి సత్యకుమార్ యాదవ్ ఎంతో సమన్వయంతో పనిచేస్తున్నారన్నారు.




ఎన్డీయే శాసనసభా పక్ష సమావేశంలో ప్రసంగిస్తున్న సిఎం చంద్రబాబు, వేదికపై ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, టిడిపి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా రాజేశ్వరరావు, దగ్గుబాటి పురందేశ్వరి

# ఎఐ వర్సిటీ, స్కిల్లింగ్ అకాడెమీ

>> మంత్రి మండలి నిర్ణయం తీసుకుందన్నారు. భోగాపురం విమానాశ్రయానికి అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయంగా నామకరణం చేసినట్లు తెలిపారు.ఎస్‌టీ ఎలివేషన్ మయోకార్డియల్ ఇన్ఫ్రాక్షన్(స్టెమీ), రాష్ట్రీయ బాలస్వాస్థ్య కార్యక్రమాలు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.విజన్ డాక్యుమెంట్ వికసిత్ ఆంధ్ర 2047 పేరును స్వర్ణాంధ్ర 20247గా మార్చడానికి మంత్రి మండలి ఆమోదం తెలిపిందన్నారు. సెప్టెంబరు 21 నుండి అక్టోబర్ 5వరకు స్టేక్ హోల్డర్స్ సంప్రదింపులు అనంతరం 1 నవంబర్ 2024 విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేయాలని మంత్రి మండలి నిర్ణయించింది.ప్రజా జీవితంలోని ప్రతి అంశంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలనే లక్ష్యంతో సాంకేతిక విద్యను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు.

# వైఎస్సార్ న్యాయ నేస్తం ఇకపై న్యాయమిత్ర

**విజయవాడ.సెప్టెంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** జూనియర్ న్యాయవాదులకు ఆర్థికంగా ఊత మిచ్చే 'వైఎస్ఆర్ నేస్తం' పథకం పేరును మారుస్తూ ఎపి ప్రభుత్వం బుధవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. ఇకపై ఈ పథకం పేరు న్యాయమిత్రగా వ్యవహారంలో ఉంటుంది. న్యాయశాఖ కార్యదర్శి వి.సునీత బుధవారం ఉత్తర్వులు జారీ చేసారు.

ఈ పథకానికి సంబంధించి త్వరలో జారీ చేయనున్నట్లు పేర్కొన్నారు.న్యాయమిత్ర పథకం ద్వారా జూనియర్ న్యాయవాదులకు ఉపకార వేతనం అందిస్తారు.

# భారీగా పెరిగిన వంట నూనెల ధరలు

**విజయవాడ సెప్టెంబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం వంట నూనెల దిగుమతి సుంకాన్ని పెంచుతుందని ప్రకటించిన వెంటనే వాటి ధరలు భారీగా పెరిగిపోయాయి. ధరలు అనుహ్యంగా ఏకంగా లీటర్ కు రూ.15 నుంచి రూ.20వరకు పెరిగాయి. నాలుగురోజుల కితం ఉదయం వరకు రూ.115ఉన్న సన్‌ఫ్లవర్ ఆయిల్ ప్యాకెట్ అదే రోజు సాయంత్రానికి రూ.130 చేరుకుంది. ఇక బయటి మార్కెట్లో రూ. 100 ఉన్న పామాయిల్ ప్రస్తుతం రూ.115 అయింది. కేంద్ర ప్రభుత్వం సోయా, ఫ్లవర్, పాం ఆయిల్ పై సుంకం విధిస్తున్నట్లు తెలపగా దుకాణదారులు వెంటనే భారీగా పెంచేశారు. కేవలం వంటలు మాత్రమే కాదు. దీపారాధనకు ఉపయోగించే నూనె కూడా ధరను పెంచేశారు.

# వైఎస్సార్సీకి బాలినేని గుడ్‌బై

>> వచ్చారు. అయితే ఆ సమావేశంలో చర్చలు విఫలమైనట్లు తెలిసింది. జిల్లా బాధ్యతలు తీసుకోమని జగన్ కోరగా అందుకు సున్నితంగా తిరస్కరించినట్లు సమాచారం. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తనను పట్టించుకోకుండా అధికారం లేనప్పుడు పార్టీ బాధ్యతలు చేపట్టమనడం నా వల్ల కాదని స్పష్టం చేసినట్లు సమాచారం. తాను వైఎస్సార్సీ పార్టీని వీడనున్నట్లు జగన్‌మోహన్ రెడ్డికి చెప్పినట్లు సమాచారం. ఇందుకు జగన్ ఆలోచించుకో పార్టీ వీడవద్దు అని అన్నట్లు విశ్వస నీయ వర్గాల సమాచారం. జగన్‌తో మంతనాలు జరిపి జగన్‌తో చర్చించిన అనంతరం హైదరాబాద్ వెళ్లారు. జగన్‌మోహన్‌రెడ్డి మాజీ మంత్రి విడుదల రజినిని, మాజీ ఎమ్మెల్సీ సతీష్‌రెడ్డిలను బాలినేని వద్దకు రాయభారం పంపినట్లు సమాచారం. అయితే రాయభారంలో కూడా బాలినేని, రజని, సతీష్‌రెడ్డిల మధ్య నాలుగు గంటల పాటు చర్చిం చినట్లు సమాచారం. అయితే ఆ చర్చలు కూడా సఫలీకృతం కాలేదని తెలిసింది. పార్టీ వీడతానని వారికి కూడా స్పష్టం చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో బుధవారం బాలినేని వైఎస్సార్సీకి రాజీనామా చేశారు.

ప్రకాశం జిల్లాతో పాటు గుంటూరు, నెల్లూరు జిల్లాల్లో వైఎస్సార్సీకి బాలినేని పార్టీ వీడటం వల్ల ఎంతోకొంత నష్టం వాటిల్లే అవకాశం ఉంది. గురువారం డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌తో భేటీ అయిన తరువాత పార్టీలో ఎప్పుడు చేరేది ఒక నిర్ణయానికి వస్తారు. ఈ సందర్భంగా బాలినేని మీడియాతో మాట్లాడుతూ పలు కారణాలతో వైఎస్సార్సీ నేను రాజీనామా చేశా, రాజకీయాలు వేరు, బంధుత్వాలు వేరు, జగన్ రాజకీయాలు సరిగ్గా లేనప్పుడు తాను వ్యతిరేకించా, రాజకీయాల్లో హుందాగా వ్యవహారించాలని బాలినేని పేర్కొన్నారు. విలువలు కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, రాజకీయాలకు అతీతంగా ఏ పార్టీ వ్యక్తి వచ్చినా సాయం చేస్తా, సాయం చేసే గుణం తనదని, ప్రజల తీర్పు శిరోధార్యం అంటూ బాలినేని లేఖలో పేర్కొన్నారు.

# పన్ను వసూలు వాయిదా

>> పడుతున్నందున వరద ప్రభావిత ప్రాంతా లలో నివసిస్తున్న ప్రజల ఆర్థిక స్థితిగతులను దృష్టిలో ఉంచుకొని సిఎం చంద్రబాబు ఆదేశాల మేరకు,పురపాలక,పట్టణాభివృద్ధి మంత్రి పొంగూరు నారాయణ సూచనల మేరకు 1,5,7,16,17,18,19,20,21,22,30,32,40, 41,42,43,44,45,46,47,54,55,56,57,58,59,60,61,62,63,64 డివిజన్లలో మూడు నెలల పాటు నగరపాలక సంస్థ వారికి చెల్లిం చాల్సిన ఆస్థి పన్ను,తదితర పన్నుల వసూళ్లను తాత్కాలింకగా వాయిదా వేసినట్లు ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# గంటా పద్మశ్రీ టిడిపిలోకి

>> టిడిపిలో చేరారు.ఆమెతోపాటు వైఎస్సార్సీ జిల్లా బిసి సెల్ అధ్యక్షుడు గంటా ప్రసాదరావు, పామర్తి అచ్యుత్ గౌడ్,అశోక్, ఎస్.కిషోర్, మురళీ, రెడ్డి కిషోర్ టిడిపిలో చేరారు.ఉండవల్లి నివాసంలో వీరందరికీ పసుపు కండువాలు కప్పిమంత్రి లోకేష్ సాదరంగా పార్టీలోనికి ఆహ్వానించారు.ఈ సంద ర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని ఆకాంక్షించారు.

# జానీ మాస్టర్‌పై అత్యాచారం కేసు

## 376, 506, 323(2) సెక్షన్ల కింద కేసు నమోదు

**హైదరాబాద్ (నార్సింగి), సెప్టెంబరు 18 ప్రభాతవార్త :** ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌పై నార్సింగి పోలీసు స్టేషన్‌లో అత్యాచారం కేసు నమోదైంది. అసిస్టెంట్ కొరియోగ్రాఫర్‌గా పని చేస్తున్న ఉత్తరప్రదేశ్‌కు చెందిన 21.ఏళ్ల యువతి జానీ మాస్టర్‌పై కేసు పెట్టింది. ఆమె తన ఫిర్యాదులో తనపై జానీ మాస్టర్ లైంగిక దాడి చేశాడని, దూషిస్తు న్నాడని, శారీరకంగా, భౌతికంగా వేధిస్తున్నా డని, తనను కొట్టి గాయపరిచాడని, తనకు సినిమా రంగంలో అవకాశాలు రాకుండా కొరియోగ్రాఫర్ సంఘం అధ్యక్ష పదవిని అడ్డు పెట్టుకొని వేధిస్తున్నాడని పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు ఆ యువతి ఫిర్యాదు మేరకు జానీ మాస్టర్‌పై భారత న్యాయ సంహిత సెక్షన్లు 376,506, 323(2) కింద కేసులు పెట్టారు. ముంబై, చెన్నై, హైదరాబాద్ నగరా లలో జరిగే ఔట్‌డోర్ షూటింగ్‌ల సమయంలో తనను తీవ్రంగా వేధించాడని యువతి కొన్ని ఆధారాలు పోలీసులకు చూపించినట్లు తెలిసింది. గతంలో కూడా సతీష్ అనే కొరియో గ్రాఫర్ సైతం జానీ మాస్టర్‌పై ఫిర్యాదు చేశాడు. జానీ మాస్టర్ తన అధ్యక్ష పదవిని అడ్డుపెట్టుకొని అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నాడని, ఇతరుల అవకాశాలను హరిస్తున్నాడన్న ఆరోప ణలు ఉన్నాయి.

పోలీసులు జానీ మాస్టర్ గత నేర చరిత్ర, ఇప్పుడు అందుతున్న ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. జానీ మాస్టర్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడని, ఆయనను అదుపులోకి తీసుకునేందుకు మా టీంలు పని చేస్తున్నాయని పోలీసులు పేర్కొంటున్నారు.

# ఇక కొత్త మద్యం విధానం

>> ముగిసిందని అధికారులు తెలిపారు. ఏడాది క్రితమే వాలంటీర్లను జగన్ తొలగించారని 2023 లో వాలంటీర్ల పదవీకాలం ముగిసినా రెన్యువల్ చేయలదేని మంత్రులు పేర్కొన్నారు. వాలంటీర్ల పునరుదరణపై మరింత సమాచారం తీసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. పోలవరం డయాఫ్రమ్ వాల్ నిర్మాణం సీడబ్ల్యూసీ సూచనల మేరకు పాత ఏజన్సీకే ఇవ్వాలని నిర్ణయం, ఏకే ఏజెన్సీకి పనులు కేటాయించడం వల్ల తదనంతరం ఏమైనా సమస్యలు తలెత్తినా ఏజెన్సీ బాధ్యత ఉంటుందని అభిప్రాయపడిన మంత్రి వర్గం. ప్రజారోగ్యానికి ప్రాధాన్యమిస్తూ స్టెమీ పథకం ప్రారంభం, ఆధార్ తరహాలో విద్యార్థులకు అపార్ గుర్తింపు కార్డులు. 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పన, హోంశాఖలో కొత్త కార్పొరేషన్ ఏర్పాటు. ఈ కొత్త కార్పొరేషన్‌కు రూ.10 కోట్ల కార్పస్‌ఫండ్, వాలంటీర్లను, సచివాలయాలను వివిధ శాఖాల్లో కలిపేలా చర్యలు, ఎస్ఆర్ఎం యూనివర్సిటీకి డీమ్డ్ హోదా ఇచ్చేందుకు క్యాబినెట్ ఆమోదం. రూ.1000 కోట్లతో రాష్ట్రంలో బిట్స్ పిలానీ విద్యాసంస్థ స్థాపనకు చర్యలు, కౌలు కార్డుల నమూనా మార్చాలని క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. పోలవరం ప్రాజెక్టు డయాఫ్రం వాల్ నిర్మాణం పనులు పాత ఏజెన్సీకే ఇవ్వాలని నిర్ణయం, మాజీ సైనికుల సంక్షేమానికి కార్పొరేషన్ ఏర్పాటుకు క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది.

# ప్రకాశం బ్యారేజ్‌వద్ద ఒక బోటు తొలగింపు

**విజయవాడ,సెప్టెంబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలోని ప్రకాశం బ్యారేజీ గేట్ల దగ్గర నీటిలో చిక్కుకున్న భారీ బోటు తొలగింపు ప్రక్రియ ఎట్టకేలకు విజయవంతమైంది.వారం రోజులకు పైగా ప్రకాశం బ్యారేజీ గేట్లు వద్ద అడ్డం పడిన పడవలను తొలిగించేందుకు విశ్వప్రయత్నం చేస్తున్నారు.

వివిధ పద్దతుల్లో ఈ బోట్లు తీసేందుకు ప్రయ త్నాలు సాగిన విజయవంతం కాలేదు.నాలుగు రకాల ప్రణాళికలతో ఈ ప్రయత్నాలు జరిగాయి. దీంతో 5వ ప్రయత్నంగా బెకెం ఇన్‌ఫ్రా సంస్థ ఇంజినీర్లు రంగంలోకి దిగారు.సరికొత్త ప్రణాళికను అమలు చేసి 40టన్నుల బరువున్న భారీ బోటును ఒడ్డుకు చేర్చారు. డ్రెడ్జింగ్ చేసే రెండు భారీ బోట్లుకు గడ్డర్లును అమర్చి చిక్కుకున్న పడవను ఒడ్డుకు చేర్చారు.

బుధవారం మిగిలిన పడవలను ఇదే విధానంలో బయటకు తీసే ప్రక్రియను ఇంజినీర్లు కొనసాగిస్తున్నారు. గేట్ల దగ్గర చిక్కుకున్న బోటును భారీ పడవను పున్నమి ఘాట్ ఒడ్డుకు ఇంజినీర్లు చేర్చారు.

భారీ బోటును తొలిగించిన ఇంజినీర్లను జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామా నాయుడు అభినందించారు.8 రోజులుగా చేస్తున్న ప్రయత్నాలు విజయవంతం కావడం పట్ల ఆనందం వ్యక్తం చేసారు.

## వారం - వర్జ్యం

తేది : 19-09-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
విదియ రా.12.40
ఉత్తరాభాద్ర ఉ.8.03, రేవతి తె.5.15
వర్జ్యం : సా.6.39-8.04
దు.ఉ.10.08-10.57,
(2) మ.3.01-3.50
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:** ప్రయాణాలలో ఆటంకాలు ఎదురై చికాకులుపెడతాయి. కోపతాపాలకు దూరంగావుండండి.

**వృషభం :** ఉద్యోగాలలో బాధ్యతలు పెరిగినా సమర్ధవంతంగా నిర్వ హిస్తారు. క్రయవిక్రయాలలో ప్రోత్సాహం.

**మిథునం:** సన్నిహితుల నుండి వచ్చిన వార్తవల్ల ఆనందం కలుగుతుంది. వస్తువులు కొనుగోలు.

**కర్కాటకం :** ముఖ్యమైన వ్యవహారాలలో తొందరపాటు వద్దు. సాంకేతిక విద్య లపై ఆసక్తి చూపుతారు.

**సింహం:**వృత్తి-వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు. ఉద్యోగాలలో ఆర్థిక లాభాలు పొందుతారు.

**కన్య :** ముఖ్యమైన వ్యవహారాలలో విజయంసాధిస్తారు. ఆర్థిక లావాదేవీలు అనుకూలంగా ఉంటుంది.

**తుల :** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. సామాజిక సేవా కార్యక్రమా లలో చురుకుగా పాల్గొంటారు.

**వృశ్చికం:** దీర్ఘకాలిక సమస్యలనుండి బయటపడతారు. వాహనాల విషయాలలో జాగ్రత్త అవసరం.

**ధనుస్సు:** గృహనిర్మాణ ఆలోచనలు కలసివస్తాయి. బంధువుల నుండి కీలక సమాచారం అందుతుంది.

**మకరం:**ఆకస్మికంగా ప్రయాణాలలో నూతన పరిచయాలు. సంతానం నుండి ధనలాభం పొందుతారు.

**కుంభం:** ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. రుణాలు తీరి ఊరటచెందుతారు. వాహన సౌఖ్యం.

**మీనం :** దూర ప్రయాణాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ఆరోగ్యంపట్ల జాగ్రత్త అవసరం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

THE GOVERNMENT OF BODOLAND
Results of 18/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:12
1st Prize Rs.100000/- 922277
2nd Prize Rs.7000/- 89435
3rd Prize Rs.3500/-
12853 42890 43190 49300 49313
56531 61899 64364 68901 87654
4th Prize Rs.200/-
0640 1625 3055 4807 5213
6208 7346 8147 9180 9502
5th Prize Rs.100/-
0585 1017 1664 1869 3644
4103 4971 6704 6970 8864
6th Prize Rs.50/-
0056 1912 3416 4992 6522 8434
0114 2012 3465 5168 7002 8688
0197 2090 3572 5197 7059 8757
0277 2202 3642 5505 7186 8777
0301 2248 3734 5552 7272 8945
0380 2404 3778 5678 7304 8949
0454 2609 4047 5684 7402 8958
0470 2611 4122 5834 7533 9058
0569 2768 4182 5876 7563 9301
0727 2854 4194 5921 7568 9406
0754 2860 4287 5933 7673 9500
0762 2995 4358 5942 7771 9734
0952 3027 4384 6023 7829 9811
0970 3107 4415 6079 7842 9866
1157 3145 4462 6140 7849 9930
1495 3147 4558 6246 8344
1863 3386 4867 6466 8423

SINGAM SERIES Dr No:12
1st Prize Rs.100000/- 589019
2nd Prize Rs.7000/- 30101
3rd Prize Rs.3500/-
01385 05200 41434 48166 48572
61888 75344 79082 91722 97424
4th Prize Rs.200/-
0108 1366 1951 2376 3443
3883 4387 6565 9336 9997
5th Prize Rs.100/-
0221 1821 2005 3787 6482
7408 7661 8308 9667 9675
6th Prize Rs.50/-
0291 1691 3218 5031 7185 8890
0377 1764 3226 5083 7192 9009
0405 1816 3241 5125 7388 9155
0428 1872 3253 5189 7469 9217
0435 1935 3287 5342 7479 9332
0482 1938 3553 5420 7628 9351
0578 2081 3705 5571 7987 9446
0682 2404 3769 5729 8004 9457
0686 2459 4003 5760 8013 9603
0759 2868 4072 5792 8049 9617
0905 2869 4095 5970 8085 9626
1023 2892 4109 6074 8135 9726
1327 3054 4156 6112 8258 9778
1423 3095 4282 6497 8358 9790
1509 3149 4752 6573 8483 9972
1560 3175 4851 6951 8751
1613 3177 4966 7126 8886

KUIL SERIES Dr No:12
1st Prize Rs.100000/- 445787
2nd Prize Rs.7000/- 97615
3rd Prize Rs.3500/-
16344 33535 34678 48019 57031
63247 65077 73223 76335 88392
4th Prize Rs.200/-
1179 4524 5233 5322 6714
7440 9448 9549 9709 9942
5th Prize Rs.100/-
0288 1138 1151 1955 1977
2319 3496 4287 6687 8846
6th Prize Rs.50/-
0093 1027 2863 4573 6408 8589
0115 1115 2868 4742 6410 8594
0125 1207 2912 4765 7037 8635
0153 1306 2973 5187 7072 8716
0173 1326 3043 5207 7183 8835
0251 1459 3165 5293 7195 8866
0267 1492 3198 5429 7200 8937
0318 1929 3366 5889 7413 9085
0377 2053 3390 5897 7422 9091
0438 2079 3446 5898 7425 9153
0531 2085 3610 5971 7690 9185
0629 2170 3651 5974 7951 9410
0652 2313 3941 6042 7961 9595
0708 2469 4124 6172 8021 9724
0774 2558 4160 6235 8114 9888
0820 2686 4502 6261 8245
0974 2841 4525 6281 8273

ROSA SERIES Dr No:12
1st Prize Rs.100000/- 311963
2nd Prize Rs.7000/- 66582
3rd Prize Rs.3500/-
13773 17195 42211 66710 70966
77359 83335 88152 93580 97556
4th Prize Rs.200/-
0974 1071 1348 3864 4003
5037 5600 5885 6551 8262
5th Prize Rs.100/-
1400 1668 1905 4747 5094
5705 6436 7080 7790 9387
6th Prize Rs.50/-
0314 2952 4552 6161 8066 9052
0350 3102 4661 6220 8067 9059
0644 3399 4761 6292 8068 9204
0779 3410 4807 6630 8070 9350
0796 3674 4836 6873 8086 9363
0864 3700 4868 6901 8132 9406
1310 3764 4976 6938 8341 9493
1327 3810 5067 7025 8522 9540
1404 3865 5307 7277 8536 9546
1880 3935 5382 7301 8570 9711
1918 4185 5456 7352 8603 9742
2018 4261 5536 7379 8625 9785
2107 4360 5787 7497 8642 9786
2205 4430 5878 7537 8672 9885
2743 4435 6020 7623 8673 9975
2749 4468 6043 7673 8776
2870 4503 6095 7814 8864

DEAR SERIES Dr No:12
1st Prize Rs.100000/- 717302
2nd Prize Rs.7000/- 70864
3rd Prize Rs.3500/-
06290 06748 15087 18539 32904
34884 51253 60104 69450 71251
4th Prize Rs.200/-
2068 2096 2815 4181 4202
5037 5239 5751 8690 9913
5th Prize Rs.100/-
0092 1109 3173 3423 3663
4843 5990 6082 6167 9798
6th Prize Rs.50/-
0063 1698 2892 4522 6824 8777
0079 1802 3000 4788 6847 8804
0173 1809 3123 4811 7049 8840
0367 1891 3238 4863 7448 8956
0450 1945 3388 5160 7615 9048
0480 2052 3396 5175 7644 9281
0515 2073 3755 5212 7740 9345
0625 2192 3769 5393 7830 9384
0823 2207 3844 5747 7889 9411
0880 2366 3854 5952 7955 9612
1162 2368 3981 6006 8032 9698
1307 2387 4038 6159 8109 9793
1319 2576 4177 6255 8312 9801
1405 2592 4294 6384 8470 9859
1496 2624 4312 6393 8495 9869
1579 2831 4416 6466 8661
1669 2842 4481 6803 8742

THANGAM SERIES Dr No:12
1st Prize Rs.100000/- 195304
2nd Prize Rs.7000/- 02844
3rd Prize Rs.3500/-
12534 22917 34757 36949 53593
59921 76115 82526 83638 93511
4th Prize Rs.200/-
1618 1924 2605 3880 5101
6036 6789 7758 7814 8944
5th Prize Rs.100/-
1304 2184 2383 3235 4762
7765 8193 8803 9782 9944
6th Prize Rs.50/-
0006 1714 3224 4726 7062 8411
0033 1791 3240 4905 7266 8599
0476 1997 3264 5008 7287 8716
0644 2001 3512 5134 7362 8722
0856 2082 3516 5325 7424 8824
0913 2211 3675 5384 7462 8919
0991 2221 3970 5672 7603 8927
1016 2348 3979 6016 7614 8978
1092 2417 4047 6095 7672 8988
1127 2521 4057 6189 7684 9310
1180 2656 4202 6230 7825 9392
1247 2748 4324 6272 8280 9622
1275 2949 4386 6472 8284 9744
1327 2964 4393 6496 8313 9817
1453 3050 4395 6652 8376 9924
1605 3105 4451 6893 8403
1708 3120 4697 6980 8410

THE GOVERNMENT OF BODOLAND
Results of 18/09/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:12
1st Prize Rs.100000/- 216235
2nd Prize Rs.7000/- 73429
3rd Prize Rs.3500/-
01241 10270 12762 28096 31101
33904 37447 39408 73455 74406
4th Prize Rs.200/-
0575 1187 3232 3414 5108
7701 9260 9521 9725 9811
5th Prize Rs.100/-
0163 0997 2260 2908 3266
3391 5985 6748 8440 9179
6th Prize Rs.50/-
0103 1216 3312 5338 6867 8544
0140 1333 3494 5363 6935 8772
0165 1529 3785 5430 7110 8899
0184 1668 3989 5437 7118 8920
0222 1696 4066 5473 7196 9185
0258 1737 4181 5584 7349 9237
0437 1829 4243 5705 7422 9250
0476 1918 4441 5766 7465 9434
0533 1964 4521 5799 7540 9527
0668 2409 4537 5838 7752 9535
0771 2442 4790 5871 7759 9543
1024 2496 4880 6133 7775 9619
1083 2550 4908 6436 7912 9685
1127 2746 5001 6482 7987 9850
1167 3011 5013 6519 8043 9926
1174 3140 5201 6557 8341
1181 3225 5273 6612 8344

NALLANERAM SERIES Dr No:12
1st Prize Rs.100000/- 982115
2nd Prize Rs.7000/- 81207
3rd Prize Rs.3500/-
00211 29431 33153 48472 50930
56328 69207 69998 71178 74284
4th Prize Rs.200/-
0213 1006 1975 3539 5261
5621 5814 6010 7652 8167
5th Prize Rs.100/-
1026 1699 2763 3016 4504
5014 5265 8082 8759 9467
6th Prize Rs.50/-
0018 1919 3888 4936 6141 8378
0053 1927 3900 5096 6228 8387
0158 1938 3935 5127 6279 8569
0177 2121 3941 5179 6480 8597
0244 2315 4191 5227 6569 8886
0412 2443 4204 5264 6805 9058
0918 2563 4343 5285 6856 9127
0986 2608 4346 5361 7024 9236
1327 3031 4414 5387 7052 9244
1407 3140 4471 5668 7111 9315
1413 3225 4514 5735 7133 9684
1431 3265 4617 5739 7506 9767
1444 3426 4651 5856 7625 9828
1550 3441 4710 5930 7729 9913
1624 3671 4741 6012 7874 9961
1655 3706 4765 6023 8270
1884 3727 4879 6074 8335

KUMARAN SERIES Dr No:12
1st Prize Rs.100000/- 658941
2nd Prize Rs.7000/- 53580
3rd Prize Rs.3500/-
06783 11059 19822 23742 30007
49039 51154 53560 68308 99327
4th Prize Rs.200/-
0002 0305 0577 0766 4214
7276 9157 9339 9645 9832
5th Prize Rs.100/-
0991 1170 1812 2108 3412
6322 8794 8930 9198 9351
6th Prize Rs.50/-
0128 2552 4286 5833 7785 8912
0308 2613 4298 5927 7914 8955
0350 2626 4503 6050 7936 9024
0437 2862 4684 6203 7946 9026
0723 2876 4733 6318 7999 9189
0804 2938 4773 6460 8075 9195
0847 2960 4884 6473 8170 9197
1161 3081 4960 6729 8335 9411
1837 3223 4986 6821 8351 9424
1887 3257 5104 6946 8380 9433
2190 3387 5123 7128 8394 9454
2192 3828 5206 7182 8523 9675
2217 3883 5329 7475 8585 9692
2259 3994 5403 7495 8689 9733
2416 4164 5559 7566 8696 9998
2429 4241 5580 7640 8697
2511 4251 5769 7725 8719

VISHNU SERIES Dr No:12
1st Prize Rs.100000/- 367336
2nd Prize Rs.7000/- 71155
3rd Prize Rs.3500/-
00573 02010 04672 04948 19229
54672 71537 76386 89557 97532
4th Prize Rs.200/-
0661 1385 3815 5967 6131
7082 7383 7724 8290 9037
5th Prize Rs.100/-
1507 3020 3491 4025 4334
4401 4469 4644 5791 6017
6th Prize Rs.50/-
0038 2028 3768 5291 6030 8018
0136 2291 3844 5355 6185 8179
0169 2423 3916 5368 6204 8601
0683 2629 3951 5468 6221 8671
0711 2777 3956 5580 6310 8691
0729 2809 4006 5611 6729 8804
1022 2823 4133 5649 6854 8901
1089 2834 4146 5675 6874 8920
1128 2921 4267 5694 7070 8948
1170 3058 4434 5720 7140 9025
1290 3179 4484 5723 7268 9068
1405 3216 4503 5740 7304 9127
1474 3272 4658 5745 7390 9450
1554 3469 4800 5881 7467 9567
1638 3526 4900 5930 7872 9965
1753 3565 5182 5993 7987
1886 3609 5241 6026 8006

SWARNALAXMI SERIES Dr No:12
1st Prize Rs.100000/- 258842
2nd Prize Rs.7000/- 71829
3rd Prize Rs.3500/-
14219 14995 25413 36515 47153
58382 69345 71440 82451 93633
4th Prize Rs.200/-
0498 0536 3196 3370 4064
6451 6723 8701 8770 9690
5th Prize Rs.100/-
3279 3609 4297 5462 5658
5802 6045 6085 7392 8273
6th Prize Rs.50/-
0028 1231 3595 6142 7469 8621
0053 1242 3848 6162 7635 8682
0083 1247 3853 6172 7681 8808
0373 1276 3896 6201 7701 8860
0393 1294 3970 6220 7703 9161
0619 1325 4209 6280 7718 9179
0671 1497 4293 6284 8064 9263
0673 1988 4313 6319 8118 9365
0762 2032 4500 6598 8211 9495
0775 2249 4706 6734 8331 9529
0807 2634 4790 6896 8361 9617
0817 3097 4969 7117 8387 9622
0864 3322 5224 7203 8459 9811
0989 3350 5376 7292 8474 9873
1036 3354 5466 7315 8515 9923
1117 3444 5930 7328 8551
1226 3590 6114 7349 8587

LION SERIES Dr No:12
1st Prize Rs.100000/- 824735
2nd Prize Rs.7000/- 35937
3rd Prize Rs.3500/-
13587 24417 35339 46441 57835
68820 79463 81223 81753 92662
4th Prize Rs.200/-
1574 1987 2237 3166 3888
4556 5803 7836 8558 9092
5th Prize Rs.100/-
1359 1792 3174 3576 5151
6144 7652 8141 8295 9494
6th Prize Rs.50/-
0105 1853 3885 5354 7396 8938
0110 2141 3916 5451 7422 9030
0312 2165 3947 5654 7523 9123
0326 2206 4166 5736 7605 9165
0471 2364 4261 5804 7617 9172
1092 2567 4349 5953 7750 9182
1140 2683 4358 5972 8166 9508
1237 2703 4421 5977 8237 9609
1276 2719 4431 5997 8379 9641
1332 2755 4531 6124 8493 9661
1435 3031 4568 6198 8656 9693
1582 3164 4580 6588 8664 9699
1629 3181 4620 6855 8698 9807
1658 3250 4983 6945 8818 9817
1786 3351 5000 6948 8873 9819
1816 3573 5121 6984 8899
1835 3681 5125 7049 8915



నందీశ్వరునిపై భోళాశంకరుని రాజసం

# కన్నుల పండువగా కైలాసనాధుని 'నంది సేవ'

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 18 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఉత్స వాల్లో భక్తులకు అగ్రతాంబూలం ఇస్తున్నారు. ఒక్కొక్క సేవకుఒక్కొక్క తేదీని ఖరారు చేసారు. భక్తులు సొమ్ములు చెల్లిస్తే ఆలయంలో సేవలతో పాటు గ్రామోత్స వానికి కూడా అవకాశం కల్పిస్తున్నారు. ఈ నేపధ్యంలో బుధవారం శ్రీకాళహస్తి మండలం బూరగమాను కండ్రిగకు చెందిన రైతు, కూరగాయల వ్యాపారి రెడ్డి వారిమంగమ్మ, దేశిరెడ్డి నందిసేవకు సొమ్ములు చెల్లించారు. రెడ్డి వారి శివా క్షేమానికి నందిసేవను జరిపించాలని దేవస్థానంను కోరగా ఆమోదించి నిర్వహించారు. ఈ నేపధ్యంలో బుధవారం 'నంది సేవను' ఏర్పాటు చేసారు. ఆలయంలోని అలంకార మండపంలో స్వామి అమ్మవార్లను చక్కగా ముస్తాబు చేసారు. అలంకార గురుకుల్ రాజేష్ ఉత్స వర్లను చక్కగా ముస్తాబు చేసారు. ఆలయ దీక్షా గురుకల్ డాక్టర్ స్వామినాధన్ స్వామి అమ్మవార్లకు కవ్వం తీసి బుగ్గచుక్క పెట్టి గ్రామోత్స వానికితరలించారు. బోయిలు స్వామి అమ్మవార్లను మోసుకుంటూ రాజగోపురం నుంచి వాహనాల మండపంవద్దకు చేర్చారు. అ క్కడ స్వామి వారిని బంగారు నంది వాహనంపై అమ్మవారిని బంగారు సింహ వాహనంపై ప్రతిష్టించారు.

ఆలయ ఇన్స్ పెక్టర్ హరియాదవ్ వెంటరాగా మేళ తాళాలు మంగళవాయిద్యాలతో ఉత్స వాన్ని కన్నుల పండువగా సాగింది. తేరువీధి, నెహ్రూవీధి, నగరి వీధి, బజారు వీధుల మీదుగా సాగింది. నాలుగు మాడావీధుల్లోని ఇంటింటి ముందు హారతులిచ్చారు.

# బిసిల పక్షపాతి చంద్రబాబు

## బిసిసంక్షేమ,చేనేత, జౌళి శాఖలమంత్రి సవిత



బిసిలకు 33శాతం రిజర్వేషన్లపై సీఎంకు కృతజ్ఞతలు తెలుపుతున్న బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత

**సచివాలయం,సెప్టెంబర్ 18,ప్రభాతవార్త :** బీసీలకు టిడిపితోనే మేలు కలుగుతోందన్న విషయం మరోసారి రుజువైందని,వెనుకబడిన తరగతుల పక్షపాతి చంద్రబాబు అని రాష్ట్ర బిసి ఈడబ్ల్యూఎస్ సంక్షేమ,చేనేత మరియు జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత తెలిపారు. బిసి డిక్లరేషన్ పేరుతో ఎన్నికల ముంగిట వెనుకబడిన తరగతుల వారికి ఇచ్చిన హామీలను సీఎం చంద్రబాబు నెరవేరూస్తు వస్తున్నా రన్నారు. దీనిలో భాగంగా బీసీలకు మరింత రాజకీయ ప్రాధ్యాన్యత కల్పించాలనే ఉద్దేశ్యంతో చట్టసభలో 33శాతం మేరు రిజర్వేషన్లు కల్పించాలని కేంద్రాని సిఫార్సు చంద్రబాబు ప్రభుత్వం బుధవారం నాటి కేబినెట్ బేటీలో తీర్మానం ఆమోదించిందన్నారు. చంద్రబాబు తీసుకున్న నిర్ణయంపై రాష్ట్రవ్యాప్తంగా వెనుకబడిన కులాల వారు ధన్యవాదాలు తెలుపుతున్నారన్నారు. ఎన్టీరామారావు స్ఫూర్తితో పాలన సాగిస్తున్న చంద్రబాబు నాయుడు కూడా బీసీలకు దన్నుగా ఉంటూ వస్తున్నారు. బీసి కార్పొరేషన్ ద్వారా వెనుకబడిన తరగతుల యువ తకు ఆర్థిక భరోసా కలిగేలా

స్వయం ఉపాధి రుణాలు ఇస్తున్నారన్నారు. బిసి విద్యార్థుల విద్యాప్రగతికి బిసి హాస్టళ్ళ, రెసిడెన్షియల్ స్కూళ్ళను విరివిగా మంజూరు చేయడంతో పాటు భవననిర్మాణాలు చేపట్టారని మంత్రి తెలిపారు. ఎన్టీఆర్ విదేశీ విద్యాపథకం కింద బిసి విద్యార్థులకు విదేశాల్లో చదివేలా అవకాశం కల్పించారన్నారు. స్టడీ సర్కిళ్ళ ద్వారా సివిల్ సర్వీసెస్,ఇతర పోటీ పరీక్షలకు శిక్షణిస్తూ బిసి విద్యార్థులకు అండగా నిలిచారన్నారు. ఆదరణ పథకం కింద వెనుకబడిన తరగతుల్లో ఉన్న చేతివృత్తుదారులకు పనిముట్లు అందజేశారన్నారు.

**- రాజ్యాధికారంలో బిసిలకు భాగస్వామ్యం** :బిసిలకు ఆర్థికంగా బలోపేతం చేయడానికి సీఎం చంద్రబాబు నాయుడు ప్రభుత్వాలు ఎన్నో పథకాలు అమలు చేశాయని మంత్రి తెలిపారు. పాలనలోనూ భాగసా ్వమ్యమయ్యేలా బీసీలకు ఎమ్మెల్యేగా ,ఎంపిగా, మంత్రులుగా అత్యధిక మందికి అవకాశమిచ్చారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ, ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న చంద్రబాబుకు బీసీ సంఘాలు, కులాలు, ధన్యవాదాలు తెలుపుతున్నాయని మంత్రి సవిత వెల్లడించారు.

# సికింద్రాబాద్-నాగ్‌పూర్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ చార్జీల వివరాలు

## - నేటి నుంచి రెగ్యులర్ సర్వీసులు..

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:** కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ సికింద్రాబాద్- నాగ్‌పూర్-సికింద్రాబాద్‌ల మధ్య కొత్తగా ప్రవేశ పెట్టిన వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రెగ్యులర్ సర్వీసులు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. వారంలో మంగళవారాల్లో మినహా మిగిలిన ఆరు రోజుల్లో తిరిగే ఈ రైళ్లకు ప్రయాణికుల సౌకర్యార్థం రైల్వే శాఖ నిర్ధారించిన చార్జీల వివరాలు ఇలా ఉన్నాయి. సికింద్రాబాద్ నుంచి నాగ్‌పూర్ వెళ్లే నెంబర్ 20101 వందే భారత్ ఎక్స్‌ప్రెస్ చార్జీలు.. సికింద్రాబాద్ నుంచి ఖాజీపేటకు చైర్‌కార్ తరగతి టిక్కెట్టు ధర రూ.710లు కాగా ఎగ్జిక్యూటివ్ తరగతి ధర రూ.1,195లు, రామగుండం చైర్ కార్ క్లాస్ చార్జీ రూ.865లు కాగా ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీ రూ.1,510లు, బల్హార్షాకు చైర్ కార్ క్లాస్ చార్జీ రూ.1,165లు కాగా ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీ 2,080లు, చంద్రాపూర్‌కు చైర్ కార్ క్లాస్ చార్జీ 1,175లు, కాగా ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీ రూ.2,110లు, సేవగ్రామ్‌కు చైర్ కార్ క్లాస్ చార్జీ రూ.1,410లు, కాగా ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీ 2,595లు, నాగ్‌పూర్‌కు చైర్‌కార్‌క్లాస్‌చార్జీ రూ.1,500లు కాగా ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీ రూ.1,500లు, కాగా ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీ రూ.2,785లుగా నిర్ణయించారు. నాగ్‌పూర్ నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 20102 వందేభారత్ ఎక్స ప్రెస్ చార్జీలు.. నాగ్‌పూర్ నుంచి సికింద్రాబాద్ వెళ్లే వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌కు సేవగ్రామ్‌కు చైర్ కార్ క్లాస్ చార్జీ రూ.440లు, కాగా ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీ రూ.835లు, చంద్రపూర్‌కు చైర్‌కార్ కార్‌క్లాస్ చార్జీ రూ.620, కాగా ఎగ్జిక్యూటివ్ క ఆస్ చార్జీ రూ.1,195లు, బల్హార్షాకు చైర్ క్లాస్ చార్జీ రూ.640లు కాగా ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీ రూ.1,250లు, ర ఆమగుండంకు చైర్‌కార్ క్లాస్ చార్జీలు రూ.1000లు కాగా ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీ రూ.1,870లు, ఖాజీపేట్‌కు చైర్‌కార్ క్లాస్‌చార్జీ రూ.1,130లు, కాగా ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీ రూ.2,145లు సికింద్రాబాద్‌కు చైర్ కార్‌క్లాస్ చార్జీ రూ.1,350లు కాగా ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీ రూ.2,605లుగా నిర్ణయించారు. ఇదిలా ఉండగా సికింద్రాబాద్-నాగ్‌పూర్- సికింద్రాబాద్ మద్యమార్గంలోని ఖాజీపేట్, రామగుండం, బల్హార్షా, చంద్రాపూర్, సేవగ్రామ్, నాగ్ పూర్ స్టేషన్ల నుంచి ఆయా స్టేషన్లకు వెళ్లాలంటే ప్రయాణికులు ఆయా రైల్వే స్టేషన్‌ల మేనేజర్/రిజర్వేషన్ కారార్యలయాలలో సంప్ర దించాలని రైల్వే వర్గాలు వివరించాయి.

# ఉభయగోదావరి జిల్లాల్లో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లు

## డిజిపి సిహెచ్.ద్వారకా తిరుమలరావు



డిజిపి ద్వారకా తిరుమలరావును స్వాగతించిన జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి

**ఏలూరు,సెప్టెంబర్18,ప్రభాతవార్త:** రాష్ట్ర డీజిపి సిహెచ్.ద్వారకా తిరుమలరావును జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్ బుధవారం ఏలూరు ఎస్పీ కార్యాలయంలో బుధవారం స్వాగతించారు. ఈ సందర్భంగా డీజిపి ఉభయ గోదావరి జిల్లాల్లోని ఎస్పీలతో సమావేశమై నేర సంబంధ విషయాలపై సమీక్ష జరిపారు. ఉమ్మడి తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలలో సైబర్ నేరాలను అరికట్టేందుకు కొత్తగా సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేస్తామని ఇందుకు ముఖ్యమంత్రి అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు. మహిళలు, బాలికలపై జరుగుతున్న హత్యలను, అత్యాచారాలను అరికట్టేందుకు మరింత సాంకేతిక పరిజ్ఞానం విని యోగించేందుకు చర్యలు చేపట్టామన్నారు. విద్యార్థుల్లోను వ్యసనాలకు బానిసలైన వారిని గుర్తించి గంజాయి మాధక ద్రవ్యాలపై తగిన అవగాహన కల్పించేందుకు సూచనలు ఇచ్చామన్నారు. అన్నీ పోలీస్ స్టేషన్ పరిధిలోను పాఠశాలల వద్ద తగిన విధంగా పోలీసులు ప్రచారం చేయాలన్నారు. పోలీసు సిబ్బంది కొరతను నివారించేందుకు పోలీస్ రిక్రూట్‌మెంట్ జరిపేందుకు కొంత సమయం అవసరం అన్నారు. పోలీసులు పౌరులకు మెరుగైన సేవలు అందించాలిని ప్రజలకు జవాబుదారిగా ఉండాలని, ప్రతి ఒక్కరు చట్టాన్ని గౌరవించాలని మారిన చట్టాలపై అవగాహన పెంచుకోవాలని హితవు పలికారు. సమర్థవంతమైన సేవలు మరింతగా అందించేందుకు మెరిగైన వాహనాలను ఏర్పాటు చేయడానికి తగిన చర్యలు తీసుకున్నామన్నారు. సిబ్బంది సమర్థవంతంగా సేవలు అందించి నేరాలను అరికట్టాలన్నారు. మానవ హక్కులను గౌరవించాలని సూచించారు. ప్రతి ఒక్కరు గంజాయి నివారణకు తగిన కృషి చేయాలని ప్రస్తుతం గంజాయి మీద 100 రోజుల ప్రణాళిక నడుస్తోం దన్నారు. సిబ్బంది నైపుణ్యా లను పెంపొందిం చుకుని పనితీరును మెరుగు పర్చు కోవాలని కోరారు. నూజివీడు రూరల్ మండలం పల్లెరమూడి గ్రామంలో ఒక మైనర్ బాలికపై జరిగిన అత్యాచారాన్ని గుర్తించి ముద్దాయిని వెంటనే ఏలూరు జిల్లా పోలీసులు రిమాండ్‌కు పంపడం జరిగిందన్నారు. నూజివీడు చెరువు గండి విషయంలోను, బుడమేరు గండ్ల విషయంలోను ముం పులో చిక్కుకుపోయిన బాధి తులను రక్షించడంలో డ్రోన్‌లు వినియోగించి సిబ్బంది చక్కని సేవలు అందించామన్నారు. అత్యాచారానికి గురైన మైనర్ బాలికకు లక్ష రూపాయల చెక్‌ను బాలిక తల్లితండ్రులకు అందించారు.

సమావేశంలో ఐజి జి.వి.జి. అశోక్ కుమార్, ఏలూరు ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్, పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పీ నయీం అష్మీ, తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ నరసింహారావు, కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు, కాకినాడ ఎస్పీ విక్రాంత్ పటేల్, అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ వద్దేపల్లి కృష్ణారావు పాల్గొన్నారు.

# ఇస్రోకు వేల కోట్ల ప్రాజెక్టులు

**శ్రీహరికోట (తడ), సెప్టెంబర్ 18 ప్రభాతవార్త** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థకు కేంద్రప్రభుత్వం వేల కోట్ల రూపాయలు వివిధ ప్రాజెక్టుల కోసం మంజూరు చేసింది. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఈ ప్రాజెక్టుల వివరాలు వెల్లడించడం కాకుండా భారతీయ ప్రజలను ఉద్దేశించి ఎక్స్‌లో ట్వీట్ చేశారు. ఇప్పటిదాకా జరిగిన అంతరిక్ష కార్యక్రమాల కన్నా.. ప్రస్తుతం చేపడుతున్నవి భారీ ప్రాజెక్టులే కాకుండా దేశ సమున్నత గౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పేవని ఆయన చెప్పారు.

నెక్స్ట్ జనరేషన్ స్పేస్ వెహికల్ ప్లాన్ కింద 8,239 కోట్లు నిధులు ఆమోదించినట్లు ప్రధాని సగర్వంగా చెప్పారు. బుధవారం దేశాభివృద్ధి కోసం కేంద్ర కేబినెట్‌లో తీసుకున్న అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ఇస్రో ప్రాజెక్టులు కూడా ఉన్నాయి. గగన్‌యాన్ ప్రాజెక్టు కోసం 2,019 కోట్లు, వీనస్ ఆర్బిటర్ మిషన్ కోసం 1,236 కోట్లు, చంద్రయాన్-4 ప్రాజెక్టు కోసం 2,104 కోట్లు వెచ్చించినట్లు నరేంద్రమోడీ పేర్కొన్నారు.

## ట్రాక్టర్‌ను ఢీకొన్న టూవీలర్..

# ఇద్దరు విద్యార్థులు దుర్మరణం

**కుప్పం, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త** :కుప్పం పట్టణం పాతపేట చెరువు కట్ట ప్రాంతంలో ట్రాక్టర్‌ను ఓ టువీలర్ ఢీకొన్న సంఘటనలో ఇద్దరు విద్యార్థులు దుర్మరణం పాలు కాగా మరో విద్యార్థి తీవ్రంగా గాయపడ్డాడు. ఇతన్ని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈసంఘటనకు సంబంధించి అర్బన్ సిఐ జిటి నాయుడు తెలిపిన మేరకు వివరాలిలా..తిరుపతికి చెందిన మోహన్ రెడ్డి కుమారుడు మంజునాథరెడ్డి (18), తంబళ్లపల్లికి చెందిన నరసింహులు కుమారుడు ఆనంద్ బాబు (18), మదనపల్లి బైపాస్‌రోడ్‌కు చెందిన రమేష్‌రెడ్డి కుమారుడు పునీత్ కుమార్ (18)లు కుప్పంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజ్‌లో డే స్కాలర్లుగా ఉంటూ డిప్లమో కోర్సు ఫైనలియర్ చదువుతున్నారు. బుధవారం వీరు ఆనందబాబుకు ఆరోగ్యం బాగా లేదని కుప్పం పిఇఎస్ ఆస్పత్రికి వెళ్లి టువీలర్‌లో (ఎపి39సిడి6353) తిరిగి వస్తూ ఎదురుగా ఉన్న ట్రాక్టర్‌ను వేగంగా వచ్చి ఢీకొన్నారన్నారు. ఈ ప్రమాదంలో మంజునాథరెడ్డి, ఆనందబాబులు మృతి చెందారన్నారు. పునీత్‌కుమార్‌కు

తీవ్రగాయాలు కాగా చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించామన్నారు. మృతుల కుటుంబాలకు సమాచారం అందజేసి మృతదేహాలను పంచనామా నిమిత్తం కుప్పం ఏరియా ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# మాజీ సైనికుల సంక్షేమానికి కార్పొరేషన్

## మరో హామీని నెరవేర్చిన మంత్రి లోకేష్

**మంగళగిరి,సెప్టెంబర్ 18,ప్రభాతవార్త :** యువగళం పాదయాత్రలో యువనేత లోకేష్ ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా కార్యరూపం దాల్చుతున్నాయి. తమ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుచేయాలని మాజీ సైనికులు యువగళం పాదయాత్ర సందర్భంగా యువనేత లోకేష్‌కు వినతిపత్రం సమర్పించారు. అధికారంలోనికి వచ్చాక దేశం కోసం సేవలందించిన మాజీ సైనికుల సంక్షేమం కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుచేస్తానని లోకేష్ అప ్పట్లో హామీ ఇచ్చారు. అధికారంలోనికి వచ్చిన 100రోజుల్లోనే ఆ హామీ నెరవేరుస్తూ బుధవారం నాటి క్యాబినెట్ సమావేశంలో తీర్మానం చేశారు. ఇచ్చిన మాట ప్రకారం యువగళం హామీలన్నింటిని ఒక్కొక్కటిగా నెరవేర్చేందుకు మంత్రి లోకేష్ ప్రణాళిక సిద్ధం చేశారు. గత ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసం కారణంగా కొంచెం సమయం పట్టినా యువగళంలో ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చి తీరుతామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. ఇందులో ఎవరికీ ఎలాంటి అనుమానాలు అవసరం లేదని మంత్రి లోకేష్ స్పష్టంచేశారు.

## 100 రోజుల్లో 1కోటి రూ.13లక్షల

# విలువైన గంజాయి సీజ్

## 24 గంజాయి కేసుల్లో 64 మంది అరెస్టు



కారులో తరలిస్తున్న గంజాయి

**చింతూరు సెప్టెంబర్ 18 ప్రభాతవార్త** ఎపిలో గంజాయి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయటానికి ప్రభుత్వం తీసుకున్న వందరోజుల యాక్షన్ ప్లాన్ చింతూరు పోలీస్ సబ్‌డివిజన్‌లో సక్సెస్ అయ్యిందని చింతూరు ఎయస్‌పి పంకజ్‌కుమార్ మీనా అన్నారు. బుధవారం విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసిన ఆయన మాట్లాడుతూ జూన్ నెలనుంచి ప్రారంభమైన ఈ యాక్షన్ ప్లాన్‌లో చింతూరు పోలీసు సబ్‌డివిజన్ పరిధిలోని డొంకరాయి, మోతుగూడెం, చింతూరు, ఎటపాక, కూనవరం, వి.ఆర్.పురం పోలీసు ఠాణాల పరిధిలో మొత్తం 24 కేసులు నమోదు అవ్వగా 64 మంది నిందితులను అరెస్టు చేశామన్నారు. మొత్తం రూ॥1,13,75000విలువైన 2275 కేజీల గంజాయిని సీజ్‌చేశారు. తాజాగా మంగళవారం సాయంత్రం యంహెచ్ 12, జిజెడ్ 7367 నెంబరుగల షిఫ్ట్‌కారులో తరలిస్తున్న 100కేజీల గంజాయి చింతూరు పోలీసులకు పట్టుపడగా కారులో ఉన్న మహారాష్ట్రకు చెందిన స్వప్నిల్ రాతీలాల్‌కోలి, ఆకాష్ విలాస్ చవాన్‌లను అరెస్టు చేశారు. ఒరిస్సాలోని మల్కనగిరి జిల్లాలో సాగవుతున్న గంజాయినీ ఎపి మీదుగా తెలంగాణా, మహారాష్ట్రకు తరలిస్తున్నారని, నిత్యం పోలీసులు వాహనాల తనిఖీ ,పక్కా సమాచారంతో గంజాయి అక్రమ రవాణాను అడ్డుకోవటానికి కృషిచేస్తున్నట్టు చింతూరు ఎయస్‌పి పంకజ్‌కుమార్ మీనా తెలిపారు. పూర్తి స్థాయిలో గంజాయి రవాణాను అడ్డుకోవటానికి అల్లూరి జిల్లా యస్‌పి అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు మరిన్ని కఠిన చర్యలు తీసుకుంటున్నామని, తనిఖీలను ముమ్మరం చేసి గంజాయి రవాణాను అడ్డుకుంటామని, సరిహద్దు రాష్ట్రాల పోలీసులతో సమన్వయం చేసుకోని ఇతర రాష్ట్రాల్లో ఉన్న నిందితులను కూడా అరెస్టు చేయటానికి చర్యలు తీసుకుంటున్నామని, స్పెషల్ టీంను ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్టు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో చింతూరు సిఐ దుర్గాప్రసాద్, యస్.ఐ.శ్రీనివాస్ పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## బ్రహ్మోత్సవాల్లో గరుడసేవకు విస్తృత ఏర్పాట్లు

- గ్యాలరీల్లోకి ప్రవేశనిష్క్రమణ మార్గాలు
- టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి



**తిరుమల,సెప్టెంబర్ 18ప్రభాత వార్తప్రతినిధి:** అక్టోబర్ 4వతేదీ నుండి జరగనున్న శ్రీవారి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్స వల్లో ఐదవరోజు 8వతేతి రాత్రి నిర్వహించే గరుడసేవకు విస్తృత ఏర్పాట్లు చేయాలని, ఇప్పటినుండే ప్రణాళి కలు రూపొందించాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. ఇందులో భాగంగా ఆరోజు ఉదయం నుండి మాఢవీధుల్లో గ్యాలరీల్లోకి ప్రవేశనిష్క్రమణమార్గాలు, హారతి పాయింట్లు, అన్నప్రసాద వితరణ, యాత్రికుల రద్దీ నిర్వహణ, పోలీసుల భద్రత, శ్రీవారిసేవకుల సేవలు, అంబులెన్స్‌లను సిద్ధంగా ఉంచడం, భక్తుల రవాణా, పార్కింగ్ తదితర అంశాలపై స్పష్టమైన సూచనలు చేశారు. బ్రహ్మోత్స వాలకు భారీగా భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి అసౌకర్యం కలగకుండా మెరుగైన సమాచారం కోసం విస్తృత ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అన్ని ప్రత్యేక ప్రవేశ దర్శనాలు రద్దుచేశామన్నారు. గరుడసేవకు ముందుకోజు అక్టోబర్ 7వ తేదీ రాత్రి 9గంటల నుండి 9వతేదీ ఉదయం 6గంటల వరకు తిరుమల ఘాట్‌రోడ్లపై ద్విచక్రవాహనాలు పూర్తిగా నిషేధించినట్లు ఆయన తెలిపారు. ఇందుకు తిరుపతి, తిరుమల వాసులు, స్థానికులు సహకరించాలని కోరారు. బుధవారం రాత్రి తిరుమల గోకులం విశ్రాంతి భవనంలో జరిగిన ఈ సమావేశంలో టిటిడి సిఇ సత్యనారాయణ, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## మహాపూర్ణాహుతితో ముగిసిన పవిత్రోత్సవాలు



**తిరుమల, సెప్టెంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి ఆలయంలో మూడు రోజుల పాటు జరిగిన పవిత్రోత్స వాలు బుధవారం సాయంత్రం మహా పూర్ణాహుతితో ముగిశాయి. ఉత్స వాల్లో భాగంగా చివరిరోజు అమ్మవారి ఆలయంలో విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 11.05గంటల నుండి మధ్యాహ్నం 12.30గంటల వరకు శాస్త్రోక్తంగా మహాపూర్ణాహుతి, శాంతిహోమం, కుంభప్రోక్షణ, నివేదిన నిర్వహించారు. మధ్యాహ్నం 3గంటల నుండి 5గంటలవరకు శ్రీకృష్ణస్వామి ముఖమండపంలో అమ్మవారితోబాటు సుదర్శనచక్రత్తాళ్వార్‌కు స్నపనతిరుమంజనం నిర్వహించారు. ఆ తరువాత చక్రత్వాళ్వార్‌ను పల్లకిపై ఊరేగింపుగా పద్మపుష్కరిణి వద్దకు తీసుకెళ్ళి చక్రస్నానం మహోత్స వం జరిపించారు. రాత్రి 7గంటలకు శ్రీకృష్ణస్వామి, సుందరరాజస్వామి, పద్మావతిఅమ్మవారు మాఢవీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఇఒ జె.శ్యామలరావు దంపతులు, జెఇఒ వీరబ్రహ్మం, గౌతమి, ఆలయ డిప్యూటీ ఇఒ గోవిందరాజన్, ఎఇఒ రమేష్, ఆలయ అర్చకులు బాబుస్వామి, సూపరింటెండెంట్ శేషగిరి, ఆలయ ఇన్‌స్పెకటర్లు సుభాష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రం అన్నివిధాలా అభివృద్ధి చెందాలి :కోట్లసూర్యప్రకాష్‌రెడ్డి



**తిరుమల,సెప్టెంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిడిపి ప్రభుత్వంలో అన్ని విధాలా ప్రజలు అభివృద్ధి చెందాలని, అమలుచేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని ఎంఎల్ఎ కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి తెలిపారు. ఎంత కష్టమైనా ఇచ్చిన హామీలను చంద్రబాబు అమలుచేస్తున్నారన్నారు. బుదవారం ఆయన విఐపి బ్రేక్‌లో శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.

# తెలుగు ప్రజలు సంతోషంగా ఉండాలి

## - తెలంగాణ ప్రభుత్వ విప్ భానుప్రసాదరావు



**తిరుమల,సెప్టెంబర్ 18ప్రభాత వార్తప్రతి నిధి:** తెలంగాణా ప్రభుత్వం ప్రజలకు అన్ని విధాలా సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, అభివృద్ధి దిశగా పాలన సాగిస్తోందని ప్రభుత్వ విఫ్ భానుప్రసాద రావు తెలిపారు. తెలుగుప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు చెప్పారు. బుధవారం ఉదయం తిరుమల ఆలయం వద్దకు చేరుకున్న ఆయనకు టిటిడి ఆలయ అధికారులు స్వాగతం పలికారు. విఐపి బ్రేక్‌లో ఆయన శ్రీవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందజేశారు.

## భక్తులకు రుచికరంగా అన్నప్రసాదాలు

- మరింత విరివిగా కూరగాయలు అందించండి
- దాతలతో టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి



**తిరుమల,సెప్టెంబర్ 18 ప్రభాత వార్తప్రతినిధి:** దేవదేవుని దర్శనం కోసం లక్షలాదిగా వస్తున్న భక్తులకు పరిశుభ్రంగా, రుచితో వడ్డించి అందిస్తున్న అన్నప్రసాదాలు ఆఖరిభక్తునికి కూడా అందేలా మరిన్ని కూరగాయలను విరివిగా సరఫరా చేయాలని దాతలకు టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి సూచించారు. రుచికరంగా, ఆరోగ్యకరంగా ఆహారాన్ని అందించడమే టిటిడి నినాదమన్నారు. శ్రీవారి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్స వాలను పురస్కరించుకుని తిరుమలలో అదనపు ఇఒ వెంకయ్యచౌదరి కూరగాయల దాతలతో సమావేశం నిర్వహించారు. భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలను రుచిగా అందించేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని, కూరగాయలను విరివిగా అందించాలని కోరారు. అందుకు దాతలు తాము ఎప్పుడూ సంసిద్ధంగా ఉన్నామని ముక్తకంఠంతో తెలిపారు. ఈ సందర్భంగా దాతలను కోయంబేడు, తిరుప్పూర్, నామక్కల్, చిక్కబల్లాపూర్, విజయవాడ, పలమనేరు, హైదరాబాద్, తిరుపతికి చెందిన 24మందిని టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి, కేటరింగ్ అధికారి కెఎల్ఎన్ శాస్త్రి ,అన్నదానం డిప్యూటీ ఇఒ రాజేంద్ర పాల్గొన్నారు.

# చిట్టీల పేరుతో ఘరానా మోసం, రూ.50 లక్షలతో పరార్

**విజయవాడ సెప్టెంబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** కృష్ణాజిల్లా పెడన నియోజకవర్గంలో చిట్టీల వ్యాపారంతో ఓ వ్యక్తి ఘరానా మోసానికి పాల్పడ్డాడు. పెడన మండలం పెనుమల్లి గ్రామంలో ఈ ఘటన చోటుచోసుకుంది. కాగిత శివకుమార్ అనే వ్యక్తి గడిచిన నాలుగు సంవత్సరాల నుంచి చిట్టీల వ్యాపారం నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో పెనుమల్లి, చుట్టుపక్కల ఉన్న ప్రజలతో చిట్టీల వ్యాపారం కొనసాగిస్తున్నాడు. అమాయకులైన గ్రామ ప్రజల నమ్మకాన్ని సొమ్ముచేసుకుని సుమారి 18 మందిని నట్టేటా ముంచి 50 లక్షల రూపాయలతో కాగిత శివకుమార్ అనే వ్యక్తి పరారీలో ఉన్నాడు అదేవిధంగా పెడన పట్టణ స్థానిక పోలీస్ స్టేషన్ బాధితుల ఫిర్యాదు కూడా స్వీకరించకుండా ఇబ్బంది పెడుతున్నారని బాధితులు వాపోతున్నారు. జిల్లా అధికారులు, కలెక్టర్ ఈ విషయంపై స్పందించ మాకు తగిన న్యాయం చేయాలని బాదితులను వేడుకుంటున్నారు.

వార్త

యుద్ధానికి ఎవరూ కారణాలను అన్వేషించరు, ఫలితం ఏమిటనే మాత్రం అందరూ ప్రశ్నిస్తారు.

-సెనెకా

# భయపెడుతున్న వీధికుక్కలు

వీధికుక్కలు ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నాయి. ఎప్పుడు ఏ కుక్క ఎవరిమీద ఎలా దాడిచేస్తుందో ఊహించని పరిస్థితులు నెలకొన్నాయి. ఇటీవల కాలంలో కుక్కల దాడులు విపరీతంగా పెరిగిపోతున్నాయి. వీటిని నియంత్రించాల్సిన అధికారులు సమీక్షలు, సమావేశాలు పెట్టి చర్యలు తీసుకుంటున్నామని ప్రకటనలతో చేతులు దులుపుకుంటున్నారు. చివరకు ఈ విషయంలో న్యాయస్థానం జోక్యం చేసుకున్నా పరిస్థితి మెరుగుపడడం లేదు. గుంపులు, గుంపులుగా ముక్కుపచ్చలారని చిన్నారులపై దాడులు చేసి తీవ్రంగా గాయపరుస్తున్నాయి. కొన్ని సందర్భాల్లో చనిపోయేవరకు వదిలిపెట్టడం లేదు. ఇటీవల హైదరాబాద్‌లో ఇంటి ముందు ఆడుకుంటున్న మూడేళ్ల బాలికను వీధికుక్కలు కర్కశంగా పొట్టన పెట్టుకున్నాయి. అంతకు ముందు బాగ్ అంబర్‌పేట్‌లో నాలుగేళ్ల బాలుడు ఈకుక్కలబారినపడి చనిపోయినతీరు అందరిని కలిచివేసింది. 2022లో కుక్కలదాడుల్లో దాదాపు ఐదువేల మందికిపైగా క్షతగాత్రులుకాగా, 2023లో ఐదువేలకుపైగా పెరిగింది. ఈ యేడాది మరింత పెరిగే సూచనలు కన్పిస్తున్నాయి. జవహర్‌నగర్‌లో వీధికుక్కలు దాడి చేసి ఒక బాలుడిని చంపిన సంఘటనలో ముఖ్యమంత్రి కూడా తీవ్రంగా స్పందించారు.పునరావృతం కాకుండా చూడాలని ఆదేశించారు. ఇక అటు ఆంధ్రప్రదేశ్‌లో కూడా పరిస్థితి ఆందోళనకరంగానే ఉంది. శ్రీకాకుళం జిల్లా జి.సిగడాం మండలంలో మంచంపై నిద్రిస్తున్న ఒకటిన్నర సంవత్సరం పసిపాపను కుక్కలు గొంతుపట్టి ఈడ్చుకెళ్లి హతమార్చాయి. విశాఖజిల్లాలో ఒక పిచ్చికుక్క స్వైరవిహారం ధాటికి ఒకేరోజు నలభైమందికిపైగా గాయపడ్డారు.తెలుగు రాష్ట్రాల్లో కుక్కల దాడులు పెరిగిపోతున్నాయనేందుకు అధికార రికార్డులే స్పష్టం చేస్తున్నాయి. దేశవ్యాప్తంగా కూడా నమోదవుతున్న కేసులను పరిశీలిస్తే ఆందోళనకరంగా ఉంది. 2022లో దాదాపు ఇరవైలక్షలకుపైగా కుక్కకాటు కేసులు నమోదు కాగా 2023నాటికి ఇరవై ఏడు లక్షలకుపైగా కేసులు నమోదయ్యాయి. ఇక హైదరాబాద్‌లో ఈయేడాది మొదటి నాలుగునెలల్లోనే తొమ్మిది వేల మందికిపైగా కుక్కకాట్లకు గురయ్యారు. వీధికుక్కలు విచ్చలవిడిగా తిరుగుతూ పిల్లలు, వృద్ధులపై దాడి చేసి కరవడం యేళ్లతరబడి జరుగుతున్నా నియంత్రణకు అవసరమైన సాధన సంపత్తి అన్నింటికంటే ముఖ్యంగా రేబిస్ నివారణకు మందుల విషయంలో పాలకులు శ్రద్ధ తీసుకోవడం లేదు. దేశంలో 2012నాటికి కోటి డెబ్బైలక్షలకుపైగా కుక్కలుండగా, 2019 నాటికి కోటియాభై మూడు లక్షలకు తగ్గిందని కేంద్రప్రభుత్వం ఇటీవల లోక్‌సభలోనే ప్రకటించింది. దేశవ్యాప్తంగా 2021లో పదిహేడు లక్షల మంది, 2022లో ఇరవై లక్షల మంది కుక్కకాటుకు గురయ్యారు. అంటే ప్రతిరోజూ సగటున ఐదువేల ఐదు వందల మంది శునకాల దాడుల్లో గాయపడుతున్నారు. ఘనవ్యర్థాలను సక్రమరీతిలో నిర్ణీత ప్రదేశాల్లో పారవేయకపోవడం వల్ల,హోటళ్లు, మాంసం దుకాణాల్లో మిగిలిపోయిన మాంసాహారాన్ని ఎక్కడపడితే అక్కడ వేస్తుండడం వల్ల వీధికుక్కల సంతతి పెరగడానికి కారణమవుతుందని అనేక అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ఇక కుక్కకాట్లకు గురైనవారికి రేబిస్ వ్యాధిసోకుతున్నది. ప్రపంచవ్యాప్తంగా సంభవిస్తున్న రేబిస్ మరణాల్లో భారత్‌లోనే ముప్పైఆరు శాతంవరకు చోటు చేసుకుంటున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ మునుపెన్నడోలేని ఆందోళన వ్యక్తంచేసింది. 99శాతం రేబిస్ వ్యాప్తికి కుక్కకాటేనని హెచ్చరించింది. రేబిస్ ప్రాణాంతకమే అయినా సరైన, సకాలంలో వైద్యం అందితే నివారించవచ్చునని వైద్యనిపుణులు అంగీకరిస్తున్నారు. వాస్తవంగా చూసినా 2030 నాటికి దేశంలో రేబిస్‌ను పూర్తిగా అరికట్టడానికి ప్రభుత్వం జాతీయ కార్యాచరణ ప్రణాళికలను అమలు చేస్తున్నది. దీన్ని చేరుకోవడానికి వీధికుక్కల నియంత్రణ ఎంతో ముఖ్యం. ఇప్పటివరకు సిక్కిం, గోవా, అండమాన్ నికోబార్ దీవులు, లక్షద్వీప్ రేబిస్ కేసులు సమర్థవంతంగా అరికట్టాయి.గ్రామీణ ఆస్పత్రుల్లో యాంటిరేబిస్ టీకాలు లేకపోవడంతో చాలామంది నాటువైద్యాన్ని ఆశ్రయించి పసరు మందులతో చికిత్స చేయించుకొని ప్రాణాలమీదకు తెచ్చుకుంటున్నారు.జనంపై పడి విచక్షణారహితంగా కరిచే పిచ్చికుక్కలను పట్టి దూరంగా వదలిపెట్టే శిక్షణ కలిగిన సిబ్బంది కొరత తీవ్రంగా ఉంది. (గ్రామీణప్రాంతాల్లో) అయితే అసలులేనేలేదనొచ్చు. టీకాల ధరల విషయంలో కూడా పెద్దఎత్తున అవకతవకలు జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. కుక్కల నియంత్రణకు సంబంధించి అటు మున్సిపాలిటీల్లో కానీ, ఇటు పంచాయతీల్లో కానీ నిర్దిష్టమైన ప్రణాళికలు, కార్యక్రమాలు తీసుకోకపోవడంతో అంతకంతకు పెరిగిపోతున్నాయి.సీజన్ మారినప్పుడల్లా, కొత్తరోగం వచ్చినప్పుడువాటికి వ్యాధులు ప్రబలిపోతున్నాయి.వీధికుక్కలకు వచ్చినజబ్బులుకు చికిత్స చేసే విధానం కానీ, సిబ్బంది కానీ, ప్రక్రియ కానీ లేదనేచెప్పాలి. తెలుగురాష్ట్రాల్లో అనేకమంది బాలలు,వృద్ధులు కుక్కల బారినపడి ప్రాణాలు వదులుతున్నా పాలకులు అంతగా శ్రద్ధతీసుకోవటంలేదనేవాదనకు జరుగుతున్న సంఘటనలు బలం చేకూరుస్తున్నాయి.ఇప్పటికైనా పాలకులు ఈవిషయంలో ప్రత్యేక శ్రద్ధతీసుకోవాల్సిన అవసరంఉంది. కుక్కకాటుకు గురైనవారికి తక్షణ వైద్య సహాయం అందించే ఏర్పాటుచేయాలి.నగరాల్లో, పట్టణాల్లోనేకాదు మండలకేంద్రాల్లోని ఆస్పత్రుల్లో రేబిస్ చికిత్సకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలి. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యంచేసినా కుక్కకాట్లు, తద్వారా వచ్చే రేబిస్ వ్యాధి మరెందరినో కబళించక తప్పదు.

అత్యధిక శాతం జనాభా నిరుపేదలు, దౌర్భాగ్యులుగా ఉన్న సమాజం వర్ధిల్లదు. అటువంటి సమాజంలో సుఖశాంతులు పరిఢవిల్లవు.

ఆడమ్ స్మిత్

దేశానికి గాని, సమాజానికి గాని సంఖ్యాబలం ఒక్కటే చాలదు. వారు ఎప్పుడూ అప్రమత్తులై, విద్యావంతులై ఉన్నప్పుడే ఆ జాతి బాగుపడుతుంది.

అంబేద్కర్

# కమలాహారిస్ 'లేడీ ప్రెసిడెంట్' కాగలరా?

**ఇంతవరకూ డెమాక్రటిక్ కాండిడేట్‌గా హారిస్ అలాంటివి కూడా తట్టుకొని ముందుకు చొచ్చుకొని వెళ్తుండటం నిజంగా హర్షించదగ్గ విషయం. డెమాక్రట్ పార్టీ నుంచి ఎన్నికయి బతికి ఉన్న ప్రసిడెంట్లు కూడా వారి సపోర్టును కమలాహారిస్‌కే హృదయ పూర్వకంగా ఇవ్వడం వల్ల అమెరికన్లు ఆమెవైపే మొగ్గ చూపుతున్నట్లుగా కనపడుతున్నది. సమదృష్టితో ఇతర దృక్పథాలకు తావివ్వకుండా అమెరికన్లు ఈ ఎన్నికలలోపాల్గొంటే డెమాక్రటిక్ పార్టీ కాండిడేట్ అయిన వైస్ ప్రసిడెంట్ కమలా హారిస్ ఎన్నికలలో గెలిచే అవకాశాలు ఎక్కువగానేఉన్నాయి. ఆమె గెలుస్తే అమెరికా దేశానికి మొదటి లేడీ ప్రసిడెంట్‌గా ఆమెచరిత్రలో నిలిచిపోతారు. హిల్లరీ క్లింటన్‌కు దక్కని ఖ్యాతి ఆమెకు దక్కాలని మనం ఆశించటంలో తప్పులేదు.**



రావులపాటి సీతారాం రావు

కొన్ని రోజుల్లో అమెరికన్ ప్రసిడెంట్‌ను ఎన్నుకోవటానికి ఎన్నికలు జరగబోతున్నాయి. ఎన్నికల ప్రచారాలు కూడా ఊపందుకున్న సమయంలో మరోసారి ట్రంప్‌-పూర్వ ప్రసిడెంట్ రిపబ్లికన్ పార్టీ కాండిడేట్ మీద హత్యాప్రయత్నం జరగడంతో ఎన్నికలు సెన్సేషనల్‌గా మారాయి. మొదటి హత్యాప్రయత్నం పెన్‌సెల్వేనియాలో జరిగింది. ఈసారి గోల్ఫ్‌క్లబ్‌లో జరిగింది. హత్యకు తలపెట్టిన వాడిని సీక్రెట్ సర్వీస్ పోలీసులు పట్టుకున్నారు. ఆ విషయం అటుంచుతే, నవంబర్ 5 నాడు జరగబోయే ఎన్నికలలో ఈ రెండు హత్యాప్రయత్నాల వల్ల ట్రంప్ కొన్ని సానుభూతి ఓట్లు గెల్చుకొనే అవకాశం ఉంది. అంతమాత్రాన ఆ ఎన్నికలలో ట్రంప్ విజయం సాధించగలరని కచ్చితంగా చెప్పలేం! అమెరికాలో ఎన్నికలూ ప్రచారాలూ మొదటి నుంచీ అనేక మలుపులతో కూడుకున్న సంఘటనలతో జరుగుతున్నా ఫలితాలు కొన్నిసార్లు అంచనాలకు అందకుండానే ఉండటం ఆసక్తిపరులు చూస్తూనే ఉన్నారు. ఇమిగ్రేషన్ సమస్య ఒక్కొక్కప్పుడు ఎన్నికల ఫలితాలను తలకిందులు చేసే విధంగా అమెరికన్ ఎన్నికలలో ఎన్నో సార్లు మారింది. ఈసారి రిపబ్లికన్స్ ఎన్నో ఆశలతో ఉన్నా వారివి ఇమిగ్రేషన్ పాలసీ దెబ్బతీసే అవకాశం ఉంది.పూర్వ ఫలితాలను బేరీజు వేసినప్పుడు ఎన్నికలలో ఎక్కువ మంది ఓటర్లు పాల్గొంటే అంటే ఓటర్ల శాతం ఎక్కువ నమోదు అయితే డెమాక్రట్లనే విజయం వరించేది. ఇప్పుడు ఈ చారిత్రాత్మక యు.ఎస్ ఎన్నికలలో భారతదేశానికి ఎక్కువ ఆసక్తి. మన సంతతికి సంబంధించిన కమలాహారిస్, డెమాక్రటిక్ కాండిడేట్‌గా పోటీచేస్తూ ఉండటం వల్లనే అని చెప్పక తప్పదు. కమలా హారిస్ మూడుశాతం పాయింట్లు ఎక్కువతో ఉందని ఎన్నికల అంచనాలు సాగుతుంటే ఆ మాత్రం తేడాను తేలిగ్గా అధిగమించవచ్చని ట్రంప్ మద్దతుదారులు నమ్ముతున్నారు. విశ్లేషకులు ఇది పెద్ద తేడా కాదని, దీన్ని ఆధారం చేసుకొని కమలాహారిస్ గెలుస్తుందని అనుకోవటం అత్యాశ అని చాలా మంది రిపబ్లికన్లు భావిస్తున్నారు. ఏది ఏమైనా ఈ ఎన్నికల్లో పోటీదారులు కత్తిమీద సాము చేస్తున్నట్లుగానే భావించక తప్పదు! జోబైడెన్ రేటింగ్ చాలా తక్కువ స్థాయికి 2022లో దిగజారినప్పుడు, రిపబ్లికన్లదే రాజ్యమని విశ్లేషకులు అనుకున్నప్పుడు డెమాక్రటిక్ పార్టీ సానుభూతిపరులు ఎక్కువ స్థాయిలో పాల్గొని ఫెడరల్ హక్కును ఎబార్షన్ విషయంలో తలకిందులు చేసి అంచనాలను తారుమారు చేశారు. డిబేట్లతో ట్రంప్ మీద కమలా హారిస్ ఇప్పటివరకు పైచేయి సాధిస్తూనే ఉంది. ట్రంప్ అందరూ భావించినట్లుగానే చిల్లర మల్లర మాటలు మాట్లాడుతూ ముఖ్యంగా ఇమిగ్రెంట్స్‌ను నొప్పించే విధంగా డిబేట్లలో కామెంట్స్ చేస్తూ చాలావరకు ఆ సెక్షన్లను దూరం చేసుకోవడం అందరూ చూస్తూనే ఉన్నారు. దేశాభిమానం, రౌస్‌పరంగా ప్రీతి ఎంతవున్నా అమెరికన్లు కొన్ని కొన్ని విషయాల్లో నిజాయితీగా ధర్మబద్ధంగా ఆలోచిస్తారు. అందుకనే డెమాక్రటిక్ పార్టీ,వైస్ ప్రసిడెంట్ గా ఉన్న కమలా హారిస్‌ను అభిమానించి ట్రంప్ మీద ఈ ఎన్నికల పోటీలో నిలబెట్టింది.




ట్రంప్ మొదటి టర్మ్‌లోనే 'ముస్లిమ్ బాన్ ట్రావెల్'ను ప్రోత్సహించి చాలా మంది ఓటర్లను దూరం చేసుకున్నారు. అదే విధంగా మెక్సికో, లాటిన్ అమెరికన్ ఇమిగ్రెంట్‌ను తక్కువ చేసి ట్రంప్ మాట్లాడటం వల్ల వారు కూడా ట్రంప్ పట్ల ఆసక్తిని ప్రదర్శించడం లేదు. 'రేసిస్ట్ నేటివిజం'ను ట్రంప్ ఇంకా 'ట్రంప్ కార్డు' అనుకొని వాడుతూనే ఉన్నారు. దానివల్ల అతను కోల్పోతున్న ఓటింగ్ పర్సంటేజిని లెక్కలోకి తీసుకుంటున్న దాఖలాలు లేవు. అయితే ఈ విధమైన ట్రంప్ ధోరణి, కమలాహారిస్‌కు ఎంత వరకు ఎన్నికలలో ఉపయుక్తంగా మారుతుందో ఫలితాలు నిర్ణయిస్తాయి. మానవీయత ప్రతిబింబించే ధోరణి ముఖ్యంగా అన్‌డాక్యుమెంటెడ్ వర్కర్స్‌ను దృష్టిలోపెట్టుకొని, అమెరికన్ సొసైటీకి సహకరించే ప్రొడక్టివ్ మెంబర్స్ అందరూ అమెరికన్ సిటిజెన్స్, వారిని దగ్గరకు తీయాల్సిన బాధ్యత అమెరికన్లకు ఉందని ప్రచారంలో ఆమె హైలైట్ చేయగలిగితే ఇప్పుడున్న రెండు శాతం మార్జిన్‌ను పెంచుకొని విజయాన్ని సాధించడానికి అవకాశాలు మెండుగా ఉన్నాయి. ప్రస్తుతం అమెరికా దేశంలో ట్రంప్‌లాంటి రాజకీయ నాయకుల వల్ల రేసిస్ట్‌తత్వం పెరుగుతున్నట్లు అక్కడి పరిస్థితుల ను బట్టి అర్థం అవుతున్నది. ఇతర దేశాల మాదిరే వారిలో కూడా దేశాభిమానం పెరగడమేకాకుండా, ఇతర దేశాల నుంచి వచ్చిన వారు ముఖ్యంగా భారతీయులు ఐటి లాంటి వాటిల్లో గణనీయంగా అభివృద్ధి సాధిస్తూ, వారిని వెనక్కు నెట్టివేస్తున్నారనే అభిప్రాయం దురదృష్టవశాత్తు బలపడుతున్నది. మన వారు కూడా వారి 'ఫీలింగ్స్' గమనించకుండా డామినేట్ చేయడానికి (అందరూ కాదు కొందరు) ప్రయత్నిస్తుంటారని మన దేశస్థులే చెప్తుంటారు. అయితే అమెరికన్లు సహజంగా 'ఫెయిర్ ప్లే'కు అలవాటుపడినవారు. కచ్చితత్వం లాంటి ధోరణులకు దూరంగా ఉంటారు. ముఖ్యంగా ఎన్నికలలో పార్టీపరంగా ఓటు వేసే సాంప్రదాయాన్ని పాటించడానికి అలవాటు పడినవారు కాబట్టి ఇలాంటి పోకడలు కమలాహారిస్ ఎన్నిక కావడానికి అడ్డుపడకపోవచ్చని భావించవచ్చు. వైస్ ప్రెసిడెంట్‌గా కమలాహారిస్ మంచి పేరు సంపాదించుకోవటమే కాకుండా దేశ ప్రజల మన్ననలుకూడా పొందారు. అందువల్లే పోల్‌స్టర్స్ ఆమెదే పైచేయి అని ఈ రోజు వరకూ భావిస్తున్నారు. అమెరికాలో ఎన్నికలప్పుడు చిన్న చిన్న లోపాలను కూడా పెద్దవిగా చేసి విపరీతార్థాలు తీసే అలవాటు ఉంది. ముఖ్యంగా మీడియా అన్ని విషయాలలోనూ అత్యుత్సాహాన్ని ప్రదర్శిస్తూ, ఛానెళ్ల రేటింగ్‌ల కోసం,పేపర్ల సర్క్యులేషన్ల కోసం చిలవలు పలవలుగా చిన్న వాటిని కూడా పెద్దవిగా చిత్రీకరిస్తుంటాయి. ఇంతవరకూ డెమాక్రటిక్ కాండిడేట్‌గా హారిస్ అలాంటివి కూడా తట్టుకొని ముందుకు చొచ్చుకొని వెళ్తుండటం నిజంగా హర్షించదగ్గ విషయం. డెమాక్రట్ పార్టీ నుంచి ఎన్నికయి బతికి ఉన్న ప్రసిడెంట్లు కూడావారి సపోర్టును కమలాహారిస్‌కే హృదయ పూర్వకంగా ఇవ్వడం వల్ల అమెరికన్లు ఆమెవైపే మొగ్గ చూపుతున్నట్లుగా కనపడుతున్నది.సమదృష్టితో ఇతర దృక్పథాలకు తావివ్వకుండా అమెరికన్లు ఈ ఎన్నికలలోపాల్గొంటే డెమాక్రటిక్ పార్టీ కాండిడేట్ అయిన వైస్ ప్రసిడెంట్ కమలా హారిస్ ఎన్నికలలో గెలిచే అవకాశాలు ఎక్కువగానేఉన్నాయి. ఆమె గెలుస్తే అమెరికా దేశానికి మొదటి లేడీ ప్రసిడెంట్‌గా ఆమెచరిత్రలో నిలిచిపోతారు.హిల్లరీ క్లింటన్‌కు దక్కని ఖ్యాతి ఆమెకు దక్కాలని మనం ఆశించటంలో తప్పులేదు. ●

# శాంతి విరబూయాలంటే చర్చలే ప్రధానం!

కనుమ ఎల్లారెడ్డి

రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య యుద్ధం ఇప్పట్లో ముగిసేటట్లుగా లేదు. ఒక దశలో శాంతి చర్చలు త్వరలో ఫలిస్తాయి అనుకుంటున్న తరుణంలో 'నాటో' సైనిక కమిటీ చైర్ అడ్మిరల్ రాబ్‌బవేర్ ఒక తీవ్రమైన ప్రకటన చేశారు. అదేమిటంటే ఉక్రెయిన్‌ను అస్థిర పరచాలని రష్యా గనుక పూనుకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని, తద్వారా పశ్చిమ దేశాలు పంపిణీ చేసే క్షిపణులను రష్యాపైకి ప్రయోగిస్తామని, అందుకు ఉక్రెయిన్‌కు అనుమతి ఇస్తామని'నాటో' ప్రకటించింది. ఈ ప్రకటనకు స్పందించి రష్యా అధ్యక్షుడు పుతిన్ ఉక్రెయిన్‌ను గట్టిగా హెచ్చరించాడు. పశ్చిమ దేశాలకు, నాటోకు రష్యా హెచ్చరిక యుద్ధం తీవ్రస్థాయిలో జరిగే సంఘటనలు కనపడుతున్నాయి. దీన్ని బట్టి చూస్తే యుద్ధం పరిసమాప్తి అయ్యేలా కనిపించడం లేదు. రష్యా దాడి చేస్తే ఇక చూస్తూ ఊరుకునేది లేదని 'కీవ్'కు రక్షించుకునే అధికారం ఉంటుందని, ఇది యుద్ధంలో ఓ భాగమని తేల్చి చెప్పారు. దీనితో యుద్ధం ఉధృతమయ్యే విధంగా ఉంది. అటు పుతిన్ కూడా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీతో భారత ప్రధాని మోడీ సమావేశం కావడం మాస్కోకు అసంతృప్తిని కలిగించిందని, అందు నిమిత్తం పుతిన్ భారత్‌పై కినుకవహించరాదని తెలుస్తోంది. భారత్, రష్యా మధ్య సంబంధాలు ఈనాటివి కావు. ఎప్పుడూ బలంగానే ఉంటాయి. పుతిన్, భారత్‌పై ఆగ్రహం వ్యక్తం చేయడం వెనుక ఏ కారణాలు ఉన్నాయో. భారత్ ఎప్పుడూ శాంతి పక్షమని మోడీ పదేపదే పునరుద్ఘాటించారు. పుతిన్ వైఖరి తేటతెల్లం అవడంతో, పుతిన్‌కు అన్నీ విడమరచి చెప్పేందుకు భారత్ నుంచి జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దొభాల్‌ను రష్యాకు పంపినట్లు సమాచారం. ఇదిలా ఉండగా ఈనెలలో రష్యాలోని కజన్‌లో బ్రిక్స్ దేశాల సదస్సు జరిగే నేపథ్యంలో



ప్రధాని మోడీ, పుతిన్ మధ్యచర్చలు జరుగుతాయని పుతిన్‌కు దోభాల్ ప్రతిపాదించినట్లు భోగట్టా. యుద్ధం విరమణ జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని డిమాండ్‌గా ఉంది. ఇందునిమిత్తం ఐరోపా, అమెరికా దేశాలు పుతిన్‌పై ఒత్తిడి తేవాలని బహిరంగంగా కోరుతున్నాయి. మాకు రష్యా, ఉక్రెయిన్ రెండూ సమానమేనని ఎవరికీ మద్దతు పలకమని, శాంతివైపు భారత్ ఉంటుందని ప్రధాని చెప్పడంగమనార్హం. శాంతిని కాంక్షించే గత జులైలో రష్యాను సందర్శించినమోడీ పుతిన్‌తో యుద్ధ విరమణకు చర్చలుజరిపారు. మోడీ, పుతిన్‌తో సమావేశం కావడం అమెరికా,ఐరోపా దేశాలకు నచ్చలేదు. ఆ దేశాలు మోడీని విమర్శిస్తుంటే మోడీ మనసు కలక్కుమంది. అందుకే తర్వాత దాదాపు నలభై రోజులకు మోడీ ఉక్రెయిన్ రాజధాని 'కీవ్' వెళ్లి జెలెన్స్కీతో ప్రత్యేకంగా శాంతిచర్చలు జరిపారు. ప్రస్తుతం రెండు దేశాలు పట్టువిడుపులు మాని,పరస్పర సహకారంతో, ముందుకు వెళ్లాలని, యుద్ధం ఆపి పౌరులభద్రత, సంక్షేమం వైపు, ప్రగతివైపు ఇరుదేశాలు పయనించాలని సమస్యను ఇరు దేశాధినేతలు శాంతి వాతావరణంలో కూర్చొని పరిష్కరించుకోవాలని భారత్ ఆకాంక్ష. ఇద్దరి మధ్య నేను (మోడీ) ఉంటాను అని భారత్ చెప్పడం కూడా సముచితమే. భారత్ శాంతి పక్షంకు పుతిన్ అంగీకారం తెలపడంతో రష్యా,ఉక్రెయిన్ సంబంధాలు ఒక కొలిక్కి వస్తాయని అందరూ ఆకాంక్షించారు.అయితే 'నాటో' ప్రకటన ఇందుకు విరుద్ధంగా ఉంది. ఉక్రెయిన్‌కు అమెరికా, ఐరోపా దేశాలు బలమైన క్షిపణులు పంపడం మానుకోవాలని, ఒకవేళ వాటిని ఉపయోగించి రష్యాపైకి వదిలితే మాత్రం పరిణామాలు తీవ్రంగా ఉంటాయనిరష్యా, ఉక్రెయిన్ మందలించింది. అయితే ఆ క్షిపణులను రష్యాపైకి నిరభ్యంతరంగా వాడవచ్చని నాటో చెప్పడం చూస్తేయుద్ధం ఆగేటట్లు కనిపించడం లేదు. నాటో ప్రకటన యుద్ధాన్ని ఉధృతం చేసే విధంగా అగ్నికి ఆజ్యం పోసేవిధంగా ఉంది. శాంతి విరబూయాలంటే చర్చలే ప్రధానం. ●

# భూముల నిస్సారం, పోషకాలు తగ్గుముఖం



మేకిరి దామోదర్

మనదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత హరిత విప్లవం మూలంగా ఏడున్నర దశాబ్దాల కాలంలో వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. వివిధ పంటల్లో నూతనవంగడాల రాకతో వ్యవసాయ ఉత్పత్తులు గణనీయంగా పెరిగాయి. ఆకలి మంటల్లో అలమటించిన భారతావని తలరాతను మార్చేసింది. 1961లో,దేశంలో 72.3 మిలియన్ టన్నుల ఆహార ధాన్యాలు ఉత్పత్తి అయితే, 2022-23 వచ్చేసరికి అది 329.69 మిలియన్ టన్నులకు ఎగబాకింది. అధిక దిగుబడులు ఇచ్చే వంగడాలు రసాయన ఎరువులు, పురుగు మందుల వినియోగంతో ఆహార ఉత్పత్తుల దిగుబడులు పెరగసాగాయి. అధిక దిగుబడి సాధించడానికి నేల ఆరోగ్యం అత్యంత కీలకం. కానీ అదే సమయంలో రసాయన ఎరువులను మోతాదుకుమించి వాడడం కారణంగా భూసారం నాశనమవుతుంది. వ్యవసాయ భూముల్లో సేంద్రీయ కర్బనం కనీసం 2.5శాతం మేరకు ఉండాలి. కానీ దేశంలో అది 0.5 శాతం కన్నా తక్కువకే పరిమితమైనట్లు అంచనా. దీంతో పంటల్లో పోషకాల శాతం క్షీణించిపోతుంది. ఆహార పదార్థాల్లో రసాయన అవశేషాలు అధికమవుతున్నాయి. పంటల దిగుబడులువృద్ధి కోసం విచ్చలవిడిగా వాడుతున్న పురుగుమందుల కారణంగా ప్రపంచవ్యాప్తంగా యేడాదికి రెండు లక్షల మంది మరణిస్తున్నట్లు ఐక్యరాజ్యసమితి గతంలో హెచ్చరించింది. క్యాన్సర్లు, ఆల్జీమర్స్, పార్కిన్ సన్స్ వంటి వ్యాధుల వ్యాప్తికి రసాయన క్రిమిసంహారకాలు కారణం అవుతున్నాయి. కేంద్ర లెక్కల ప్రకారం 2021-23లో దేశంలో 1.27 లక్షలమెట్రిక్ టన్నుల ఎరువులను పొలాల్లో చల్లారు. 2021-24 మధ్య 1.68 లక్షల మెట్రిక్ టన్నుల రసాయన పురుగు మందులను పంటలపై పిచికారీ చేశారు. నేల సత్తువను, జన ఆరోగ్యాన్ని హరిస్తున్న వీటి వినియోగాన్ని కట్టడి చేయకపోతే భవిష్యత్తు సమాజం ప్రమాదంలో పడుతుంది.కాబట్టి కట్టడి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైనే ఉంది. పర్యావరణానికి హానిచేస్తున్న రసాయన ఎరువులు, కలుపు మందులను విపరీతంగా వినియోగిస్తున్నారు. ఫలితంగా పొలాలు కాలుష్యానికి గురై ఉప్పు, చౌడు వంటి సమస్యాత్మక భూములుగా మారుతున్నాయి. సాధారణంగా అవసరానికి మించిన యూరియా, కాంప్లెక్స్ వాడటం వల్ల భూముల్లో భాస్వరం నిల్వలు అధికమవుతున్నాయి. భూగర్భజలాలు సైతం కలుషితమవుతున్నాయి. దీంతో సూక్ష్మ పోషకమైన జింకు అందుబాటు తగ్గిపోతుంది. ఇలా అధిక దిగుబడుల కోసం చాలా మంది రైతులు ఇబ్బడిముబ్బడిగా రసాయన ఎరువులు వాడుతున్నారు. దీంతో పొలాలు అంతకంతకు నిస్సారమైపోతున్నాయి. ఇలా వ్యవసాయ సేద్యంలో వచ్చిన విపత్కర పరిణామాలను అధిగమించడానికి దేశవ్యాప్తంగా భూసార పరీక్షలను విరివిగా చేపట్టి పంటభూములు సంరక్షించుకోవడం ప్రస్తుత తక్షణ అవసరం.అదే వేళ ప్రధానఆహార ధాన్యాల్లో పోషక విలువలు పడిపోతున్నాయి. ముఖ్యంగా వరి, గోధుమ పంటల్లో జింక్, ఐరన్ వంటి పోషకాలు తగ్గిపోయినాయి. అదే సమయంలో వరిలో ప్రమాదకరమైన ఆర్సెనిక్ పరిమాణాలు అధికమైనట్లు భారతీయ వ్యవసాయ



పరిశోధనామండలి శాస్త్రవేత్తలు ఇటీవల గుర్తించారు. కూరగాయలు, పండ్లలోను ప్రాణాంతక పురుగుమందుల అవశేషాలు తరచూ బయటపడుతున్నాయి. సాగులో రసాయనాల వాడకంతో ప్రజారోగ్యం దెబ్బతినడంతోపాటు, నేలచౌడుబారిపోతుంది. దిద్దుబాటులో భాగంగా సేంద్రియ వ్యవసాయాన్ని విరివిగా ప్రోత్సహించాలి. తెలంగాణ రాష్ట్రంలో రసాయన ఎరువుల వినియోగం యేడాదికి యేడాది భారీగా పెరుగుతుంది. నిరుడు 44 లక్షల టన్నులు. ఈ యేడాది 47 లక్షల టన్నులు రాష్ట్రంలో పంటలకు రసాయన ఎరువులు, పురుగు మందుల విరివిగా వినియోగిస్తున్నారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోరుతున్నా రైతులు మాత్రం వాటికి మొగ్గుచూపడం లేదు. అన్నదాతలను అవగాహన పరచాల్సిన బాధ్యత వ్యవసాయ శాఖ ప్రభుత్వంపైనే ఉంది. అంతేకాదు జాతీయ సగటు కంటే ఎక్కువ ఇక్కడి రాష్ట్రంలోనే వాడుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఎకరా పంటకు సగటున 78.4 కిలోల ఎరువులు వినియోగిస్తుండగా, దేశంలో 51.2 కిలోలుగా ఉంది. తెలంగాణలో మాత్రం దాదాపు 130 కిలోల వాడుతున్నారు. రాష్ట్రంలో 2014-15లో 15.12 లక్షల టన్నులుగా ఉన్న సరఫరా 2024-25 నాటికి 47.18లక్షల టన్నులకు పెరిగింది. వరికి ప్రధాన పోషకాలైన నత్రజని, భాస్వరం, పోటాషియం ఎరువులను 4:2:1 నిష్పత్తిలో వాడాల్సి ఉండగా 9:5:27:1 నిష్పత్తిలో వాడుతున్నారని తెలుస్తుంది. రైతులు ప్రతి వ్యవసాయ సీజన్లో విత్తనాల కంటే ముందు ఎరువులను కొనుగోలు చేసి నిలువ చేస్తున్నారు. ఏపుగా పెరగాలని ఆశతో రసాయనాలను విచ్చలవిడిగా వినియోగిస్తున్నారు. రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ శాఖ అధ్యయనంలో తేలింది. యూరియా వేస్తే వరి ఏపుగా పెరిగి అధిక దిగుబడి వస్తుందనే అపోహ రైతుల్లో బాగా ఉంది.అందుకని వినియోగం చాలాపెరిగిపోతుంది. యూరియా 2015-16లో 12.53 లక్షల టన్నుల యూరియా వినియోగమవ్వగా ఈ యేడాది 21 లక్షల టన్నులు ఉంటుందని భావిస్తున్నారు. రాష్ట్రంలో ఎరువుల వినియోగం పెరుగుదల ఇలా (లక్షల టన్నుల్లో) 2014-15లో 15.12 లక్షల టన్నులు,2015-16లో 20.30, 2016-17లో 24.90,17-18లో 26.82, 18-19లో28.96, 19-20 35.54, 20-21లో 36.87, 21-22లో 41.22, 23-24లో 45.39, 24-25లో 47.18 లక్షల టన్నుల్లో. ఇలా పంటలన్నీ రసాయన ఎరువులమయమై అటు భూసారాన్ని, ఇటు మానవ ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని హాని చేస్తున్న వేళ ప్రభుత్వాలు స్పందించి దేశంలో, రాష్ట్రాలలో రసాయన ఎరువుల సగటు వాడకాన్ని నియంత్రిస్తూ, రసాయన ఎరువులకు బదులుతొలకరివానలు కురవగానే పొలంలో పిల్లిపెసర, జీలుగు, జనుము లాంటివి పెంచి దున్నితే భూమికి అవసరమైన నత్రజని అందుతుంది. యూరియా వాడకాన్ని తగ్గించవచ్చు. దీనికి అనుగుణంగా ప్రభుత్వ భూసార పరీక్షా కేంద్రాలను విరివిగా ఏర్పరిచి రైతు కమతాలను భూసార పరీక్షలునిర్వహించాలి. భూమిలో ఉన్న పోషక లోపాలకు అనుగుణంగా శాస్త్రవేత్తల సూచనల మేరకు రసాయన, సేంద్రియ ఎరువులను ఉపయోగించి పంటలను పండించేలా రైతులను చైతన్యపరచాలి. వ్యవసాయ సేద్యంలో ఆధునిక శాస్త్ర సాంకేతికతను శాస్త్రవేత్తల సూచన మేరకు ఉపయోగిస్తూ భూసారాన్ని కాపాడుకుంటూ ముందుకు సాగాలి. పోషక విలువలు సమపాళ్లలో ఉన్న ఆహారత్పత్తులను పండించాలి లేదంటే తను 'కూర్చున్న కొమ్మను తానే నరుక్కున్నట్లు' అవుతుంది. ఇది రాత్రికిరాత్రే వచ్చిన ప్రమాదం కాదు. అట్లని రాత్రికిరాత్రే పరిష్కారం కాదు. ప్రభుత్వాలు, రైతులు, సమాజం నిర్లక్ష్యం వీడి తగు జాగ్రత్తగా వ్యవహరిస్తేనే పొంచి ఉన్న ప్రాణాంతక ప్రమాదం లోంచి భావితరం బయటపడుతుందని గమనించండి. ●

# ప్రజావాక్కు

## పేదరికం నిరుద్యోగాలకు మూలకారణం

ఒక్క ఐడియా మీ జీవితాన్నే మార్చేస్తుంది అన్న యాడ్ లాగా నిరక్షరాస్యత నిర్మూలన అనేది ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపుతుంది. ఇది ఒక రాష్ట్రానికో, దేశానికో సంబంధించిన సమస్యకాదు.ప్రపంచదేశాల ఆర్థిక వ్యవస్థలనే అతలాకుతలం చేస్తున్న సమస్య. జనాభా తక్కువగా ఉన్న ఒకనాటి కాలంలో ప్రాథమిక విద్యవరకు చదువుకున్న వారికి కూడా జీతం తక్కువైనా వారిస్థాయికి తగ్గ ఉద్యోగం లభించేది. అక్షరం ముక్కరాని వాళ్లు కూడా ప్రశాంతంగా పల్లె ప్రాంతాల్లో ఏదో ఒకపనిచేసుకుంటూ బతికేవారు.మారిన కాలానికనుగుణంగా విద్యకు ఉన్న ప్రాధాన్యతను అందరూ గుర్తించారు. కానీ ఇప్పుడు విద్యారంగం పట్ల ప్రభుత్వాల చిన్నచూపుతో ప్రైవేట్ రంగం వేళ్లూనుకొనిపోయింది.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

## బదలీలతో సరిపెట్టవద్దు!

రాష్ట్రంలో గత ప్రభుత్వంలో అనేక మంది అధికారులు, ఉద్యోగులు విధినిర్వహణలో వ్యవహరించడం, అక్రమాలకు పాల్పడిన విషయాలు పత్రికల్లో అన్ని ఆధారాలతో వస్తున్నాయి. మీడియాలో, సోషల్ మీడియాలో వస్తున్న ఒత్తిడితో పాలకులు అటువంటివారిని బదలీలతో సరిపెట్టడం చూస్తున్నాం. బదలీ అయితే సదరు ఉద్యోగికి వచ్చిన నష్టం ఏమీ లేదు. అక్కడ కూడా తన అక్రమాలను అదే విధంగా కొనసాగిస్తాడు. ఇక బాధితులకు స్వాంతన ఎక్కడ? కావున ఇలాంటి ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించి కఠిన శిక్షలు విధించాలి. అప్పుడే ఇలాంటి తప్పులకు అడ్డుకట్ట పడుతుంది.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరుజిల్లా

## విగ్రహాలపై అగ్రహాలు

గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో రెండు విగ్రహాలకై రెండు పార్టీల నేతలు తీవ్రస్థాయిలో విమర్శలు చేసుకుంటున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని అన్నట్టుగానే తెలంగాణఅసెంబ్లీలో ఆవిష్కరించారు. అలాగే తెలంగాణా తల్లి విగ్రహాన్ని కూడా లోపల పెడతామని తెలిపారు. అయినా కూడా బారసా శాంతించడం లేదు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని కచ్చితంగా అసెంబ్లీ గేటు వద్ద ఉండాలని పట్టుబడుతున్నారు.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

## కేజ్రీవాల్ ఎత్తుగడ

ఆప్ అధినేత కేజ్రీవాల్ ఢిల్లీ ముఖ్యమంత్రిగా రాజీనామా చేసి, సహచర మంత్రి ఆతిశిని ఆపీఠంపై తాత్కాలికంగా కూర్చోబెట్టడం ఉన్నంతలోతెలివైన ఎత్తుగడ.సుప్రీంకోర్టు బెయిల్‌పై బయటకువచ్చారు.కేసు నమోదు అయినప్పుడు కానీ, జైలులో ఉన్నప్పుడు కానీ ముఖ్యమంత్రి పీఠం వదులుకొని, ప్రజాభిమానం పొందేవరకు ఇటు చూడనని అనలేదు.ఎందుకంటే ముఖ్యమంత్రిగా కొనసాగినా సుప్రీం ఆదేశాలు ఆయన అధికారాలకు కత్తెరవేసింది.ముఖ్యమంత్రి కార్యాలయానికి వెళ్లరాదని,ఫైళ్లకదపరాదని సవాలక్ష ఆంక్షలు.ఒకవైపు లెఫ్టినెంట్ గవర్నర్, రెండోవైపు ఆంక్షల పరిధుల్లో ఆయన చేయగలిగేది తక్కువ. పోనీ అసెంబ్లీ రద్దుచేసి ఎన్నికలకు వెళ్దామంటే అది ఆయనచేతుల్లో లేదు.రద్దుమాత్రం చేయగలడుకానీ ఎన్నికలకుఅనుకున్న టైమ్‌లో వెళ్లగలగడం లెఫ్టినెంట్ గవర్నర్ ఇష్టం మీద ఉంటుంది.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

## ప్రైవేటీకరణ దిశగా భారత్ రైల్వేలు

భారతదేశంలో కరోనా వైరస్‌వ్యాప్తి నుండి కేంద్రప్రభుత్వ విధానాల కారణంగా రైల్వే సామాన్యుడికి దూరమవుతూ వస్తోంది. ఓ పథకం ప్రకారం రైల్వేను ప్రైవేట్‌పరం చేయడానికి కేంద్రం అనుసరిస్తున్న విధానాలతో సామాన్య ప్రయాణికులకు చుక్కలు కనిపిస్తున్నాయి. జనరల్ బోగీల్లో సీట్లు తక్కువగా ఉండటం, స్థలం లేకపోవడం, తొక్కిసలాటలు,గాయాలు, కొన్ని సందర్భాల్లోఊపిరాడక చిన్నారుల ప్రాణాలుపోయిన సందర్భాలున్నాయి. అదే సమయంలో దూర ప్రాంత ప్రయాణాలకు అనువుగా ఉండే అనేక రైళ్లలో స్లీపర్ క్లాస్ బోగీల కుదింపు వేగంగా జరుగుతోంది. ఇప్పటికే దశలవారీగా రాయితీలను ఎత్తివేసిన కేంద్రప్రభుత్వం రైల్వేలను పూర్తిస్థాయిలో ప్రైవేట్ సంస్థల చేతుల్లో పెట్టినా ఆశ్చర్యపోనవసరం లేదు.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

## రూపురేఖల మార్పు గొప్ప సంస్కరణ

ఎపిలో రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో రాచరికపు పోకడల రద్దుకు ప్రభుత్వం శ్రీకారంచుట్టింది.ప్రజలకు చేరువగాపరిపాలన ఉండాలన్న సిఎం ఆకాంక్ష మేరకు ప్రభుత్వానికి ఆదాయ వన రుగా ఉన్న స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో రిజిస్ట్రార్,సబ్‌రిజిస్ట్రార్‌లకు ప్రత్యేకంగాఉండే ఎత్తైనపోడియం,బల్లచుట్టూ ఉండే వస్త్రం తొలగిస్తున్నారు. వారి కుర్చీసాధారణ అధికారి తరహాలోనే ఉంటుంది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా


ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# గుంటూరు వార్త

## వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రికి చెక్కు అందజేత


**రాజుపాలెం, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :** మండలంలోని బలిజేపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశంపార్టీ నాయకులు విజయవాడ వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు రూ.2 లక్షల చెక్కును ముఖ్యమంత్రి కార్యాలయంలో అందజేశారు. వరద బాధితులకు సహాయం అందజేసిన పార్టీ నాయకులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు



అభినందించారు. ఈ కార్యక్రమంలో రాజుపాలెం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పల్లపాటి వెద్దిరాజు, ఒంగోలు శ్రీనివాసాచారి, మాజీ సొసైటీ ఛైర్మన్ పాడి పెద్ద వెంకటేశ్వర్లు, ఆలా సుబ్బారావు, కోలికొండి సీతారామయ్య, ఆలా కిషోర్‌బాబు, పట్నూరం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు విరాళం అందజేత

**వినుకొండ,సెప్టెంబర్18,ప్రభాతవార్త:** విజయవాడ వరద బాధితుల సహాయార్థం హైకోర్టు సీనియర్ న్యాయవాది, వినుకొండకు చెందిన ముత్తినేని కోటేశ్వరరావు రూ. 2,35,000 విరాళం అందజేశారు.



బుధవారం ఈ మేరకు కోటేశ్వరరావు ఆయన సతీమణి సునీతతో కలిసి రాష్ట్ర సెక్రెటేరియట్ నందు మంత్రి నారా లోకేష్‌బాబును కలసి చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ముత్తినేని కోటేశ్వరరావు దంపతులకు మంత్రి లోకేష్ కృతజ్ఞతలు చెప్పారు.

## వరద బాధితులకు అండగా నిలవడం దైవకార్యంతో సమానం :మంత్రి లోకేష్

**గుంటూరు కల్చరల్,సెప్టెంబర్ 18,ప్రభాతవార్త :** ఆపదలో ఉన్నవారికి సమాజంలోని అన్ని వర్గాల వారు ఉదార హస్తమందించి అండగా నిలవడం దైవకార్యంతో సమానమని రాష్ట్ర విద్యాశాఖమంత్రి నారా లోకేష్ అన్నారు. బుధవారం నవ్యాంధ్రప్రదేశ్ ప్లాస్టిక్ మాన్యు ఫ్యాక్చరర్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు గుడివాడ జయకుమార్ నేతృత్వంలోని బృందం మంత్రి లోకేష్‌ను మర్యాద పూర్వకంగా కలసి వరద బాధితుల సహాయార్థం రూ.2.50లక్షల చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా జయకుమార్ మాట్లాడుతూ తమ అసోసియేషన్



సభ్యులు పలు సేవా కార్యక్రమాల్లో ముందుండి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. ఇటీవల విజయవాడలో సంభవించిన వరదల్లో బాధితులకు అండగా నిలవడం తమ బాధ్యతగా భావించామన్నారు. ఇందుకు సహకరించిన అసోసియేషన్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.కోటేశ్వరరావు, కమిటీ సభ్యులు, బిజెపి గుంటూరు జిల్లా అధ్యక్షులు వనమా నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే స్టేషన్‌లో స్వచ్ఛతా హి ర్యాలీ

**గుంటూరు,సెప్టెంబర్ 18,ప్రభాతవార్త :** స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం 9గంటలకు గుంటూరు రైల్వే స్టేషన్‌లో డిఆర్‌ఎం రామ కృష్ణ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని



చెట్లను నాటాలని ప్లాస్టిక్ విడనాడాలని గోన సంచులను వాడాలని పిలుపునిచ్చారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రైల్వే కార్మికులు తదితరులున్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులు స్వచ్ఛత కోసం పాటుపడాలి

### -కేంద్ర జిఎస్టీ కమీషనర్ సాధు నరసింహారెడ్డి

**గుంటూరు విద్య,సెప్టెంబర్ 18,ప్రభాతవార్త :** ప్రభుత్వ కార్యాలయాన్ని అందంగా, పరిశుభ్రంగా ఉంచడంలో ఉద్యోగులందరూ స్వచ్ఛతా దిశగా కొంత సమయాన్ని కేటాయించుకోవాలని సెంట్రల్ జీఎస్టీ కమీషనర్ సాధు నరసింహారెడ్డి సూచించారు. స్వచ్ఛతాహి సేవా పక్షోత్సవంలో భాగంగా గుంటూరు సెంట్రల్ జిఎస్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన స్వచ్ఛతా శపథం కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు, చేసిన శపథానికి తగినట్లుగా ప్రతి ఉద్యోగి స్వచ్ఛతా అవగాహన, చైతన్య ప్రచారాలు



చేపట్టాలన్నారు. పక్షోత్సవం లో భాగంగా ఉపయోగం లేని వేలాది ఫైళ్ళు, వస్తూ సామాగ్రిని తరలించాలన్నారు. స్వచ్ఛభారత్ ను ప్రభుత్వమే విజయవంతం చేయాలని అనుకోకుండా, ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యాతాయుతంగా ప్రగతి సాధనంలో పాలుపంచుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఉద్యోగుల చేత కమీషనర్ స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించారు. స్వచ్ఛభారత్ మిషన్ మార్గదర్శక సూత్రాలు వివరించారు. కార్యక్రమంలో ఐఆర్‌ఎస్ అధికారులు లక్ష్మీనారాయణ, ఎం.నాగరాజు, బి.రవికుమార్, సచ్చిదానంద సూపరింటెండెంట్లు గాదె శ్రీనివాసరెడ్డి, ఈశ్వర్, టివిజికె మూర్తి, యుగంధర్, నవీన్‌రాజు, సురేష్, కాకర్ల తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ పార్కు సెక్యూరిటీ గార్డ్స్ సమస్యలు పరిష్కరించాలి


**గుంటూరు నగరపాలకసంస్థ,సెప్టెంబర్ 18,ప్రభాతవార్త :** ది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్ అండ్ శానిటేషన్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ నగరపాలక సంస్థ కమిటీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్డ్ క్యాస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మేడిద బాబురావు ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ సూపరింటెండెంట్ ఇంజనీర్ ని కలసి గాంధీ పార్కులో పనిచేస్తున్న 14మంది సెక్యూరిటీ గార్డుల వేతనాల్లో వ్యత్యాసాన్ని పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా మేడిద బాబురావు, యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఈదులమూడి మధుబాబు మాట్లాడుతూ వారికి కనీస వేతనం రూ.15,000లు ఉండగా ఏజెన్సీ వారు రూ.10,000మాత్రమే ఇస్తున్నారని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించడం లేదని వీరిలో వారానికి పది రోజులకు ఒకరిద్దర్ని తొలగించి కొత్తవారిని నియమించుకుంటున్నారని, ఉద్యోగ భద్రత కొరవైందని పేర్కొంటూ సూపరింటెండెంట్ ఇంజనీర్ దృష్టికి తీసుకెళ్ళారు. ఈ-ఆటోడ్రైవర్లకు సంబంధించి కూడా కాంట్రాక్టర్లు కనీస వేతనాలు ఇవ్వడం లేదని పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించడం లేదని ఎస్ఈ దృష్టికి తెచ్చారు. ఎస్ఈ శ్యామ్ సుందర్ స్పందించారని అవుట్‌సోర్సింగ్ కార్పొరేషన్ లో చేర్చే విధంగా ఫైల్ రన్‌చేసి వీరందరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని నాయకులు పేర్కొన్నారు. 14మంది కార్మికుల సమస్య పరిష్కారం కానీ యెడల కార్మికశాఖ కోర్టును ఆశ్రమించాల్సి వస్తుందని మధుబాబు తెలిపారు.

## అవగాహన...లో ఓజోన్ పరిరక్షణ దినోత్సవ కార్యక్రమం

**గుంటూరు కల్చరల్,సెప్టెంబర్ 18,ప్రభాతవార్త :** మానవ తప్పిదాల వల్ల పుడమికి రక్షణ కవచంలా ఉండాల్సిన ఓజోన్‌పొర నేడు పలచబడిపోతుందని ఓజోన్ రక్షణ కవచాన్ని కాపాడుకోవలసిన బాధ్యత మొత్తం మానవాళిపైఉందని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఓజోన్ పరిరక్షణ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు అభిప్రాయపడ్డారు. సభలో పర్యావరణ ఉద్యమనేత పి.సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ సూర్యుని నుండి వెలువడే అతినీల లోహిత కిరణాల ప్రభావం నేరుగా మన మీద పడకుండా మనల్ని రక్షించే ఓజోన్ పొర క్రమేపి పలుచబడుతుందన్నారు. మానవాళి అవసరాలకు వాడే అనేక వస్తువుల నుండి వెలువడే కాలుష్యం వాటి ఉత్పత్తికి వాడే రసాయనాలతో ఓజోన్ పొరకు ముప్పు ఏర్పడుతుందన్నారు. కార్యక్రమంలో సీనియర్ ఇంజనీర్ ఘనశ్యామాచార్యులు, ఇంజనీర్ సదాశివమ్, విద్యావేత్త రవిబాబు, చంద్రయ్యలు ప్రసంగించారు.

## విద్యాశాఖాధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం

**గుంటూరు కలెక్టరేట్,సెప్టెంబర్ 18,ప్రభాతవార్త :** పాఠశాల విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం చేసే విద్యార్థుల హాజరు శాతం ఉదయం పాఠశాలకు వచ్చిన హాజరుకంటే తక్కువగా ఉంటుందని ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చే మెనూలో ఏమైనా మార్పులు చేస్తే విద్యార్థుల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యాశాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మీ సమావేశం నిర్వహించారు. కలెక్టరేట్‌లోని డిఆర్‌సి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మీ డీఈఓ శైలజతో కలసి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓలు, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలు, పేరెంట్ కమిటీ సభ్యులు, మధ్యాహ్న భోజన వంట ఏజెన్సీల వారితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం చేసేవారి సంఖ్య తగ్గిపోతుందని, దీనిపై ప్రభుత్వం మెనూలో మార్పుచేసే క్రమంలో జిల్లాస్థాయిలో, గ్రౌండ్ లెవల్‌లో ప్రజాభిప్రాయం తీసుకొని, అన్ని జిల్లాల నుండి వచ్చిన ప్రజాభిప్రాయం తీసుకొని మధ్యాహ్న భోజనం మెనూను ఫైనల్ చేసే అవకాశం ఉందన్నారు. సమావేశంలో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలు తమ అభిప్రాయాలను తెలియజేస్తూ మధ్యాహ్న భోజనంకు ఇచ్చే బియ్యం లావుగా ఉంటున్నాయని, సన్న బియ్యం ఇవ్వాలని కోరారు. చింతపండు పులిహోర బదులు లెమన్ రైస్ అడుగుతున్నారని, రాగి జావ తాగటం లేదని దానికి ప్రత్యామ్నాయంగా రాగితో చేసిన చిక్కీలు, లడ్డూలు ఇస్తే బాగుంటుందన్నారు. అలాగే పొంగలి కూడా తినటం లేదని, రోజు మార్చి రోజు ఇచ్చే రాగిజావకి బదులు ఒకరోజు పాలు ఇవ్వాలని, అక్షయపాత్ర ఫౌండేషన్ వారు అందించే సాంబారన్నం కలిపి ఇస్తున్నారని, అలా కాకుండా వైట్ రైస్, సాంబారు విడివిడిగా ఇవ్వాలని సూచించారు. కోడిగుడ్లు అక్షయపాత్ర ఫౌండేషన్ వారు సరఫరా చేయరని ఏజెన్సీ వాళ్ళు గుడ్డు ఉడకపెట్టి పెంకు తీసి ఇస్తున్నారని, దాన్ని పిల్లలు ఇష్టపడటం లేదని, వాళ్ళే పెంకు తీసుకొని






తినడానికి ఇష్టపడుతున్నారన్నారు. శనివారం అక్షయపాత్ర ఫౌండేషన్ వారు ఇచ్చే స్వీట్‌ను ప్రసాదంగా భావించి పిల్లలు తినటం లేదన్నారు. కుకింగ్ ఏజెన్సీ వారు కుకింగ్ చార్జీలు రావడం లేదని, అప్పులు చేయాల్సి వస్తుందని ఏ నెలకు, ఆ నెల సకాలంలో బిల్లులు ఇస్తే అప్పుల బాధ తప్పుతుందని, అలాగే కుకింగ్ చార్జీలు పెంచేలా ప్రభుత్వానికి నివేదించాలని కలెక్టర్‌ను కోరారు. అందరి అభి ప్రాయాలు తెలుసుకున్న కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ మీరు వెల్లబుచ్చిన అభిప్రాయాలు ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందన్నారు. ఇంకా పాఠశాల విద్యార్థులు ఎవరైనా మెరుగైన సూచనలు ఇవ్వాలనుకుంటే డిఈఓ వారికి తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ హైస్కూల్స్ పొన్నూరు, పలకలూరు, పెదనందిపాడు, తుళ్ళూరు, ఫిరంగి పురం, సెయింట్ జోసఫ్ హైస్కూల్‌కు చెందిన ఉపాధ్యాయులు, పేరెంట్ కమిటీ సభ్యులు, వంట ఏజెన్సీలు, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలు, అక్షయపాత్ర ఫౌండేషన్ ప్రతినిధి శ్రీహరి,ం పాల్గొన్నారు.

## దివ్యాంగులకు సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ రుణాలు మంజూరు

**గుంటూరు కలెక్టరేట్,సెప్టెంబర్ 18,ప్రభాతవార్త :** గుంటూరు జిల్లాకు చెందిన ముగ్గురు దివ్యాంగులకు సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ స్కీమ్ ఎన్‌హెచ్‌ఎఫ్‌డిసి కింద ఒక్కొక్కరికి రూ.5లక్షల చొప్పున




మంజూరు చేసినట్లు ఏపిడిఏఎస్‌సిఏసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ ఉత్తర్వులు జారీచేశారు. తుళ్ళూరు మండలం వెలగపూడి గ్రామానికి చెందిన బడావత్ సైదులు కు డైరీ ఫామ్ నిర్వహించేందుకు, చుట్టుగుంట 10వ లైన్‌కు చెందిన వెలుగు శివ ప్రసాద్ టెంట్ హౌస్ నిర్వహించేందుకు, దుగ్గిరాల మండలం పెదకొండూరు గ్రామానికి చెందని కనుమోలు అర్జునరావు రెడీమేడ్ మరియు జనరల్ స్టోర్ నిర్వహించేందుకు ఒక్కొక్కరికీ రూ.5లక్షల చొప్పున ముగ్గురికి జిల్లా కలెక్టర్ నాగలక్ష్మీ, జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ తేజ కలెక్టరేట్‌లో చెక్కులు పంపిణీచేశారు. మొత్తం రుణాన్ని 6శాతం వడ్డీతో, 60సమాన వాయిదాల్లో ఎలక్ట్రానిక్ క్లియరింగ్ సిస్టమ్ ద్వారా చెల్లించాల్సి ఉందని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారిణి సువార్త, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వరద బాధితులకు రూ.5లక్షల విరాళం

### -ఏపి ఫ్లెక్సీ ప్రింటర్స్ అసోసియేషన్ నాయకులు

**మంగళగిరి,సెప్టెంబర్ 18,ప్రభాతవార్త :** విజయవాడ వరద బాధితుల సహాయార్థం రూ.5లక్షల విరాళాన్ని మంత్రి నారా లోకేష్‌కి అందజేసినట్లు ఆంధ్ర ప్రదేశ్ ఫ్లెక్సీ ప్రింటరస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సొలస సుధాకర్ పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఫ్లెక్స్ ప్రింటర్స్ కేంద్రాల నుంచి సేకరించిన





విరాళం మొత్తం రూ.5లక్షల చెక్కు ఇచ్చినట్లు తాడేపల్లి లోని మంత్రి నివాసంలో కలసి అందించామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు రావూరు రాజశేఖర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహాదేవ్ రాజు (మహాదేవ్ క్రియేటివ్స్, పామర్రు), గౌరవాధ్యక్షులు రాంబాబు పృద్వీ( ప్రింట్ వరల్డ్ భీమవరం), రాష్ట్ర ఉపాధ్యక్షులు సొలస సుధాకర్ (వాసవి గ్రాఫిక్స్ కొయ్యలగూడెం), రాష్ట్ర కోశాధికారి చిగటపు నాగబాబు (ఎస్‌ఎస్ స్టార్ ఫ్లెక్స్ మొగల్తూరు) ,గుంటూరు జిల్లా కోఆర్డినేటర్ షేక్ ఖాజావలి, కేకే డిజిటల్స్ మంగళగిరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ ఫ్లెక్సీ ప్రింటర్స్ అసోసియేషన్ పిలుపు మేరకు సహకరించిన రాష్ట్ర అసోసియేషన్ సభ్యులందరిఈ రాష్ట్ర ఉపాధ్యక్షులు సొలస సుధాకర్ ధన్యవాదాలు తెలిపారు.

## ఎడ్ టెక్ కంపెనీతో ఏపి ఎస్‌ఆర్‌ఎం ఎంఓయు

**మంగళగిరి,సెప్టెంబర్ 18,ప్రభాతవార్త :** మనదేశంలో బెస్ట్ ప్రోగ్రామింగ్ హబ్‌గా గుర్తింపు పొందిన ఎడ్‌టెక్ కంపెనీతో ఏపి ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీ అవగాహన ఒప్పందం (ఎంఓయు) కుదుర్చుకుంది. విద్యా విషయక పాఠ్య ప్రణాళికను రూపొందించే క్రమంలో కృత్రిమ మేధను ఏకీకృతం



చేసేందుకు ఈ ఎంఓయు ఉపకరి స్తుందని రెండు సంస్థలు అభిప్రా యానికి వచ్చాయి. వర్సిటీలోని పారీ స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ డాక్టర్ భరద్వాజ్ శివకుమార్, ప్రోగ్రామింగ్ హబ్ సిఈఓ సిద్దేశ్ జోగ్లేకర్లు ఎంఓయు పత్రాలపస సంతకాలు చేశారు. విద్యా, పరిశ్రమల మధ్య అంతరాన్ని తగ్గించడంతోపాటు మార్కెటింగ్ రంగ పురోభివృద్ధికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్ దోహద పడుతుందని డీన్ డాక్టర్ భరద్వాజ్ పేర్కొన్నారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్,ప్రేమ్‌కుమార్ సమక్షంలో జరిగిన ఈ ఒప్పందం వల్ల బహుళ ప్రయోజనాలు ఒనకూరతాయని ఎడ్కో కంపెనీ భావిస్తుంది. అనంతరం ఒప్పంద పత్రాలను పరస్పరం మార్చుకున్నారు.

## వరద బాధితులకు వెల్లువెత్తున్న విరాళాలు

**బాపట్ల,సెప్టెంబర్18,ప్రభాతవార్త:** జిల్లాలో వివిధ నియోజకవర్గాలలో వ్యాపారస్థులు, ప్రజలు వరద బాధితులను ఆదుకునేందుకు సిఎమ్ రిలీఫ్ ఫండ్ ద్వారా చెక్కుల రూపంలో విరాళాలను అందజేశారు. జిల్లాలో బ్లాక్ పెరల్ గ్రానైట్ క్వారీ అసోసియోషన్ యాజమాన్యం 50లక్షల50వేలు చెక్కును విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు అందజేశారు. మను గ్రానైట్స్ 5లక్షలు, ఏ నరసింహారావు క్వారీ 5లక్షలు, వీరాంజనేయ క్వారీ5లక్షలు, కామేపల్లి ఎక్స్‌పోర్ట్స్ 5లక్షలు, గగన్ మినరల్ 2.5లక్షలు, సైదామినీ గ్రానైట్స్ 5లక్షలు, ఇంపీరియల్ గ్రానైట్స్ 4లక్షలు, గౌతమ్ గ్రానైట్స్ 2లక్షలు, మధు కాన్ గ్రానైట్స్ 1లక్ష, విష్ణు గ్రానైట్స్ 1లక్ష, వీరబద్ర మినరల్స్ 5లక్షలు, మన్నెపల్లి వెంకట్రావు1లక్ష, వీర హనుమాన్ గ్రానైట్స్ 2లక్షలు, స్వస్తిక్



ఎక్స్‌పోర్ట్స్ 2లక్షలు, కెబి రాక్స్ 3లక్షలు, చింతా శ్రీకాంత్1లక్ష, కుర్రవానిపాలెం గ్రామస్తులు1లక్ష, అనంత లక్ష్మీ87వేలు, ఎమ్ హనుమంతరావు 10వేల116లు, కె రవీంద్ర 1లక్ష, జె పంగులూరు వెలుగు సభ్యులు 1లక్షా వేయి నూట పదహారులు, అద్దంకి ఆర్టీసి రిటైర్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ 20,116, కర్రీ సత్యన్నారాయణ 50వేలు, దూళ్ళిపాళ్ల రాధమాధవి 1లక్ష70వేలు అందజేశారు.

**బాపట్ల నియోజకవర్గం:** బాపట్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మకు సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా చెక్కులను అందజేశారు. బాపట్ల ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల విశ్రాంత అధ్యాపకులు కాంద్రు సాంబశివరావు కుమారుడు జనార్ధన్ 50వేల116, లిటిల్ ఏంజెల్స్ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం 50వేలు రూపాయలను సిఎం రీలిఫ్ పండ్‌కు వరద బాధితులను ఆదుకునేందుకు చెక్కులను అందజేశారు.

## అట్టహాసంగా యూనివర్సిటీలో వనమహోత్సవం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, సెప్టెంబర్ 18,ప్రభాతవార్త :** వర్సిటీలో బుధవారం వనమహోత్సవ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వర్సిటీలో వనమహోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మొక్కలను నాటి వనమహోత్స





వాన్ని ప్రారంభించారు. అనంతరం ఇన్‌చార్జ్ రెక్టార్ ఆచార్య రత్నషీలా మణి, ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలం, వర్సిటీ కళాశాలల ప్రిన్సిపాల్స్ ఆచార్య సిహెచ్ స్వరూపరాణి, ఆచార్య వీరయ్య, ఆచార్య సిద్దయ్య మొక్కలను నాటారు. ఈ సందర్భంగా విసి ఆచార్య గంగాధర్‌రావు మాట్లాడుతూ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో 500వరకు మొక్కలను నాటినట్లు పేర్కొన్నారు. భవిష్యత్ తరాలు సుఖమయ ఆరోగ్య జీవనాన్ని గడపాలంటే నేటితరం అధికసంఖ్యలో మొక్కలు నాటి పర్యావరణాన్ని పెంపొందించాలని విసి సూచించారు. ఈ వన మహోత్సవంలో వర్సిటీ బ్యూటిఫికేషన్ ఇన్‌చార్జ్ డాక్టర్ పి.సత్యనారాయణ రాజు, అధ్యాపకులు అధికారులు, విద్యార్థులు, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## వైద్య విద్యార్థులకు న్యాయం జరిగేలా 107,108జీఓలను రద్దు చేయాలి

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,సెప్టెంబర్ 18,ప్రభాతవార్త :** వైద్య విద్యార్థులకు న్యాయం జరిగేలా 107,108జీఓలను రద్దు చేయాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ గుంటూరు జిల్లా కన్వీనర్ మల్లవరపు పవన్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈనెల 14,15తేదీల్లో నెల్లూరులో జరిగిన ఏబిబిపి రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న విద్యారంగంలో జరుగుతున్న మార్పులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై క్షేత్రస్థాయిలో చర్చించడం



జరిగిందిన జీవో నంబర్ 77ను వేంటనే రద్దుచేసి పీజీ విద్యార్థులకు పీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలన్నారు. 107,108 జీవోలను రద్దుచేసి వైద్య విద్యార్థులకు న్యాయం చేయడంలతోపాటు ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్‌చేశారు. విద్యాశాఖమంత్రి ఎన్నికల ముందు రాష్ట్రంలో ఉన్న విద్యార్థులకు, నిరుద్యోగ యువతకు ఇచ్చినటువంటి హామీలను తూచా తప్పకుండా వీలైనంత త్వరగా నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో స్టేట్ సోద్‌కో కన్వీనర్ రమాకాంత్, అక్షయ్, భాను పాల్గొన్నారు.

## ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నిర్మూలన కార్యక్రమం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,సెప్టెంబర్ 18,ప్రభాతవార్త :** వర్సిటీలోని జాతీయ సేవా పథకం (ఎన్‌ఎస్‌ఎస్) ఆధ్వర్యంలో బుధవారం వర్సిటీ ప్రాంగణంలో ప్లాస్టిక్ నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వచ్ఛతా హీ సేవా 2024లో భాగంగా ఎన్‌ఎస్‌ఎస్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. విసి ఆచార్య గంగాధరరావు ప్రారంభించారు. ఇంజనీరింగ్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సిహెచ్ రవికుమార్, యుగంధర్‌రెడ్డి డాక్టర్ సిహెచ్ ఉమాశంకర్ ,పుణ్యశేఖర్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం 300మొక్కలు నాటారు. ఈ మొక్కలునాటే కార్యక్రమంలో



ఇన్‌చార్జ్ రెక్టార్ ఆచార్య కె.రత్నషీలా మణి, ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య జి. సింహాచలం, వర్సిటీ కళాశాలల ప్రిన్సిపాల్స్ ,ఓఎస్‌డి ఆచార్య ఆర్‌విఎస్‌ఎస్ ఎన్ రవికుమార్, ఎన్‌ఎస్‌ఎస్ ఇన్‌చార్జ్ కోఆర్డినేటర్ డాక్టర్ దివ్యతేజోమూర్తి, సిడిసి ఇన్‌చార్జ్ డీన్ ప్రొఫెసర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

MN 6 PAGE-GNT:MN 6 PAGE-GNT 01/01/01 7:12 AM Page 1



# ప్రత్తిపాటి తల్లి నారాయణమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించిన మాజీమంత్రులు నిమ్మకాయల, సోమిరెడ్డి, పితాని

**చిలకలూరిపేట,సెప్టెంబర్18,ప్రభాతవార్త:** మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు మాతృమూర్తి నారాయణమ్మ కొద్దిరోజుల క్రితం మరణించిన సంగతి విదితమే. కాగా బుధవారం పట్టణంలోని ప్రత్తిపాటి నివాసానికి మాజీ హోంశాఖ మంత్రి, పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, మాజీమంత్రి, సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రశేఖరరెడ్డి, మాజీమంత్రి, ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ, మాజీ శాసనమండలి సభ్యులు ఎఎస్ రామకృష్ణ, ఉదయగిరి మాజీ శాసనసభ్యులు బొల్లినేని వెంకటరామారావు, రాజానగరం టిడిపి ఇన్‌చార్జి బొద్దు వెంకట రమణ చౌదరి, గుంటూరు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు, గుంటూరు కమ్మసంఘం అధ్యక్షులు సామినేని కోటేశ్వరరావు, పారిశ్రామికవేత్త గోరంట్ల పున్నయ్యచౌదరి, గుంటూరు మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ కొత్తూరి వెంకట్, మాజీ డైరక్టర్లు తాళ్ల నాగరాజు, లక్ష్మారెడ్డి, షేక్ చినబాజీలు వచ్చి నారాయణమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రత్తిపాటిని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు.



ప్రత్తిపాటి తల్లి నారాయణమ్మ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న మాజీమంత్రులు నిమ్మకాయల, సోమిరెడ్డి

అదేవిధంగా నారాయణమ్మ ఆత్మశాంతి చేకూరాలని స్థానిక శాంతి నిలయం పాస్టర్ నందమూరి క్రిష్టఫర్ ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలోని పలు చర్చీలకు సంబందించిన దైవజనులు బుధవారం సాయంత్రం ప్రత్తిపాటి నివాసంలో ప్రార్ధనలు చేశారు. అదేవిధంగా స్థానికంగా పలు సంఘాలకు చెందిన నాయకులు నారాయణమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



ప్రత్తిపాటి తల్లి నారాయణమ్మ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న మాజీమంత్రి పితాని, మాజీ ఎమ్మెల్సీ ఎఎస్, పారిశ్రామికవేత్తలు

# గ్రామాల్లో స్వచ్ఛతా హి సేవా

**నూజెండ్ల,సెప్టెంబర్18,ప్రభాతవార్త:** మండలంలోని అన్ని గ్రామ పంచాయితీల్లో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం రెండవ రోజు బుధవారం కొనసాగింది. రోడ్లను శుభ్రపరిచి, చెత్తకుప్పలు తొలగించి, దోమల నివారణకు సిబ్బందిచే దోమల మందు పిచికారి చేయింనట్లు ఈవోపిఆర్డి రవికుమార్ తెలిపారు.




వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరు పాటించాలని చెప్పారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి బాలకోటేశ్వరరావు, మండల రిసోర్స్ కో ఆర్డినేటర్ కంచర్ల సుబ్బరామయ్య, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాసోత్సవాలపై అవగాహన సదస్సు

**వినుకొండ,సెప్టెంబర్18,ప్రభాతవార్త:** పట్టణంలోని జాషువా కళా ప్రాంగణం నందు అంగన్‌వాడీ మాసోత్సవాల అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎస్‌సిపిఆర్‌సి బత్తుల పద్మావతి, ప్రాజెక్టు డైరెక్టర్ ఉమారాణి, వినుకొండ ప్రాజెక్టు అనురాధ, మున్సిపల్ కమీషనర్,



ఎంపిడివోలు పాల్గొన్నారు. పౌష్టికాహార స్టాల్స్‌ను పరిశీలించి పౌష్టికాహార ప్రాముఖ్యతను తెలియజేశారు. మాతా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కేంద్రం అమలు చేస్తున్న పోషణ్ అభియాన్ కార్యక్రమంపై నెల రోజుల పాటు ప్రజలకు పౌష్టికాహార ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఎస్‌సిపిఆర్‌సి బత్తుల పద్మావతి తెలియజేశారు.

# కలెక్టర్ అరుణ్‌బాబు ఆధ్వర్యంలో పల్నాడు అభివృద్ధి: మాజీ మునిసిపల్ చైర్మన్

**నరసరావుపేట, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :**

జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా వేగంగా అభివృద్ధి చెందుతుందని మాజీ మున్సిపల్ ఛైర్మన్, ఎస్ఎస్ఎన్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ నాగసరపు సుబ్బరాయగుప్తా అన్నారు. బుధవారం కలెక్టర్ అరుణ్‌బాబును మర్యాదపూర్వకంగా సుబ్బరాయగుప్తా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అరుణ్‌బాబును శాలువా, మెమోంటోతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన పల్నాడు జిల్లాకు యువకుడైన అరుణ్‌బాబు వంటి అధికారులు కలెక్టర్‌గా రావడం సంతోషమన్నారు. పల్నాడు జిల్లాతో ఆయనకు ఎంతో అనుబంధం ఉందన్నారు. గతంలో నరసరావుపేట, గురజాల ఆర్డీవోగా ఆయన సేవలందించారని తెలియజేశారు. జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలతో మంచి సంబంధాలున్న కలెక్టర్ నాయకత్వంలో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి జరుగుతాయని ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ ఛైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్తా తెలియజేశారు.



# సిఎం సహాయనిధికి లక్షరూపాయిల చెక్కు అందజేత

**చిలకలూరిపేట,సెప్టెంబర్18,ప్రభాతవార్త:** పట్టణంలోని షరాబ్ బజార్ కెఆర్ జ్యూవెలరీస్ అధినేత కొలిశెట్టి నాగ రంగనాథ్ విజయవాడ వరదబాదితుల సహాయార్ధం ముఖ్యమంత్రి సహాయనిధికి



లక్షరూపాయిల చెక్కును మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావుకు అందచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు షేక్ కరిముల్లా,మద్దిబోయిన శివ, పఠాన్ సమద్‌ఖాన్,మురకొండ మల్లిబాబు,తూబాటి శ్రీహరి, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజారమేష్‌లు పాల్గొన్నారు.

# హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలం : ఎంఐఎం

**నరసరావుపేట, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :** ఎన్నికలలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేర్చటంలో పూర్తిగా విఫలమైందని ఎంఐఎం జిల్లా అధ్యక్షులు మౌలాలి అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 2024ఎన్నికలలో అలవికాని హామీలు ఇచ్చి అధికారంలోకి రావటం జరిగిం దన్నారు. సూపర్ సిక్స్ అమలు చేయటంలో ఎటువంటి శ్రద్ధ లేదన్నారు. ఉద్యోగులకు మంచి జీతాలు ఇవ్వలేని పరిస్ధితి ఉందన్నారు. వరద బాధితులకు అదు కోవటంలో ప్రభుత్వం సక్రమంగా చర్యలు తీసుకోలేదని విమర్శించారు. వక్ఫ్‌బోర్డు భూములు కాపాడుతామని చెప్పి ఇప్పుడు కేంద్రం తీసుకొచ్చిన వక్ఫ్‌బోర్డు చట్టం సవరణకు మద్దతు ఎవిధంగా ఇస్తారని ప్రశ్నించారు. మార్కెట్‌లోని వంట నూనెలు, నిత్యావసర సరుకులు, కందిపప్పు ధరలు పెరిగినప్పటికీ పట్టించుకోలేదని ఎంఐఎం జిల్లా అధ్యక్షులు మౌలాలి పేర్కొన్నారు.

# జిల్లా స్థాయి యోగా పోటీలలో ఏఎంరెడ్డి ఫార్మసీ కళాశాల విద్యార్థినుల ప్రతిభ

**నరసరావుపేట, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :** జిల్లాస్థాయి యోగా పోటీలలో ఏఎంరెడ్డి స్మారక ఫార్మసీ కళాశాల విద్యార్థినులు బహుమతులు గెలుచుకున్నారు. కళాశాలకు చెందిన విద్యార్థినులు డి.ఉష, దీప్తిలు ఈ పోటీలలో ప్రథమ, ద్వితీయ బహుమతులను సాధించారు. కళాశాల కార్యదర్శి అట్లూరి శాంతి – శ్రీనివాసరెడ్డి బహుమతులు సాధించిన విద్యార్థులను అభినందించారు. మానసిక వికాసం, శారీరక ఆరోగ్యం యోగాసనాలతో సాధ్యమవుతుందన్నారు. కళాశాలలో యోగా శిక్షణకు అవకాశం కల్పించామని కార్యదర్శి అట్లూరి శాంతి – శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ భార్గవభూషణ్‌రావు, డాక్టర్ ఎం.లక్ష్మిసునీత, విద్యార్థినులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులలో నైపుణ్యతకు ఉపాధ్యాయులు కృషిచేయాలి

**యడ్లపాడు, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలలో చదివేది ఎక్కువగా పేద విద్యార్థులని వారు మంచి ఫలితాలు రాబట్టడానికి ఉపాధ్యాయులు కృషిచేయాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎమ్ వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిధిలోని లింగారావుపాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశములను అయన బుధవారం అకస్మికంగా తనిఖీ చేసిన సందర్భంగా ప్రసంగించారు. తదుపరి పాఠశాలలోని పదవ తరగతిని పరిశీలించి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్త చేశారు. అనంతరం పాఠశాల



లో నిర్వహించు మధ్యాహ్న భోజనమును పరిశీలించారు. ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించి విద్యార్థుల ప్రగతిని సమీక్షించారు. అనంతరం పాఠశాలలోని రికార్డులను పరిశీలించారు. పాఠశాల నిర్వహణ, సమన్వయం, పనితీరు పట్ల పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు కార్యక్రమంలో హెచ్‌ఎమ్ కెవి రామిరెడ్డి, ఎయస్ఓ పద్మారావు, ఉపాధ్యాయులు వి.శ్రీనివాసరావు, ప్రభాకర శర్మ, టి శైలజ, పేరెంట్స్ కమిటీ చైర్మన్ షేక్ జాన్ సైదులు, గ్రామ పెద్దలు నంబూరు శివరామకృష్ణయ్య, తోకల సత్యనారాయణ పాల్గొన్నారు.

# అమ్మవారి హుండీ ఆదాయం రూ.12,67,758

**దుర్గి, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :** అడిగొప్పల శ్రీనిదానంపాటి శ్రీలక్ష్మీఅమ్మవారి అమ్మవారి హుండి ఆదాయం రూ.12,67,758లు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి అసిస్టెంట్ కమీషనర్ పి.సైదమ్మభాయి తెలిపారు. 27 రోజులుగా అమ్మవారిని దర్శించుకున్న భక్తులు కానుకల రూపంలో చెల్లించిన హుండీలను బుధవారం లెక్కించగా ఈ ఆదాయం సమకూరిం దన్నారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త యాగంటి వెంకటేశ్వర్లు అధ్యక్షతన కారంపూడి గ్రూప్‌టెంపుల్స్ కార్యనిర్వ హణాధికారి పప్పుల కృష్ణంరాజు పర్యవేక్షణలో ఈ హుండి లెక్కింపులు జరిగాయన్నారు.



# గ్రామాల్లో స్వచ్ఛతాహి సేవ

**కారంపూడి, సెప్టెంబరు 18 ప్రభాతవార్త:** స్వచ్ఛతాహి సేవ 2024 పక్షోత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని ప్రతి గ్రామ పంచాయతీలో సైక్లింగ్, స్వచ్ఛత పరుగు, కాలువల పూడికతీత, చెత్తకుప్పల తొలగింపు వంటి కార్యక్రమాలను చేపట్టారు. చింతపల్లిలో జరిగిన స్వచ్ఛత పరుగులో




ఈఓపీఆర్డీ సత్యప్రసాద్, పంచాయతీ కార్యదర్శి రామరాజు, సచివాలయం సిబ్బంది, ఆయా గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది, గ్రామస్థులు, నాయకులు పాల్గొన్నారు.

## బ్రహ్మనాయుడు పాఠశాలలో ఆటల పోటీలకు ఎంపికలు

**కారంపూడి, సెప్టెంబరు 18 ప్రభాతవార్త:** కారంపూడి మండలంలోని ప్రభుత్వ, ప్రభుత్వ అనుబంధ, ప్రైవేటు పాఠశాలల్లోని విద్యార్థులకు మండల స్థాయి ఆటల పోటీలకు ఎంపికలు ఈ నెల 20న నిర్వహించనున్నట్లు మండల స్పోర్ట్స్ కో ఆర్డినేటర్, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘ ప్రధాన కార్యదర్శి బి.ఐ.స్వర్ణరాజు తెలిపారు. అండర్ 14, 17 విభాగంలోని బాలబాలికలకు ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్ 19వ తేదీన ఎంపికలు జరుగుతాయన్నారు. అలాగే 20వ తేదీన అథ్లెటిక్స్, చెస్, యోగా ఎంపికలు నిర్వహించనున్నట్లు స్వర్ణరాజు తెలిపారు. మండలంలోని ఆయా పాఠశాలల విద్యార్థులు అండర్-14 విభాగానికి 01.01.2011, అండర్ -17 విభాగానికి 01.01.2008 తరువాత పుట్టినవారై ఉండాలి. సెలక్షన్స్‌కు వచ్చేవారు పాఠశాల ప్రధానోపాధ్యాయులచే పుట్టినతేదీ ధ్రువపత్రంతో 19వ తేదీ ఉదయం 9 గంటలకు హాజరు కావాలని తెలిపారు.

# ఎయంజి పాఠశాలలో జిల్లాస్థాయి జూడో పోటీలను ప్రారంభించిన తహశీల్దార్

**చిలకలూరిపేట,సెప్టెంబర్18,ప్రభాతవార్త:** క్రీడలు నాయకత్వాన్ని పెంపొందిస్తాయని స్థానిక తహసిల్దార్ షేక్ మహ్మద్ హుసేన్ తెలిపారు. స్వచ్ఛంద సేవాసంస్థ ఎయంజికి చెందిన ఉన్నత పాఠశాలలో ఉమ్మడి గుంటూరు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి జూడోపోటీలు బుధవారం జరిగాయి. ఈ పోటీలను తహసిల్దార్ మహ్మద్ హుస్సేన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై చిన్ననాటినుంచే ఆసక్తి పెంచుకోవాలని అన్నారు. క్రీడలు శరీర ధారుఢ్యాన్ని, మానసిక ఉల్లాసాన్ని కలుగచేస్తాయని వివరించారు. ఎయంజి డైరక్టర్ డాక్టర్ అరుణ్‌కుమార్ కె మహంతి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు వ్యక్తిత్వాన్ని, నైపుణ్యతను పెంపొందించుకోవాలని అన్నారు. జూడో, మార్షల్ ఆర్ట్స్‌లాంటి క్రీడలలో



పాల్గొనే విద్యార్థులకు క్రమశిక్షణ చాలా ముఖ్యమని సూచించారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి కరిముల్లా మాట్లాడుతూ క్రీడలలో ప్రతిభ చూపిన క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాలలో రెండుశాతం రిజర్వేషన్ కల్పిస్తున్నారన్నారు. ఈ పోటీలలో గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాలకు చెందిన 130మంది క్రీడాకారులు పాల్గొన్నారు. అండర్14, 17బాలబాలికల విభాగంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నూతక్కి రవి, ప్రిన్సిపల్ కృపాదానం, షేక్ ఖాసీంబుడే, శివరామకృష్ణ, దుర్గ, పిడి ఇమ్మానియేల్ రాజ్, శ్రీనివాసరావు, సాయిరాం, సతీష్, సుబ్బారావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో పలుచోట్ల పారిశుద్ధ్య పనులను పరిశీలించిన మునిసిపల్ చైర్మన్

**చిలకలూరిపేట,సెప్టెంబర్18,ప్రభాతవార్త:** పట్టణంలో పలుచోట్ల శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు పారిశుధ్య పనులను మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని బుధవారం పరిశీలించారు. కళామందిర్ సెంటర్, మార్కెట్ సెంటర్, గంటలమ్మచెట్టు ప్రాంతాలలో పేరుకుపోయిన చెత్తా, చెదారాలను వెంటనే తీసివేయించాలని పారిశుధ్య అధికారులను ఆదేశించారు. పట్టణంలోని ప్రజలకు ఎటువంటి పారిశుధ్యపనులు ఇబ్బందిలేకుండా తగుచర్యలు తీసుకోవాలని చైర్మన్ కోరారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య అధికారి రమణరావు, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.



# కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో మెగా జాబ్‌మేళా

నరసరావుపేట, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త : కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో మెగా జాబ్‌మేళాను ఏపి స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ జెన్‌ప్యాక్ట్ సంస్థ సంయుక్తంగా నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా పి.డి.బాలునాయక్, సంజీవరావు హాజరయ్యారు. కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు, డైరెక్టర్ నాసరయ్య జాబ్‌మేళాను పర్యవేక్షించారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు ఇటువంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. చదువుకున్న యువతకు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. నిరుద్యోగ యువతలో నైపుణ్యాలను పెంపొందించేందుకు అనేక చర్యలను ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. జాబ్‌మేళాకు 280 మంది నిరుద్యోగులు హాజరు కావడం సంతోషమన్నారు. నైపుణ్యాలను మెరుగుపరచుకుంటేనే భవిష్యత్తు ఉంటుందని తెలియజేశారు. అభ్యర్థులకు వ్రాతపరీక్ష, ఇంటర్వ్యూలను నిర్వహించారు.




# ఎస్‌కెఆర్‌బిఆర్ ఏసిఏ క్రికెట్ గ్రౌండ్‌లో సౌత్‌జోన్ - సెంట్రల్‌జోన్ పోటీలు

**నరసరావుపేట, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :** పట్టణంలోని ఏసిఏ ఎస్‌కెఆర్‌బిఆర్ క్రికెట్ గ్రౌండ్‌లో బుధవారం సౌత్‌జోన్ – సెంట్రల్ జోన్ క్రికెట్ పోటీలు జరిగాయి. సౌత్‌జోన్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. ఆ జట్టు పది వికెట్ల నష్టానికి 481 పరుగులను మొదటి ఇన్నింగ్స్‌లో సాధించింది. శశాంక్ 154 పరుగులు చేశారు. నిఖిలేష్ 116 పరుగులు చేశారు. సెంట్రల్ జోన్ జట్టులోని నవీన్ మూడు వికెట్లను సాధించారు. అనంతరం సెంట్రల్ జోన్ బ్యాటింగ్‌ను ప్రారంభించి ఎనిమిది వికెట్ల నష్టానికి 186 పరుగులు చేశారు. గ్రౌండ్ ఇన్‌ఛార్జి సీతాపతిరావు పోటీలను పర్యవేక్షించారు.

# ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ విద్యార్థినికి ఆర్థిక సహాయం

**చిలకలూరిపేట,సెప్టెంబర్18,ప్రభాతవార్త:** చిలకలూరిపేట ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థిని భవ్యకు బుధవారం రూ5వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. క్లబ్ మాజీ అధ్యక్షురాలు గోరంట్ల పద్మజ ఆర్థిక సహాయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షురాలు గట్టు సరోజని, కార్యదర్శి నార్నె జయలక్ష్మి, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



# వరద బాధితులకు దుప్పట్ల పంపిణీ

**కొల్లూరు, సెప్టెంబర్ 18 (ప్రభాతవార్త) :** మండల పరిధిలోని వరద ముంపుకు గురైన చిలుమూరు లంక గ్రామలో బుధవారం రాష్ట్ర తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి జాస్తి సరళ ఆధ్వర్యంలో షుమారు 300మందికి దుప్పట్లను గ్రామస్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ, చిలుమూరు గ్రామ సర్పంచ్ కోట నరేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాలను స్వచ్ఛతా గ్రామాలుగా తీర్చిదిద్దాలి:ఎంపిపి

**అమృతలూరు, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:** ప్రజాప్రతినిధులు, అధికారులు, సమన్వయంతో పనిచేసి, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇచ్చి గ్రామాలను స్వచ్ఛతా గ్రామాలుగా తీర్చిదిద్దాలని ఎంపిపి రాపర్ల నరేంద్రకుమార్ పిలుపునిచ్చారు. ఈ నెల 17వ తేది నుండి అక్టోబర్ 2వ




తేది వరకు జరిగే స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వల్లన చేసి స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని ఎంపిపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, విద్యార్థులు, కార్యాలయం సిబ్బంది మానవహారంగా ఏర్పాడగా వారి చేత డేటా ఎంట్రీ ఆపరేటర్ వీరేంద్ర స్వచ్ఛతా హీ సేవా ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వీరందరు గ్రామంలో ర్యాలీ నిర్వహించి స్వచ్ఛతా హీ సేవాపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జీ డిఎల్‌పిఓ,ఇఓపిఆర్‌డి నరసింహారావు, ఎఓ కె.వాణి, తదితరులు పాల్గొన్నారు.

# తెదేపా పాలనలో కౌలురైతులకు న్యాయం

**అమృతలూరు, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:** టిడిపి ప్రభుత్వ హయాంలోనే రైతులకు, కౌలు రైతులకు న్యాయం జరిగిందని బాపట్ల జిల్లా టిడిపి ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి పాములపాటి వెంకట సుబ్బారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో కౌలు రైతులు కౌలురైతు గుర్తింపు కార్డులు పొందాలంటే భూ యజమాని సంతకం అవసరమని చెప్పడంతో చాలా మంది కౌలు రైతులు గుర్తింపు కార్డులు పొందలేకపోయారని తెలిపారు. 2014-19 టిడిపి ప్రభుత్వంలో కౌలురైతులందరూ గుర్తింపు కార్డులు పొందారని, ఇప్పుడు కెబినెట్‌లో కౌలురైతు కార్డుల నమూనా మారుస్తూ నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని తెలిపారు.



# వ్యవసాయ పొలాలను పరిశీలించిన డిపిఎం అమలకుమారి

**పెదకూరపాడు, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :** మండలంలోని పెదకూరపాడులో ఆగస్టు 30,31, 1 తేదీలలో కురిసిన వర్షాలకు మునిగిన పత్తి పంట పొలాలను,వ్యవసాయ క్షేత్రాలను బుధవారం జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ మేనేజర్ అమలకుమారి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె ప్రకృతి వ్యవసాయం రైతు సర్వేపల్లి అమూల్య



ప్రత్తి పంట పరిశీలన చేశారు. అలాగే పక్కనే ఉన్న రసాయన పద్ధతుల లో పత్తి పంట పండిస్తున్న శంకర్ పంటపొలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ వ్యవసాయ పంటలో పక్కవేర్లు 14 ఉన్నాయి, రసాయన పంటలో పక్కవేర్లు 7 మాత్రమే ఉన్నాయి. ప్రకృతి వ్యవసాయ పంటలో బ్రిక్స్ వాల్యూ 12 శాతం రసాయన పంటలో 8 శాతం మాత్రమే ఉంది. ఆకులు నష్టం 10, వ్యవసాయంలో ఆకుల నష్టం 8 ఉంది. ప్రకృతి వ్యవసాయ పత్తి పంటలో నేలలో నీరు ఇనికే శక్తి, మొక్కలో వ్యాధి నిరోధక శక్తి, పురుగు తెగుళ్ళ బెడద భూమిలో వానపాముల పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో 3 సంవత్సరాలు పైబడి ప్రకృతి వ్యవసాయం చేస్తూ తొలకరి వర్షాలకు ముందు 30 రకాల విత్తనాలు చల్లిన క్షేత్రాలలో భూమిలో నీటిని నిలుపుకునే శక్తి ఎక్కువగా ఉందని అంతేగాక మొక్కలలో వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉండటంతో పాటు పురుగు, తెగుళ్ల తక్కువగా ఉన్నది అని తెలియజేశారు. కావున రైతు సోదరులు రైతు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు ఆచరించడం ద్వారా ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన సమయంలో కూడా ఆ వైపరీత్యాలు తట్టుకునే శక్తి కొంతమేర ఎక్కువగా ఉంటుందని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సాధికార సంస్థ కమ్యూనికేషన్ తిమ్మటిక్ లిడ్ ప్రవీణ్‌కుమార్, సినిమా ఆటోగ్రాఫర్ శివ రామకృష్ణ, వీడియో ఎడిటర్ విజయ్‌కుమార్, మాస్టర్ ట్రైనర్ మధుబాబు, రైతులు అమూల్య, శంకర్, జ్యోత్స్న, ఉదయలక్ష్మి, మహబూబి పాల్గొన్నారు.

## పట్టణంలో స్వచ్ఛత హి సేవపై కళాజాత బృందంచే అవగాహన

చిలకలూరిపేట,సెప్టెంబర్18,ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి వారి ఆధ్వర్యంలో గుంటూరుశాఖ ఆదేశానుసారంగా స్వచ్ఛత హి సేవ అవగాహన కార్యక్రమంలో బాగంగా ఈనెల 17వ తేదినుంచి అక్టోబర్2వ తేదివరకు అన్ని పట్టణాలలో కళాజాత బృందం ప్రజలకు అవగాహన కల్పిస్తుంది. దీనిలో బాగంగా కళాజాత బృందం కళాకారులు పట్టణంలోని గాంధిపార్క్, గడియారస్థంభం సెంటర్, కళామందిర్ సెంటర్ ప్రాంతాలలో బుధవారం పరిసరాల పరిశుభ్రత, పారిశుధ్యం, తడిచెత్త, పొడిచెత్త వినియోగం, ప్లాస్టిక్ కవర్ల నిషేదం, స్వచ్ఛభారత్‌లోని విషయాలు, మొక్కల పెంపకం, శబ్దకాలుష్యం, వాయుకాలుష్యం అనే అంశాలపై వీధి నాటికను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కళాజాత బృందం యం శ్రీశైలం, శివలు పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు.

MN 7 PAGE-GNT :MN 7 PAGE-GNT 01/01/01 7:45 AM Page 1



## డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవలలో డబ్బులు వసూలు చేస్తే కఠినచర్యలు : కలెక్టర్

**నరసరావుపేట, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :** డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవలలో డబ్బులు వసూలు చేస్తే అటువంటి ప్రైవేట్ ఆసుపత్రులపై కఠినచర్యలు తీసుకుంటామని కలెక్టర్ పి.అరుణ్‌బాబు హెచ్చరించారు. జిల్లా క్రమశిక్షణ సంఘం సమావేశంలో బుధవారం ఆయన పాల్గొని ఎన్టీఆర్ వైద్యసేవల సమీక్ష నిర్వహించారు. కొన్ని ఆసుపత్రులలో రోగ నిర్ధారణ కొరకు డబ్బులు వసూలు చేస్తున్నారని, ఎన్టీఆర్ వైద్యసేవల లబ్ధిదారుల విషయంలో ఇటువంటివి జరిగితే ఆసుపత్రి యాజమాన్యంపై జరిమానా విధిస్తామన్నారు. ఏ ఒక్క రోగి ఈ పథకంలో ఇబ్బంది పడినా సహించేది లేదన్నారు. రోగ నిర్ధారణ కోసం రుసుం వసూలు చేసిన యాజమాన్యానికి నోటీసులు ఇవ్వాలన్నారు. అదే విధంగా లింగ




కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు

నిర్ధారణకు పాల్పడినా కఠినచర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని స్కానింగ్ సెంటర్‌లలో తనిఖీలు నిర్వహించాలని ఆదేశాలిచ్చారు. 164 ప్రైవేట్, ప్రభుత్వ ఆసుపత్రులు జిల్లాలో లింగ నిర్ధారణ చట్టం పరిధి కింద అనుమతులు ఇవ్వడం జరిగిందని కలెక్టర్ అరుణ్‌బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ బి.రవి, నోడల్ ఆఫీసర్ గీతాంజలి, డాక్టర్ శోభారాణి, డాక్టర్ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధి రాజకీయాలకు అతీతంగా జరుగుతుంది : ఎమ్మెల్యే అరవింద్‌బాబు

**నరసరావుపేట, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :** నరసరావుపేట నియోజకవర్గ అభివృద్ధి రాజకీయాలకు అతీతంగా జరుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు హాజరై సభ్యులను ఉద్దేశించి మాట్లాడారు. జిల్లాలోని నరసరావుపేటను అన్ని రంగాలలో మొదటిస్థానంలో నిలిపేందుకు ఎమ్మెల్యేగా తనవంతు కృషి చేస్తానన్నారు. నియోజకవర్గ అభివృద్ధి పనులలో ప్రతిపక్ష పార్టీ ప్రజా ప్రతినిధులు తమవంతు సహకారం అందించాలన్నారు. గత ఐదేళ్ళ కాలంలో నియోజకవర్గం అన్ని రంగాలలో




వెనుకబడిందన్నారు. ప్రతి పథకంలోనూ అవినీతి జరిగిందన్నారు. రాష్ట్రంలో పాలన మొత్తం సక్రమంగా జరగలేదని, దోపిడి మాత్రమే జరిగిందని విమర్శించారు. నియోజకవర్గంలో దౌర్జన్యాలను ప్రోత్సహించారన్నారు. అయితే సిఎం చంద్రబాబునాయుడు నాయకత్వంలోని నూతన ప్రభుత్వం అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తుందన్నారు. కుల, మత, పార్టీలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. అన్ని వర్గాల ప్రజలకు మేలు చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రతినిధుల తీర్మానాలు ఉండాలన్నారు. ఎన్నికలు జరిగినప్పుడు మాత్రమే రాజకీయ పార్టీల గురించి ఆలోచించాలన్నారు. మంచి చేసే విషయంలో అందరిని కలుపుకొని ముందుకు వెళ్తామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## ఐగ్రో పాఠశాలలో సిబిఎస్‌ఇ సిలబస్‌పై శిక్షణ

నరసరావుపేట, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త : ఐగ్రో అంతర్జాతీయ పాఠశాలలో బుధవారం సిబిఎస్‌ఇ సిలబస్‌పై ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. రీసోర్స్ పర్సన్‌గా మదన్‌కుమార్, ఎల్.వి.రమాదేవి వ్యవహరించారు. పాఠశాల ఛైర్మన్ పల్లబోతుల వెంకట్ కార్యక్రమంలో పాల్గొని



మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సిబిఎస్‌ఇ సిలబస్ అమలుకు సంబంధించి శిక్షణ జరిగిందన్నారు. తమ పాఠశాలలోనూ సెంట్రల్ సిలబస్‌ను బోధిస్తున్నామన్నారు. నూతనంగా వచ్చిన టెక్నాలజీని ఉపయోగించుకుంటూ విద్యార్థులకు పాఠాలు బోధించాలని ఛైర్మన్ పల్లబోతుల వెంకట్ తెలిపారు. పాఠశాల వైస్ ఛైర్మన్ పల్లబోతుల మురళీబాబు మాట్లాడుతూ ఉపాధ్యాయులు తమ ప్రతిభా పాఠవాలతో అత్యంత సులభమైన రీతిలో విద్యాబోధన చేయాలన్నారు. ఇటువంటి శిక్షణా శిబిరాలలో పాల్గొనడం ద్వారా ఉపాధ్యాయుల బోధనలో నాణ్యత మరింత పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డి.వి.శేషసాయి, వైస్ ప్రిన్సిపాల్ చంద్రబాబు, సాయిబాబు, విశ్వనాధ్, ఎస్.కె.జిలానీమాలిక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్స్ అధ్యాపకురాలికి పీహెచ్‌డీ

**పొన్నూరు, సెప్టెంబరు 18,ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అండ్ కంప్యూటర్ అప్లికేషన్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ కేతేపల్లి గాయత్రికి తమ యూనివర్సిటీ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో పీహెచ్‌డీ పట్టా అందజేసిందని విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్, కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ మంగళవారం



తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ యాన్ ఎంపిరికల్ స్టడీ ఆన్ డీప్ లెర్నింగ్ బేస్డ్ ఎన్‌సెంబుల్ క్లాసిఫైర్స్ ఫర్ నెట్‌వర్క్ అనోమలీ డెటెక్షన్ అనే అంశంపై పరిశోధన చేసిందని తెలిపారు. ఈమెకు విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అండ్ కంప్యూటర్ అప్లికేషన్స్ విభాగంలోని మాజీ ప్రొఫెసర్ బి.ప్రేమామయుడు గైడ్‌గా వ్యవహరించారు. పీహెచ్‌డి పొందిన గాయత్రిని విజ్ఞాన్స్ అధ్యాపకులు, డీన్లు, అధిపతులు, సిబ్బంది అభినందించారు.

## మోడీ ప్రభుత్వంలో ప్రజలపై మోయలేని భారాలు : మునగోటి శ్రీనివాసరావు

**పెదకూరపాడు, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :** వంట నూనెలపై 20 నుండి 32.5 శాతం వరకు దిగుమతి సుంకం విధించి మోడీ ప్రభుత్వం వంట నూనెలను మంట నూనెలుగా మార్చి పేద, మధ్య తరగతి ప్రజల మీద మోయలేని భారం మోపిందని పెదకూరపాడు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు విమర్శించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలో పెద్ద మొత్తంలో దిగుమతి సుంకం విధించిన తొలి ప్రభుత్వంగా మోడీ ప్రభుత్వం నూతన రికార్డు సృష్టించిందన్నారు. సామాన్య, మధ్యతరగతి ప్రజల ఆహార పదార్థాలు అల్పాహారాలు కొని తినే పరిస్థితి లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దిగుమతి సుంకం పెంపు వల్ల స్వీట్ షాపులు, హోటల్స్, తోపుడు బండ్లపై విక్రయించడం ద్వారా చిరు వ్యాపారాలతో జీవనం సాగించే వారి ఆదాయానికి గండి పడుతుందని తద్వారా అనేక మంది ఉపాధి అవకాశం కోల్పోతున్నారని అన్నారు. ప్రతి రోజు 30 లక్షల లీటర్ల వంట నూనెలు ఉపయోగించుకుంటున్న ఆంధ్ర రాష్ట్ర ప్రజల మీద కేంద్ర ప్రభుత్వం విధించిన దిగుమతి సుంకం భారం పెద్ద ఎత్తున పడుతుందని శ్రీనివాసరావు ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆదాయాన్ని పెంచుకోవడమే ముఖ్యమని భావించిందే తప్ప పేద, మధ్యతరగతి ప్రజల పొట్ట నింపుకోవటానికి అవసరమైన ఆహార పదార్థాలు ఆకాశాన్నంటే విధంగా చేస్తున్నామనే విషయం విస్మరించారని శ్రీనివాసరావు విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే పెంచిన దిగుమతి సుంకాన్ని తగ్గించాలని కష్టాల కడలి ఈదుతున్న ప్రజలపై పెనుభారాలు మోపి నిర్ణయాలు ఉపసంహరించుకోవాలని మునగోటి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.

### యల్లమంద గ్రామ రైతు సేవా కేంద్రం పరిశీలన

**నరసరావుపేట, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :** మండలంలోని యల్లమంద గ్రామ రైతు సేవా కేంద్రాన్ని బుధవారం జిల్లా వ్యవసాయ అధికారి మురళీ పరిశీలించారు. వారి వెంట ఏడిఏ మస్తానమ్మ, వ్యవసాయ అధికారులు ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఈక్రాఫ్ బుకింగ్ చేసుకోవాలన్నారు. చేసుకున్న వెంటనే గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా తగిన సమాచారాన్ని తీసుకోవాలన్నారు. నెలాఖరు వరకు రివైజ్డ్ షెడ్యూల్ ఇవ్వడం జరిగిందన్నారు. రైతులు ఈకెవైసి క్రాఫ్ బుకింగ్ చేసుకోవడం వలన ఎన్నో ప్రయోజనాలు ఉంటాయన్నారు. గ్రామాలలో ఎవరైనా రైతులు మిగిలి ఉంటే రైతు సేవా కేంద్రాలలోకి వెళ్ళి వ్యవసాయ సహాయకులను కలిసి ఈక్రాఫ్ బుకింగ్ పూర్తి చేసుకోవాలని ఈ సందర్భంగా జిల్లా అధికారి మురళి కోరారు.

## నిషేధిత భూముల జాబిత సర్వేనెంబర్‌లపై నివేదిక అందజేయాలి: కలెక్టర్ వెంకట మురళీ

**బాపట్ల,సెప్టెంబర్18,ప్రభాతవార్త:** నిషేధిత భూముల జాబిత 22-ఏ భూముల వివరాలపై జిల్లాలోని రెవిన్యూ అధికారులంతా నివేదిక అందజేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అన్నారు.బుధవారం స్థానిక జిల్లా కార్యలయంలో రెవిన్యూ అధికారుల సమావేశంలో మాట్లాడుతూ నిషేధిత భూముల పై సమగ్రంగా నివేధికను రూపొందించి ఈనెల 21వ తేదిలోగ కలెక్టర్ కార్యాలయంలో అందజేయాలన్నారు.నిషేధిత భూముల జాబిత తయారుచేసేటప్పుడు ప్రతి రెవిన్యూ అధికారి బాధ్యతతో పనిచేయాలన్నారు.విధి నిర్వహణలో ఎటువంటి పొరపాట్లు లేకుండ వివరాలు సమగ్రంగ ఉండేలా నివేధికను సిద్ధంచేయాలని సూచించారు.మండల,గ్రామస్థాయిలో కమిటీలను



రెవిన్యూ అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

ఏర్పాటు చేసి సర్వేయర్ల సూచనలతో భూముల జాబిత సిద్ధం చేయాల న్నారు.ఆర్డివో,తాహాశీల్దార్,సబ్ రిజిస్ట్రార్,మండల సర్వేయర్,గ్రామ విఆర్వోలతో కమీటలను ఏర్పాటు చేసి భూముల క్రయ విక్రయాలు సక్రమంగా ఉన్నాయ లేదా చట్టం ఉల్లంగన జరిగిందా అనే అంశాలను స్పష్టంగా పొందుపర్చాలన్నారు.డికే పట్టాల భూములు,అసైన్‌మెంట్ భూములకు సంబంధించిన వివరాలు క్షుణంగా పునఃపరిశీలన చేయాలని తెలిపారు.అసైండ్ భూములలో గత 20ఏళ్ళుగా ఉన్న వ్యక్తులు మాత్రమే ఆ భూమిని అనుభవిస్తుంటే వారి పేరుపై రిజిస్ట్రేషన్ ప్రక్రియను తాహాశీల్దార్‌లంతా పరిశీలించి నివేదికను సమర్పించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి సత్తిబాబు,ఆర్డివోలు,వివిధ మండలాల తాహాశీల్దార్‌లు పాల్గొన్నారు.

## 20వ తేదిన వరద బాధితులకు నష్టపరిహారం పంపిణి

**బాపట్ల,సెప్టెంబర్18,ప్రభాతవార్త:** భారీ వర్షాలు వరద విపత్తుతో నష్టపోయిన కుటుంబాలకు ఈనెల 20వతేదిన నష్టపరిహారం పంపిణీకి జిల్లా,మండల స్థాయి అధికారులు సిద్ధంగా ఉండాలని ఏపి విపత్తు నిర్వహణ,రెవిన్యూ శాఖ,రాష్ట్ర ప్రత్యేక ముఖ్య కార్యదర్శి పి సిసోడియా అన్నారు.వరదలు,భారీ వర్షాలతో నష్టపోయిన కుటుంబాలకు నష్టపరిహారం అందేజేసేందుకు రాష్ట్ర స్థాయి అధికారులు బుధవారం టెలికాన్ఫిరెన్స్‌ను జిల్లా అధికారులతో నిర్వహించారు.ఈ సందర్భంగా




వారు మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో జరిగిన నష్టంపై జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి నుండి సమగ్ర వివరాలు అడిగి తెలుసుకున్నారు.నష్టం అంచనాలపై ప్రభుత్వానికి నివేదికను పంపాలని ఆదేశాలు ఇచ్చారు.వ్యవసాయ,ఉద్యానవన పంటలు,మత్స్యకార,చేనేత తదితర వర్గాల వారికి జరిగిన నష్టంపై తుది నివేదిక సమగ్రంగా అందజేయాలని తెలిపారు.జిల్లాలో 7,970గృహాలు జలదిగ్బంధంలో చిక్కుకొని దెబ్బతిన్నాయని 24గ్రామాలు నీటమునిగి రహదారులు పూర్తిగా దెబ్బతిన్నాయని 438గెదెల షెడ్లు దెబ్బతిన్నాయని 24గెదెలు,34గొర్రెలు,351కోళ్ళు మృత్యవాత పడ్డాయని జిల్లా కలెక్టర్ రాష్ట్ర స్థాయి అధికారులకు టెలికాన్ఫిరెన్స్‌లో తెలియజేశారు.వరదకు నష్టపోయిన కుటుంబాలకు బ్యాంకు ఖాతాలు లేకపోతే బాధితులకు నేరుగా నష్టపరిహారం అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జె వెంకట మురళి రాష్ట్ర స్థాయి అధికారులను కోరారు.కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ప్రకార్ జైన్,జిల్లా రెవిన్యూ అధికారి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## 100రోజుల లక్ష్యాన్ని సాధించే దిశగ అధికారులు కృషి చేయాలి

**బాపట్ల,సెప్టెంబర్18,ప్రభాతవార్త:** అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమలలో 100రోజుల లక్ష్యాన్ని సాధించే దిశగా జిల్లా ,మండల స్థాయి అధికారులు కృషి చేయాలని కలెక్టర్ జె వెంకట మురళి అన్నారు.బుధవారం జిల్లా స్థాయి అధికారులతో కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడిన రోజు నుండి 100రోజులు లక్ష్యాలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని ఆ దిశగా అధికారులంతా ఆలోచించి అడుగులు ముందుకు వెయాలని అన్నారు.



గ్రామ,మండల స్థాయి అధికారులంతా చిత్తశుద్ధితో ప్రజా సమస్యలపై స్పందించాలన్నారు.విధి నిర్వహణలో బాధ్యతా రహితంగా ప్రవర్తించిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మహిళలలో రక్తహీనత,పోషకాహార లోపం నివారణపై వైద్యాదికారులు దృష్టి సారించాలన్నారు.10కిలోమీటర్లల సిసి రోడ్లు నిర్మాణం లక్ష్యంగా పంచాయితీ ఇంజినీరింగ్ అధికారులు ముందుకు సాగాలని తెలిపారు.అక్టోబర్ 2వ తేది నాటికి అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల లక్ష్యాన్ని సాధించే దిశగ ప్రతి అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు.రైతు బజార్‌లు పునఃప్రారంభించడానికి మార్కెటింగ్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.వ్యాపార సంస్థల వద్ద ప్రజలు నిలిచి ఉండేందుకు షేడ్‌లు ఏర్పాటు చేయాలన్నారు.ప్రజా సమస్యలపై అధికారులు స్పందించి ప్రజా సేవకు ముందు ఉండాలని అన్నారు.కార్యక్రమంలో జెసి ప్రకార్ జైన్,రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు,వివిధ జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## నీట్‌లో 608 మార్కులు సాధించిన షేక్ ఇర్ఫాన్

నరసరావుపేట, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త : ప్రతిష్టాత్మకమైన నీట్ పరీక్షలలో పట్టణానికి చెందిన షేక్ ఇర్ఫాన్ అనే విద్యార్థి 608మార్కులతో రికార్డు సాధించారు. బుధవారం స్థానిక శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఇర్ఫాన్‌ను టిడిపి కార్యాలయంలో ఘనంగా సత్కారించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇర్ఫాన్ దేశంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే నీట్ పరీక్షలలో 608మార్కులు సాధించి గుంటూరు మెడికల్ కళాశాలలో ఫ్రీ సీటు సాధించటం సంతోషమన్నారు. వెంగళరెడ్డి కాలనీకి చెందిన హాజీ



కరిముల్లా, షేక్ ఖాసింల కుటుంబానికి చెందిన ఇర్ఫాన్ భవిష్యత్‌లో మంచి డాక్టర్‌గా ఎదగాలని ఎమ్మెల్యే డాక్టర అరవిందబాబు అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు షేక్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## కాలువల్లో చెత్తాచెదారాలను పడవేయకండి

### -మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు

**పొన్నూరు, సెప్టెంబరు 18,ప్రభాతవార్త:** పట్టణ ప్రజలు కాలువల్లో చెత్తా చెదారాన్ని, ఇళ్ళల్లోని వ్యర్థాలను పడవేయవద్దని మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు కోరారు. స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా నిడుబ్రోలు 14వ వార్డులో కాలువల్లో సిల్ట్‌ను తొలగించారు. కాలువల్లో ఎప్పటి నుంచో పేరుకుపోయిన చెత్తాచెదారాలను తొలగించారు. స్వచ్ఛభారత్ మిషన్ కార్యక్రమంలో భాగంగా జరిగే ఈ కార్యక్రమాన్ని నూరుశాతం విజయవంతం అయ్యేవిధంగా ప్రజలు, సిబ్బంది కృషి చేయాలన్నారు. కాలువల వెంట పిచ్చిమొక్కలను, ముళ్ళపొదలను తొలగించారు. బిఎస్‌ఎన్‌ఎల్




కార్యాలయం వద్ద వున్న ప్రధాన డ్రెయిన్‌లో కూడా పూడికను తీశారు. ప్రజలు ఇంట్లోని వ్యర్థాలను తడి, పొడి చెత్తగా వేర్వేరుగా మునిసిపల్ పారిశుద్ధ్య కార్మికులకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నిడుబ్రోలు అధ్యక్షుడు జాగర్లమూడి సుధీర్, మాజీ కౌన్సిలర్ ఎద్దు సోంబాబు తదితరులున్నారు.

## ఆకు కూరలతోనే సంపూర్ణమైన ఆరోగ్యం

### -ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శ్యామల

**పొన్నూరు, సెప్టెంబరు 18,ప్రభాతవార్త:** ఆకు కూరలు, చిరుధాన్యాలను స్వీకరించడం ద్వారా సంపూర్ణమైన ఆరోగ్యాన్ని పొందవచ్చని ఐసిడిఎస్ సెక్టార్ సూపర్‌వైజర్ శ్యామల అన్నారు. నిడుబ్రోలు హరిజనవాడ అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం పౌష్టికాహార మాసోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా శ్యామల మాట్లాడుతూ రక్తహీనత నివారించడానికి చిరు ధాన్యాలను, పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా స్వీకరించాలన్నారు. తక్కువ ఖర్చులో వచ్చే



ఆకుకూరలు, చిరుధాన్యాలలో ఎక్కువ పోషక పదార్థాలు ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా చిరు ధాన్యాలు, ఆకుకూరలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు చిన్నారులు, తల్లులు, గర్భిణీస్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవటం కూడ దేశ సేవలో భాగమే

**కర్లపాలెం,సెప్టెంబర్18,ప్రభాతవార్త:** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవటం కూడ దేశ సేవలో భాగమేనని నల్లమోతువారిపాలెం సెగ్మెంట్ ఎంపిటిసి సభ్యులు మరియు బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు అన్నారు.బుధవారం కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం గ్రామంలో స్వచ్ఛతా హి కార్యక్రమంలో భాగంగా అవగాహన ర్యాలీ




నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం శుభ్రంగా ఉంటూ మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ స్వచ్ఛ భారత్‌లో పాల్గొనటం కూడా దేశ సేవలో భాగమేనని అన్నారు.కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ అనుషా మరియు ఎఎన్ఎం రత్నమాలలు పంచాయితీలోని గ్రీన్ అంబాసిడర్‌లకు హెల్త్ క్యాంప్ నిర్వహించారు.అనంతరం ఇన్చార్జీ ఎంపిడివో ఎలిషా బాబు మరియు ఎంపిటిసి తాండ్ర సాంబశివరావులు గ్రామంలోని గ్రీన్ అంబాసిడర్‌లకు హెల్త్ కిట్‌లను అందజేశారు.కార్యక్రమంఠ సెక్రటరీ పి వెంకటేశ్వరరావు,ఎన్ఆర్‌జి ఎస్ఏపి ఒ మహేష్,టిడిపి ఇన్చార్జ్ మునిపల్లె చిన్న,మాడా శ్రీనివాసరావు,గరిగంటి శ్రీనివాసరావు,మాజీ సర్పంచ్ నర్రావుల శ్రీనివాసరావు,సచివాలయం సిబ్బంది,ఆశా వర్కర్లు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

**కర్లపాలెం,సెప్టెంబర్18,ప్రభాతవార్త:** కర్లపాలెం మండలం,గణపవరం రోడ్డులోని సత్యసాయిబాబా మందిరంలోని పిట్టలవానిపాలెం మండలం ఖాజీపాలెం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో ప్రముఖ సమాజ సేవకులు ఆలపాటి రమణారావు సహకారంతో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో డాక్టర్ ప్రమీల పాల్గొని 120మందికి ఉచిత వైద్య పరీక్షలు



నిర్వహించి మందులు అందజేసినట్లు ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో నూర్జహన్,ఆలపాటి రమణారావు,జిడుగు వెంకటేశ్వర్లు,సోమరౌతు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## హైదరాబాద్‌లో వినాయకుని లడ్డు దక్కించుకున్న కర్లపాలెం వాసి

**కర్లపాలెం,సెప్టెంబర్18,ప్రభాతవార్త:** కర్లపాలెం పంచాయితీ ఎంవిరాజుపాలెం గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ దొంతిబోయిన సీతారామిరెడ్డి మేనల్లుడు ఆట్ల మురళి కిషోర్ రెడ్డి హైదరాబాద్‌లోని హైటెక్ సిటి వద్ద అంజయ్య నగర్‌లోని వినాయక ఉత్సవ కమిటీ వారు ఏర్పాటు చేసిన వినాయక లుడ్డుని రూ.2లక్షల 60వేలకు వేలంపాటలో బుధవారం దక్కించుకున్నాడు.ఉత్సవ కమిటీ సభ్యులు మురళి కిషోర్ రెడ్డికి స్వామి వారి శేష వస్త్రాన్ని బహుకరించి లడ్డు అందజేశారు



## షాదీఖానా అభివృద్ధి బాధ్యతగా తీసుకున్నాం : ఎమ్మెల్యే అరవింద్‌బాబు

**నరసరావుపేట, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :** షాదీఖానా అభివృద్ధిని తెలుగుదేశం ప్రభుత్వం తమ బాధ్యతగా తీసుకుంటుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. బుధవారం షాదీఖానాలో ఏర్పాటు చేసిన ఉచిత జనరేట్ సౌకర్యం కార్యక్రమంలో ఎమ్మెల్యే అరవింద్‌బాబు పాల్గొని ప్రారంభించారు. ముస్లిం సోదరులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. పట్టణ ముస్లిం సోదరులకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవింద్‌బాబు శుభాకాంక్షలను తెలియజేశారు. షాదీఖానాను ముస్లిం సోదరులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎం.వి.ఫుట్‌వేర్ సంస్థ నిర్వాహకులు జనరేటర్‌ను షాదీఖానాకు అందించడం సంతోషమన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే షాదీఖానా నిర్మాణం జరిగిందని గుర్తు చేశారు. ముస్లిం సోదరులకు ఎంతో ఉపయోగకరంగా షాదీఖానా ఉందన్నారు. గత ప్రభుత్వం షాదీఖానాను పూర్తిగా నిర్లక్ష్యం చేయడం



జరిగిందని విమర్శించారు. తన విజయానికి ముస్లింల పాత్ర ఎంతో ఉందని, వారికి ఎప్పుడూ అండగా ఉంటానని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ షేక్.మీరావలి, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు కనీస హక్కులు కల్పించాలి

### -ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

పొన్నూరు, సెప్టెంబరు 18,ప్రభాతవార్త: ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు కనీస హక్కులు, సౌకర్యాలు ఉండేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వం ప్రైవేట్ ఉపాధ్యాయుల సమస్యలను తెలుసుకొని పరిష్కరించే విధంగా చూడాలని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు ప్రభుత్వాన్ని కోరారు. సీతారామయ్య ట్రస్ట్ ముందుకు రావడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధికి ఆటంకంగా ఉన్న జీవో నెం.117ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ యుటిఎఫ్ గత 50సంవత్సరాల నుండి ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటాలు



మండల కేంద్రమైన చేబ్రోలు యుటిఎఫ్ కార్యాలయంలో డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల సందర్భంగా జరిగిన కార్యక్రమంలో లక్ష్మణరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సమాజంలో అన్ని వర్గాలకు యూనియన్లు ఉన్నాయి కానీ, ఒక్క ప్రైవేట్ విద్యారంగంలో ఉన్న ఉపాధ్యాయులకు మాత్రమే యూనియన్ లేదన్నారు. భవిష్యత్తులో నైనా ప్రైవేట్ ఉపాధ్యాయులు యూనియన్‌గా ఏర్పాటై తమ సమస్య ల పరిష్క రానికి ఐకమత్యంతో పోరాడాలన్నారు. ప్రైవేట్ పాఠశాలల సమస్యలు పరిష్కరించు కునేందుకు వారికి కూడా యూనియన్ ఉందన్నారు. ప్రైవేట్ ఉపాధ్యాయుల సమస్య ల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఇప్పటికై ప్రైవేట్ ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వానికి వివిధ సందర్భాలలో తెలియజేసినట్లు చెప్పారు. ప్రభుత్వ పాఠశాల ల్లో పనిచేసే ఉత్తమ ఉపాధ్యాయులకే కాదు ప్రైవేట్ పాఠశాల ల్లో పనిచేసే ఉత్తమ ఉపాధ్యాయులకు సముచిత స్థానం ఇవ్వాలని లగడపాటి చేస్తూనే ఉందన్నారు. ఉపాధ్యాయుల హక్కులు, సామాజిక గౌరవం, విద్యారంగం అభివృద్ధి కోసం యుటిఎఫ్ ఎప్పుడూ పోరాటాలు చేస్తూనే ఉంటుందన్నారు. ట్రస్ట్ ఛైర్మన్ లగడపాటి సీతారామయ్య మాట్లాడుతూ విద్యారంగంలో ప్రముఖ సేవలు అందించాలని, వారిని ఆదర్శంగా చేసుకొని మరికొంతమంది ముందుకు రావాలనే ఉద్దేశంతోనే ఈ అవార్డులను అందజేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ ఉపాధ్యాయులకు ధీటుగా ప్రైవేట్ రంగంలో కూడా ఉపాధ్యాయులు ఉన్నారని, వారికి కూడా సముచిత స్థానం కల్పించాలనే ఉద్దేశంతోనే ప్రైవేట్ రంగంలో ఉపాధ్యాయులకు అవార్డులు అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. ప్రతిభావంతులకు సముచిత స్థానం కల్పించి సత్కరించాల్సిన బాధ్యత సమాజంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు వై.రమేష్‌బాబు, డి.నాగేశ్వరరావు, కె.శ్రీనివాసరావు, షేక్ పర్వీన్, ఎం.శ్రీనివాసరావు, ఎన్.విజయలక్ష్మి, విజయరాజు, శ్రీనివాసమూర్తి, కృష్ణారెడ్డి, ఎల్వీ రమణ, షేక్ సైదా పాల్గొన్నారు.

MN 8 PAGE-GNT :MN 8 PAGE-GNT 01/01/01 9:31 AM Page 1



# వాటర్ గ్రిడ్ పథకాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్తా : ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

**రెంటచింతల, సెప్టెంబరు 18 ప్రభాతవార్త:** జిల్లాలోని 26 మండలాలకు తాగునీటిని అందించడానికి రూ. 1200 కోట్లతో రూపొందించిన వాటర్ గ్రిడ్ పథకానికి అటవీశాఖ అనుమతులు ఇవ్వడంలో జాప్యం జరుగుతుందని, ఇదే విషయాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చెప్పారు. 100 రోజుల పాలనపై సీఎం చంద్రబాబుతో నిర్వహించిన సమావేశానికి వెళ్తున్న ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి రెంటచింతలలో విలేకరులతో మాట్లాడుతూ టెండర్లు కూడా పూర్తయ్యాయని, అయితే పర్యావరణ అటవీశాఖల నుంచి క్లియరెన్స్ రాలేదన్నారు. ఈ పథకం విజయపురిసౌత్ నుంచి ప్రారంభమవుతుందని, ఇందులో రెంటచింతల మండలం పాలువాయి గేటు వద్ద ఎత్తయిన ప్రదేశంలో ఓహెచ్‌బీఆర్ (ఓవర్ హెడ్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్) నిర్మిస్తారని, ప్రతి గ్రామానికి తాగునీరందించే నిమిత్తం ఈ మండలానికి రూ. 14 కోట్లు కేటాయించారన్నారు. 2.5 లక్షల లీటర్ల సామర్థ్యం గల ఈ ట్యాంకును 24



గంటలు నీటితో నింపుతూ 11 గ్రామాల రక్షిత నీటి ట్యాంకర్లకు అనుసంధానం చేస్తారన్నారు. రెండో విడత జలజీవన్ మిషన్ కింద రెంటచింతలలోని 11 గ్రామాల పౌరులకు మంచినీటిని అందించడానికి రూ. 8 కోట్లు విడుదలయ్యాయన్నారు. మార్చిలో ఎన్నికల కోడ్ రావడం వలన సాంకేతిక సమస్యలు ఏర్పడ్డాయన్నారు. వరద సహాయ చర్యల్లో సీఎం పెద్దయన కష్టపడిన తీరును దేశంలోని 29 రాష్ట్రాల సీఎంలు మెచ్చుకుంటుంటే రాష్ట్రంలోని ప్రతిపక్ష పార్టీ నేతకు కంటగింపుగా ఉందని దుయ్యబట్టారు. ఈయన వెంట టీడీపీ నేతలున్నారు.

# శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి సన్నిధిలో ఘనంగా ముగిసిన పవిత్రోత్సవ సేడ

**తెనాలి, సెప్టెంబర్ 18 (ప్రభాతవార్త) :** శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో సంవత్సరం పాటు జరిగే కైంకర్యాలలో, అర్చన, ఉత్సవాది కార్యక్రమాల్లో లోటుపాట్లు జరిగిన ఎడల, దాని ప్రాయశ్చిత్త రూపంగా నిర్వహించే క్రతువు పవిత్రోత్సవం అని





అర్చకులు తెలిపారు. అరుదైన ఆలయంగా విరాజిల్లుతూ తెనాలి పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ సువర్చలా సమేత శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో వార్షిక పవిత్రోత్సవాలు తిరుప్పావడ సేవా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. గత మూడు రోజుల నుండి జరుగుతున్న ఉత్సవాలలో భాగంగా బుధవారం విశేష పూజలు, సుదర్శన హోమం, పూర్ణాహుతి, పవిత్ర విసర్జన, తిరుప్పావడ పూజా సేవా కార్యక్రమాలను ఆలయ వంశపారంపర్య అర్చకులు రొంపిచర్ల శ్రీనివాసమూర్తి నేతృత్వంలో వైఖానస ఆగమ పండితులు వేదాంతం నాగ మారుతి, నారాయణం గోవర్ధన లక్ష్మీ రఘురామ్‌లు ఆగమోక్తంగా జరిపారు. ఆలయ ప్రాంగణంలో సుదర్శన చక్ర ఆకృతితో ప్రత్యేకంగా తీర్చిదిద్దిన హోమ గుండం నందు సుదర్శన హోమాన్ని పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం 108కేజీల పులిహోరను స్వామి ఎదుట రాసి పోసి వివిధ రకాల పండ్లతో పలు రకాల డ్రై ఫ్రూట్స్‌తో బాల రాముని ఆకారంతో తీర్చిదిద్ది విశేష అర్చనాది కైంకర్యాలు అర్చకులు జరిపారు. అర్చకులు, పండితులు చతుర్వేద పారాయణ నిర్వహించి స్వామికి నివేదన చేశారు. అనంతరం భక్తులకు పులిహోర ప్రసాదాన్ని వితరణ గావించారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ పవిత్రోత్సవాల విశిష్టతను భక్తులకు వివరించారు. గత మూడు సంవత్సరాల నుండి ఆలయంలో పవిత్రోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సంవత్సరం లో ఒకసారి మాత్రమే జరిగే పవిత్ర ఉత్సవాలు తిరుప్పావడ సేవ కార్యక్రమాలలో భక్తులు విశేషంగా పాల్గొనడం సంతోషకరమన్నారు. ఆలయ ఈవో అవుతు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ మూడు రోజులుగా ఆలయంలో పవిత్రోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక కుటుంబ సభ్యులు ఎస్.బి.శివ, నిఖిల్ శాండిల్య దంపతులు, దాతలు గుడివాడ బాలకృష్ణ, సాంబశివ, నాగేంద్రం, సత్యనారాయణ ప్రసాద్ అండ్ బ్రదర్స్, శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి సంకర్తీన బృందం సభ్యులు, సంకీర్తనా సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# కిశోర బాలికలకు అవగాహన కార్యక్రమం

**సత్తెనపల్లి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :** స్థానిక సత్తెనపల్లిలోని కెజిబివి పాఠశాలలోని కిశోర బాల బాలికలకు బాలల హక్కులు, హెల్ప్ లైన్ 1098 గురించి బుధవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏసిడిపిఓ సంతోషకుమారి, సూపర్‌వైజర్ అరుణ, జె.ప్రశాంతి, మంగమ్మ, కానిస్టేబుల్ బి.కోటేశ్వరమ్మ, ప్రిన్సిపాల్ ప్రసన్నరాణి పాల్గొని మాట్లాడారు. మానవ అక్రమరవాణా, బాల్య వివాహాల గురించి అవగాహన తెలియజేశారు. స్వీయరక్షణ, స్వచ్ఛత హి సేవ, పరిసరాల పరిశుభ్రత,



వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టిక ఆహారం, చిరుధాన్యాల ప్రాధాన్యత గురించి వివరించారు. చిన్నారులను వారి తల్లిదండ్రులు తగిన విధంగా రక్షణ ఇవ్వాలన్నారు. వారికి గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌ల గురించి తెలియజేయాలని ఈ సందర్భంగా అధికారులు కోరారు.

# శాస్త్రోత్తంగా విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం

**సత్తెనపల్లి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :** పట్టణంలోని కూరగాయల మార్కెట్ వద్ద వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థాన ప్రాంగణంలో శ్రీశ్రీశ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో తెలుగుదేశంపార్టీ నాయకులు దరువూరి నాగేశ్వరరావు, బిజెపి నాయకులు కట్టా శంకరరావు, జనసేన నాయకులు 7వ వార్డు కౌన్సిలర్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ రంగిశెట్టి సుమన్, జనసేన రూరల్ మండల అధ్యక్షులు నాదెండ్ల నాగేశ్వరరావు, జనసేన సీనియర్ నాయకులు చిలక పూర్ణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశ్వబ్రాహ్మణ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు చింతాడ రమేష్ మాట్లాడుతూ సృష్టిలోని ప్రతి ఒక్కటీ భగవాన్ విశ్వకర్మ సృష్టించినదేనన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశ్వకర్మ యజ్ఞ మహోత్సవంను అధికారికంగా ప్రకటించారని వారికి సంఘం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భారత ప్రధాని మోడీ దేశ వ్యాపితంగా ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు నిర్వహించాలని ఆదేశించారన్నారు. అనంతరం సాయంత్రం సమయంలో మహిళలు దీప కాంతులతో ఉత్సవంలో పాల్గొన్నారు. గుంటూరు వారిచే కోలాట బృందం విశేష ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కోటగిరి పోతులూరయ్య, ఉపాధ్యక్షులు వానపాముల రత్నాచారి, యువజన సంఘం అధ్యక్షులు కోటగిరి గోపి, అత్తలూరి కోటేశ్వరరావు, తిప్పర్తి శంకరరావు, వంగిపురపు సూర్యనారాయణ, దాసు భాస్కరాచా, మహంకాళి గోవిందా చారి, మహంకాళి గిరిధరా చారి, మహంకాళి నాగమల్లేశ్వర చారి, మహంకాళి శ్రీనివాసరావు, అద్దంకి శ్రీనివాసాచారి, ఇతర సంఘ సభ్యులు, ప్రముఖులు పాల్గొన్నారు.



# మహిళా సాధికారతకు తోడ్పాటునందిస్తాం : డాక్టర్ డి.శారద

**తెనాలి, సెప్టెంబర్ 18 (ప్రభాతవార్త) :** సామాన్య మధ్య తరగతి కుటుంబాల్లోని మహిళలకు వివిధ అంశాలలో శిక్షణ నేర్పించి వారి ఆర్థిక స్వావలంబనకు తమ వంతు తోడ్పాటు అందిస్తామని శారద సర్వీస్ సొసైటీ వ్యవస్థాపకురాలు డాక్టర్ శారద అన్నారు. మండలంలోని బుర్రిపాలెం గ్రామం ఎస్సీ కాలనీలో ఇటీవల వచ్చిన వరదల కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాల వారికి బుధవారం డాక్టర్ శారద సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో వంట పాత్రలు, వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శారద మాట్లాడుతూ ఎస్టీ కాలనీలో



విద్యలో రాణిస్తూ ఆర్థిక స్తోమత లేక విద్య నిలుపుదల చేసిన వారుంటే, వారికి తమ వంతుగా ఆర్థిక ప్రోత్సాహాన్ని అందించి విద్యలో ముందుకు వెళ్ళేందుకు తోడ్పాటు అందిస్తామన్నారు. అదే విధంగా కాలనీలోని మహిళలకు వివిధ అంశాల్లో శిక్షణ ఇప్పించి వారి ఆర్థిక స్వావలంబనకు తగు విధంగా సహకారం అందిస్తామన్నారు. ఇదే సందర్భంగా తెనాలి పురపాలక సంఘంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా సేవలు అందించి రేపల్లెకు బదిలీపై వెళుతున్న ఆకురాతి రామచంద్రరావును ప్రశంసిస్తూ చిరు సత్కారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ప్రకాష్ నారాయణ, జడ్‌పి పాఠశాల ఉపాధ్యాయులు ప్రసాదరావు, డాక్టర్ శారద సర్వీస్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేద్దాం

## - జిల్లా పార్టీ అధ్యక్షులు ఎం.శేషగిరిరావు

**తెనాలి, సెప్టెంబర్ 18 (ప్రభాతవార్త) :** కృష్ణ,గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎన్నికల ప్రక్రియకు ఓటర్ల నమోదు కార్యచరణలో సమిష్టిగా పని చేసి గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుదామని జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందపాటి శేషగిరిరావు అన్నారు. స్థానిక గంగానమ్మపేటలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం సాయంత్రం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్ల నమోదు ప్రక్రియపై నియోజకవర్గ నాయకులు కార్యకర్తలతో అవగాహన సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కృష్ణ, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎన్నికలకు సంబంధించిన పరిశీలకులు ఎమ్మెల్సీ



అభ్యర్థి పూనూరు గౌతమ్‌రెడ్డి మాట్లాడుతూ పట్టభద్రుల ఎన్నికల ప్రక్రియలు ఓటర్లు నమోదు కార్యచరణ ప్రాధాన్యతను వివరించారు. ఈ ఎన్నికకు పాత ఓటర్లు అంటూ ఉండరని అందరినీ కొత్తగా నమోదు చేసుకోవడమే అన్నారు. 2021సంవత్సరానికి డిగ్రీ పూర్తి చేసిన వారిని ఓటర్ల నమోదు ప్రక్రియ ఉంటుందన్నారు. 2025మార్చిలో నిర్వహించే పట్టభద్రుల ఎన్నికల ప్రక్రియకు ఇప్పటి నుంచి సమిష్టి కార్యచరణతో ముందుకు వెళ్ళాల్సిన అవసరాన్ని వివరించారు. నియోజకవర్గ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి ఆరు నెలల సమయం ఇస్తామని ఆ తరువాత గంలో తమ ప్రభుత్వం చేసిన పనులను ఇప్పటికి కూటమి పాలకుల ఈరును బేరిజు వేసుకుంటూ రాజకీయంగా ముందుకు వెళతామన్నారు. పట్టభద్రుల ఎన్నికలు గౌతంరెడ్డి విజయం దిశగా నియోజకవర్గంలో ఓటర్ల నమోదు ప్రక్రియపై అవగాహన పెంచుకొని ఆ దిశగా ముందుకు వెళ్ళాల్సిన అవసరాన్ని శివకుమార్ వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ టి.రాధిక, జడ్‌పిటిసి పిల్లా ఉమాప్రణతి, పట్టణ వైసిపి అధ్యక్షులు దుబాయ్‌బాబు, ఎం.శేషాచలం, మండల పార్టీ అధ్యక్షులు చెన్నుబోయిన శ్రీనివాసరావు, కొల్లిపర మండల పార్టీ నాయకులు, పార్టీలోని వివిధ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వచ్ఛత వైపు నడిపించేందుకు గ్రామ ప్రజలు సహకరించాలి

## - ఎంపీడీఓ విజయలక్ష్మీ

**కొల్లిపర,సెప్టెంబరు 18 ప్రభాతవార్త:** స్వచ్ఛత వైపు నడిపించేందుకు గ్రామ ప్రజలు సహకరించాలని ఎంపీడీఓ విజయలక్ష్మి అన్నారు.బుధవారం స్వచ్ఛత హే సేవ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని వల్లభాపురంలో అధికారులు,ప్రజా ప్రతినిధులు,నాయకులు,కార్మికులు వీధులను




శుభ్రం చేసారు.మురుగునీటిని తొలగించి దోమల మందును పిచికారీ చేసారు.ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.దుగ్గిరాల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ వంగా సాంబిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛత హే సేవా కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు.ఇదేవిధంగా మండలంలోని గ్రామాల్లో అధికారులు,ప్రజాప్రతినిధులు స్వచ్ఛత హే సేవా కార్యక్రమాన్ని నిర్వహించి పారిశుధ్యపనులు చేపట్టారు.ఆయా కార్యక్రమాల్లో పరిపాలనాధికారి చంద్రమోహన్, ఈవోపిఆర్‌డి పూర్ణశంకరరావు,మండల కో-ఆర్డినేటర్ మర్రెడ్డి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కర వేదికే ప్రజా దర్బార్

**బాపట్ల,సెప్టెంబర్18,ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కారవేదికే ప్రజా దర్బార్ అని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ అన్నారు.బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో జరిగిన ప్రజా దార్బర్‌లో వివిధ శాఖల అధికారులతో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు స్వచ్ఛందంగా ప్రజా సమస్యలపై కలవాలని వివిధ సమస్యలపై సత్వరమే పరిష్కార దిశగ అడుగులు వేస్తామని తెలిపారు. సమస్యలపై పరిష్కారం లభించకపోతే ఆయా శాఖ అధికారుల దృష్టికి మరోసారి తీసుకువెళ్ళి సమస్యను పరిష్కరిస్తామన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం ప్రజల అభివృద్ధి కోసమే కృషి చేస్తుందని తెలిపారు .కొత్తగా దరఖాస్తు చేసుకునే వృద్ధులు, వికలాంగులు



ప్రజా దర్బార్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ అధికారులు

పెన్షన్‌లు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి లబ్ధిచేకురేలా కృషి చేస్తామన్నారు.ప్రతి ఒక్కరి సమస్య స్వయంగా విని సంబంధిత శాఖ అధికారులకు తెలియజేసి బాధితులకు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తున్నామనారు.కార్యక్రమంలో ఇన్‌ఛార్జ తాహాశీల్దార్ శ్రీదేవి,ఎంపిడివో పులి శరత్,మండల టిడిపి అధ్యక్షులు ముక్కాముల సాంబశివరావు,ఇరిగేషన్‌డిఈ రమణ మూర్తి పాల్గొన్నారు.

# జాతీయ వాటర్ పోల్ పోటీలకు ఉప్పాల డోనాల్డ్ వెంకట్‌గౌడ్ ఎంపిక

**బాపట్ల,సెప్టెంబర్18,ప్రభాతవార్త:** జాతీయ వాటర్ పోల్‌పోటీలకు బాపట్ల జిల్లా బాపట్ల పట్టణానికి చెందిన డోనాల్డ్ వెంకట్ గౌడ్ ఎంపికయ్యారు.ఈ నెల 18వ తేదినుంచి 77వ వాటర్ పోల్ నేషనల్ అక్వాటిక్ చాంపియన్ షిప్ పోటీలు కేరళలోని తివేంద్రండాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ అక్వాటిక్ కాంప్లెక్స్‌లో జరుగుతున్నాయి.ఈ పోటీలలో ఆంధ్ర ప్రదేశ్‌నుంచి 13 మంది యువకులు పాల్గొననున్నారు.వీరిలోఉప్పాల డోనాల్డ్ వెంకట్ గౌడ్ ఎంపిక కావడం బాపట్లకే గర్వకారణం.ఎంపకైన వెంకట్ గౌడ్‌ను జిల్లా చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు మరియు అధికారులు అభినందించారు.



# ప్రతిపక్షం మహిళల పట్ల గౌరవంగా మాట్లాడాలి : ఉదయశ్రీ

**నరసరావుపేట టౌన్, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :** ప్రతిపక్ష పార్టీ నాయకులు మహిళల పట్ల సంస్కారంతో మాట్లాడాలని జిల్లా తెలుగుదేశంపార్టీ మహిళా అధ్యక్షులు దాసరి ఉదయశ్రీ అన్నారు. బుధవారం స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. సిఎం నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో మహిళా సంక్షేమం, మహిళా భద్రతకు పెద్దపీట వేస్తున్నామన్నారు. సినీనటి జత్వాని అరెస్ట్ విషయంలో వైకాపా వ్యవహరించిన తీరు దారుణంగా ఉందన్నారు. పారిశ్రామికవేత్తను కాపాడేందుకు ఏపిలో కేసు పెట్టి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారన్నారు. గత ఐదేళ్ళ పాలనలో మహిళలకు రక్షణ లేదన్నారు. ఇప్పటికే మహిళల విషయంలో నిబంధనలను అతిక్రమించిన ఐపిఎస్‌లను సైతం వదలకుండా టిడిపి ప్రభుత్వం సస్పెండ్ చేయడం జరిగిందని ఉదయశ్రీ ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# జనసేన ఆధ్వర్యంలో మిలాదున్ నబి వేడుకలు

**నరసరావుపేట టౌన్, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :** పట్టణంలో మిలాదున్ నబి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ర్యాలీ నిర్వహించారు. స్థానిక నాయబ్‌బజార్‌లోని పెద్ద మసీదు నుండి ప్రారంభమైన ర్యాలీని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి సయ్యద్ జిలానీ, రాష్ట్ర బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు కపలవాయి విజయ్‌కుమార్, జనసేన నాయకులు షేక్.అష్రూఫ్, ఎస్.కె.జిలానీమాలిక్, ముస్లిం మత పెద్దలు ఇమాంబాషా, నన్నేసా, చాంద్‌బాషా, బాజీ, రహమత్‌ఆలీ, జెలీల్ పాల్గొన్నారు. పట్టణంలోని వివిధ మసీదుల



పేష్‌మామ్‌లు, ముఫ్తీలు, మౌలానాలు పాల్గొన్నారు. స్థానిక గుంటూరు రోడ్డు నుండి ప్రారంభమైన ర్యాలీ మల్లమ్మసెంటర్, గాంధీచౌక్, గడియారస్తంభం సెంటర్, మున్సిపల్ కారా ్యలయం మీదుగా కొనసాగింది. డిఎస్పీ కె.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తును నిర్వహించారు. ముస్లిం సోదరులకు జనసేన పార్టీ ఇన్‌ఛార్జి సయ్యద్ జిలానీ, టిడిపి నాయకులు కపలవాయి విజయ్‌కుమార్ లు మిలాదున్ నబి వేడుకల శుభాకాంక్షలను తెలియజేశారు. అనంతరం ముస్లిం సోదరులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# వైద్యశాల సేవలను సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

**మాచర్ల, సెప్టెంబరు 18 ప్రభాతవార్త:** ప్రభుత్వ వైద్యశాలల్లో అందించే సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మాచర్ల శాసనసభ్యుడు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. గుంటూరు జనరల్ హాస్పిటల్లో నూతనంగా నిర్మించిన క్యాన్సర్ విభాగాన్ని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాముతో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజల



సంక్షేమానికి ఆరోగ్య భద్రతకు పెద్ద వేస్తుందన్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన క్యాన్సర్ విభాగంలో అత్యాధునిక వైద్య పరికరాలతో ప్రజలకు సేవలందించనున్నారన్నారు.

# ఎమ్మెల్యే పుల్లారావును పరామర్శించిన కూటమి నేతలు

**మాచర్ల, సెప్టెంబరు 18 ప్రభాతవార్త:** మాజీ మంత్రి, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తల్లి నారాయణమ్మ ఇటీవల మరణించారు. మాచర్లకు చెందిన కూటమి నేతలు బుధవారం చిలకలూరి పేట చేరుకొని పుల్లారావును పరామర్శించారు. అనంతరం నారాయణమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు, మున్సిపల్ మాజీ చైర్మన్



కూనిశెట్టి వెంకటేశ్వర్లు, బొట్టు కోటేశ్వరరావు, దుర్భాకుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖాధికారుల పర్యటన

**మాచర్ల, సెప్టెంబరు 18 ప్రభాతవార్త:** వ్యవసాయ సహాయ సంచాలకులు జగదీశ్వరరెడ్డి బుధవారం వ్యవసాయ శాఖాధికారులతో కలిసి మాచర్ల మండలంలో పర్యటించారు. పత్తి, మిరప, వరి, కంది పంట సాగులను పరిశీలించారు. ఈ ప్రాంత రైతులకు అధిక వర్షాలు బాగా అనుకూలంగా ఉన్నాయన్నారు. రైతుల మేలైన సాగు పద్ధతుల్లో వ్యవసాయం చేయడం వలన మంది దిగుబడులు వస్తాయని, వ్యవసాయాధికారుల సలహాలు, సూచనలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట దుర్గి ఏవో అమీర్‌రెడ్డి ఉన్నారు.



# జాతీయస్థాయి సబ్ జూనియర్ ఖోఖో పోటీలకు ఒప్పిచర్ల విద్యార్థిని ఎంపిక

**కారంపూడి, సెప్టెంబరు 18 ప్రభాతవార్త:** ఉమ్మడి ప్రకాశం జిల్లా పంగులూరులో ఆంధ్రప్రదేశ్ సబ్ జూనియర్ ఖోఖో బాల బాలికల రాష్ట్ర జట్ల ఎంపికలు జరిగాయి. ఇందులో భాగంగా ఒప్పిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థిని పాశం శివమణి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సబ్ జూనియర్ ఖోఖో బబాలికల జట్టుకు ఎంపికైందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ లలిత తెలిపారు. రాష్ట్ర జట్టుకు ఎంపికైన శివమణి ఈ నెల 18వ తేదీ నుంచి 26వ తేదీ వరకు కృష్ణా జిల్లా గుడివాడలో శిక్షణ పొంది అనంతరం సెప్టెంబరు 28 నుంచి అక్టోబరు 2వ తేదీ



వరకు జార్ఖండ్ రాష్ట్రంలో జరిగే జాతీయ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తుందని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు చినరత్తయ్య తెలిపారు. జాతీయస్థాయికి ఎంపికైన శివమణికి బుధవారం పాఠశాలలో జరిగిన అభినందన సభలో ఉపాధ్యాయులు ఆశ, దుర్గాదేవి, నిర్మల, రమాదేవి, అబ్దుల్ రఫి, అంజిరెడ్డి, హనుమంతరావు, కిరణ్‌కుమారి, సౌజన్య, సునీత, బలరాం, సీత, మహాలక్ష్మి, సంధ్య, విద్యార్థినీ విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

# బ్రహ్మనాయుడు పాఠశాలలో ఆటల పోటీలకు ఎంపికలు

**కారంపూడి, సెప్టెంబరు 18 ప్రభాతవార్త:** కారంపూడి మండలంలోని ప్రభుత్వ, ప్రభుత్వ అనుబంధ, ప్రైవేటు పాఠశాలల్లోని విద్యార్థులకు మండల స్థాయి ఆటల పోటీలకు ఎంపికలు ఈ నెల 20న నిర్వహించనున్నట్లు మండల స్పోర్ట్స్ కో ఆర్డినేటర్, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘ ప్రధాన కార్యదర్శి బి.ఐ.స్వర్ణరాజు తెలిపారు. అండర్ 14, 17 విభాగంలోని బాలబాలికలకు ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్ 19వ తేదీన ఎంపికలు జరుగుతాయన్నారు. అలాగే 20వ తేదీన అథ్లెటిక్స్, చెస్, యోగా ఎంపికలు నిర్వహించనున్నట్లు స్వర్ణరాజు తెలిపారు. మండలంలోని ఆయా పాఠశాలల విద్యార్థులు అండర్-14 విభాగానికి 01.01.2011, అండర్ -17 విభాగానికి 01.01.2008 తరువాత పుట్టినవారై ఉండాలి. సెలక్షన్స్‌కు వచ్చేవారు పాఠశాల ప్రధానోపాధ్యాయులచే పుట్టినతేదీ ధ్రువపత్రంతో 19వ తేదీ ఉదయం 9 గంటలకు హాజరు కావాలని తెలిపారు.

# పోలేపల్లిలో స్వచ్ఛత హి సేవ

**దుర్గి, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :** పోలేపల్లిలో బుధవారం స్వచ్ఛతాయి సేవ కార్యక్రమం జరిగింది. ముందుగా గ్రామంలో స్వచ్ఛత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. మురుగు కాలువల్లో పూడికను



తొలగించి ఫాగింగ్ చేశారు. కార్యలయాల ముందు గడ్డిమొక్కలను తొలగించారు. నోడల్ ఆఫీసర్ శివ ప్రసాద్ పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో పంచాయితీ కార ్యదర్శి అంబారావు, స్వచ్ఛభార్ మండల కోఆర్డినేటర్ బెంజిమెన్, అంగన్‌వాడి కార్యకర్తలు,ఆరోగ్య సిబ ్బంది, ద్వాక్రా మహిళలు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధి నాలుక కోయమనడం ఉగ్రవాద చర్యకాదా

## -కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి యం రాధాకృష్ణ

**చిలకలూరిపేట,సెప్టెంబర్18,ప్రభాతవార్త:** మహారాష్ట్రకు చెందిన శివసేన షిండే వర్గం శాసనసభ్యుడు సంజయ్ గైక్వాడ్ ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధి నాలుక కోసిన వారికి రూ11లక్షల బహుమానం ఇస్తానని ప్రకటించడం తీవ్రవాద చర్యకాదా అని ప్రధాన మంత్రి నరేంద్రమోడీని రాష్ట్ర కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి, చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి యం రాధాకృష్ణ ప్రశ్నించారు. శాంతియుతంగా ఉన్న దేశంలో అశాంతిని రేపే విధంగా వ్యాఖ్యలు చేసిన వారెవరైనా, ఎంతటి వారైనా, ఏ పార్టీకి చెందినవారైనా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. త్వరలో జరగనున్న మహారాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో ఎన్డిఏ కూటమి ఇండియా కూటమి సునామిలో కొట్టుకుపోవడం ఖాయమని గ్రహించి అక్కసుతో, ఓటమి భయంతో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని రాధాకృష్ణ అన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు చేసిన సంజయ్ గైక్వాడ్‌ను తక్షణమే అరెస్ట్ చేసి, దేశద్రోహం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని కేంద్ర, మహారాష్ట్ర ప్రభుత్వాలను రాధాకృష్ణ డిమాండ్ చేశారు. పిసిసి అధ్యక్షురాలు షర్మిలమ్మ నాయకత్వంలో జరగనున్న ధర్నా కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొనాలని రాధాకృష్ణ విజ్ఞప్తి చేశారు.

# భాజపా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పరిశీలించిన ఒబిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు అన్నం శ్రీనివాసరావు

**చిలకలూరిపేట,సెప్టెంబర్18,ప్రభాతవార్త:** పట్టణంలోని నరసరావుపేట సెంటర్ వద్ద బుధవారం బిజెపి దేశవ్యాప్తంగా జరుగుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బాగంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా రాష్ట్ర ఒబిసి




ఉపాధ్యక్షులు, చిలకలూరిపేట సభ్యత్వ ప్రముఖ్ అన్నం శ్రీనివాసరావు పాల్గొని సభ్యత్వ నమోదును చురుకుగా కొనసాగించాలని నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అన్నపురెడ్డి లక్ష్మణ్, బండారు నాగరాజు, వంశీధర్, ఆదిమూలం గురుస్వామి, కుప్పం కళ్యాణ దుర్గారావు, పఠాన్ నబిఖాన్, గుమ్మా బాలకృష్ణ, రాయుడు, అదుసుమల్లి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

19-9Pg5.qxd:19-9Pg5.qxd 01/01/01 9:00 AM Page 1



# మళ్లీ చంద్రుని పైకి వెళుతున్నాం



## ఈ సారి తిరిగి భూమికి వస్తాం

### చంద్రయాన్-4 ప్రాజెక్టుకు కేంద్ర కేబినెట్ ఆమోదం

### మొత్తం నాలుగు ఇస్రో ప్రాజెక్టులు సిద్ధం

**శ్రీహరికోట (తడ), సెప్టెంబరు 18 ప్రభాతవార్తం:** అంతరిక్ష పరిశోధనలో భారత్ మరో భారీ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టనుంది. బుధవారం కేంద్ర కేబినెట్ ఈ మేరకు ఆమోదం తెలిపింది. ఇప్పటి దాకా శ్రీహరికోటనుంచి మూడుసార్లు చంద్రయాన్‌లను ప్రయోగించిన ఇస్రో శాస్త్రవేత్తలు నాలుగవ ప్రాజెక్టు చేపట్టడానికి కేంద్రప్రభుత్వం ఆమోదించింది. శాస్త్రవేత్తలు సైతం ఇప్పటికే ఈ దిశలో అడుగులు వేస్తున్నారు. బుధవారం కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మేరకు చంద్రయాన్-4 చంద్రునిపై వెళ్లడమే కాకుండా భూమికి తిరిగి రావడానికి, అక్కడి నమూనాలను తీసుకురావడానికి తద్వారా తన సాంకేతికతను ప్రపంచానికి ప్రదర్శించడానికి ఈ ప్రయోగం విజయవంతం కావాల్సి ఉంది. ప్రధానమంత్రి నరేంద్రమోడీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో 2040 నాటికి చంద్రునిపై చంద్రయాన్-4 దిగనుంది. అక్కడ నుంచి సాంకేతిక సామర్థ్యాలను సాధించి సురక్షితంగా తిరిగి భూమికి వచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. డాకింగ్/అన్‌డాకింగ్, ల్యాండింగ్, భూమికి సురక్షితంగా తిరిగి రావడానికి చంద్ర నమూనా సేకరణ కోసం శాస్త్రవేత్తలు విశ్లేషించేందుకు కూడా ఈ సాంకేతిక వ్యవస్థ ఉపయోగపడుతుంది. 2035 నాటికి అంతరిక్షంలో భారతీయ అంతరిక్ష్ స్టేషన్, చంద్రునిపై 2040 నాటికి భారత ల్యాండింగ్‌ను ఊహించి అమృత్‌కాల్ సమయంలో భారత అంతరిక్ష కార్యక్రమం కోసం ప్రభుత్వం విస్తృత దృష్టిని ఈ సమావేశంలో వివరించింది. సంబంధిత అంతరిక్ష రవాణా మరియు మౌలిక సదుపాయాల సామర్థ్యాల అభివృద్ధితో సహా చంద్రయాన్ ఫాలో ఆన్ మిషన్లు ఊహించబడ్డాయి. చంద్రుని ఉపరితలంపై చంద్రయాన్-3లోని ల్యాండర్ సురక్షితమైన మరియు మృదువైన ల్యాండింగ్ విజయవంతంగా ప్రదర్శన వల్ల ఇప్పటికే కీలకమైన సాంకేతికతలను నిరూపించుకోగలిగిన మన దేశం కొన్ని ఇతర దేశాలు మాత్రమే కలిగి ఉన్న సామర్థ్యాలను ప్రదర్శించడానికి ఈ చంద్రయాన్-4ను ఉపయోగించుకోనుంది. సాంకేతిక ప్రదర్శన కోసం చేపడుతున్న చంద్రయాన్-4 ప్రాజెక్టుకు 2104.06 కోట్లు అవసరమవుతాయని కేబినెట్ పేర్కొంది. వ్యోమనౌక అభివృద్ధి, ఎల్‌విఎం-3 లోని రెండు ప్రయోగ వాహనాల మిషన్లు, బాహ్య డీప్ స్పేస్ నెట్‌వర్క్ మద్దతు మరియు డిజైన్ ధ్రువీకరణకోసం ప్రత్యేక పరీక్షలు నిర్వహించడంకూడా ఈ ప్రయోగ ఏర్పాట్లలో ముఖ్యమైనవి. ఇందుకోసం భారతీయపరిశ్రమల యొక్క గణనీయమైన సేవలు అందుకునే అవకాశాన్ని కూడా ప్రస్తావిస్తున్నారు. ఈ ప్రధాన ప్రాజెక్టులు నిర్ధారణ కాగానే అటు ఇస్రో శాస్త్రవేత్తలు, ఇటు షార్ శాస్త్రవేత్తలు, అధికారుల్లో కూడా మరోసారి తమ సత్తా చాటుకునే అవకాశం దొరికిందని పలువురు అంటున్నారు.






## హర్యానా ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేస్తున్న కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తదితరులు

# కరోనాలో కొత్త 'ఎక్స్‌ఇసి' వేరియంట్

## 27 దేశాల్లో వేగంగా వ్యాప్తిచెందుతున్న వైరస్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 18:** కరోనాలో కొత్త వేరియంట్ ఇపుడు సతమతం చేస్తోంది. మొత్తం 27 దేశాల్లో శరవేగంగా వ్యాప్తిచెందుతున్నట్లు వైద్యరంగ నిపుణులు చెపుతున్నారు. మహమ్మారి కట్టడికి రెండేళ్లపాటుప్రపంచం మొత్తం అవిరళ కృషిచేసింది. ఇపుడు ఈ కొత్తవేరియంట్ పెరుగుతుండటంతో శాస్త్రవేత్తలు కూడా కలవరం వ్యక్తంచేస్తున్నారు. ఎక్స్ఇసి వేరియంట్ అని పేరున్న ఈ కొత్తప్రమాదకర వేరియంట్ గత వేరియంట్లకంటే ప్రమాదకరమైనదని తీవ్రత కూడా ఎక్కువేనని చెపుతున్నారు. యూరోప్ దేశాల్లో ఈ వేరియంట్ విపరీతంగా విస్తరిస్తున్నట్లు తేలింది. యూరోప్ ఇతర ప్రాంతాలకు కూడా అక్కడినుంచి వ్యాపిస్తోంది. ఆగస్టులోనే పరిశోధకులు ఈ వేరియంట్‌పై హెచ్చరికలుచేసారు. బ్రిటన్, అమెరికా, డెన్మార్క్, పోలండ్, పార్వే, లగ్జెంబర్గ్, ఉక్రెయిన్, పోర్చుగల్, చైనా వంటి దేశాల్లో శరవేగంగా వ్యాపిస్తున్నట్లు గుర్తించారు. ఎక్స్ఇసి వేరియంట్ గత జూన్‌లో జర్మనీలో కూడా వెలుగులోకి వచ్చింది. ఈ మొత్తం 27 దేశాలనుంచి 500 నమూనాలను సేకరించి పరీక్షలకు పంపిస్తే పాజిటివ్ నిర్ధారణ అయింది. ఇపుడున్న అన్ని వేరియంట్లకంటే ఈ కొత్తఎక్స్ఇసి వేరియంట్ మరింతగా ప్రమాదాన్ని తెచ్చిపెడుతుందని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఒమిక్రాన్ వేరియంట్‌కు ఉప వేరియంట్‌గా ఎక్స్ఇసిని గుర్తించారు. ముందు జర్మనీలోని బెర్లిన్‌లో గుర్తించారు. కొవిడ్ డేటా అనలిస్టు మైక్ హనీ ఈ కొత్తవేరియంట్‌ను ధృవీకరించారు. యూరోప్, ఉత్తర అమెరికా, ఆసియాలోని కొన్ని దేశాల్లో ఈ వేరియంట్ వేగంగా విస్తరిస్తున్నట్లు కూడా హెచ్చరించారు. ఆగస్టు నెలలో స్లోవేనియాలో కూడా ఇదేవిధమైన కొవిడ్ వేరియంట్‌ను గుర్తించారు. సేకరించిన నమూనాల్లో పదిశాతం శాంపిల్స్ పరీక్షచేస్తే పాజిటివ్ నిర్ధారణ అయింది. జర్మనీ, డెన్మార్క్ వంటి దేశాల్లో మరింత శక్తివంతంగా వృద్ధిలోకి



వస్తున్నట్లు తేలింది. ఇతర కొవిడ్ వేరియంట్లకు ఉన్న లక్షణాలే ఈ ఎక్స్ఇసికి కూడా ఉన్నాయి. సాధారణంగా జలుబు, ఫ్లూవంటి జ్వరముందు కనిపిస్తుంది. ఎక్స్ఇసి సోకినవారికి ముందు అత్యధిక టెంపరేచర్ నమోదవుతుంది. వొళ్లు నొప్పులు, అలసట, గొంతు బొంగురుపోవడం, దగ్గు వంటివి కనిపిస్తాయి. కొన్నివారాల్లోనే ఎక్కువ కేసులు రికవరీ అవుతున్నాయి. సుదీర్ఘ కాలంగా బాధపడుతున్నవారికి మాత్రం కొంత జాగ్రత్తలు తప్పనిసరి అని కొవిడ్ డేటా అనలిస్టు మైక్ హనీ చెప్పారు. ముందు ఈ వేరియంట్ సోకినవారిని ట్రాకింగ్‌చేయడం, రొటీన్ కొవిడ్ పరీక్షలు కూడాచేయాల్సి ఉంటుందని దీనివల్ల కొంతవరకూ కట్టడి చేయవచ్చని చెపుతున్నారు. ఒమిక్రాన్ వేరియంట్‌కు ఉపవేరియంట్ అని చెపుతున్నా శాస్త్రవేత్తలు మాత్రం ప్రస్తుత వ్యాక్సిన్లతోనే చేయవచ్చని, బూస్టర్ డోసులు ఇస్తే మరికొంత రక్షణ ఉంటుందని చెపుతున్నారు. తీవ్రస్థాయిలో ఉంటూ ఆసుపత్రుల పాలయిన వారిపట్ల మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని చెపుతున్నారు. ఎక్స్ఇసి వ్యాప్తి వేగాన్ని కట్టడిచేసేందుకు కొవిడ్‌కు నిర్వహించే అన్ని పరీక్షలు నిర్వహించవచ్చని చెపుతున్నారు. ఎక్స్ఇసి వేరియంట్ సోకిన రోగులను నిశితంగా నిరంతరం పరీక్షిస్తుండాలని, నిరంతరాయంగా చికిత్సద్వారానే ఈ వేరియంట్‌ప్రభావం ఇతరులకు సోకకుండా చూడగలమని వైద్యరంగ నిపుణులు చెపుతున్నారు.



# ఇజ్రాయెల్, గాజా యుద్ధానికి ముగింపు పలకాలి

## -కమలా హారిస్

**వాషింగ్టన్, సెప్టెంబరు 18:** గతేడాది మొదలైన ఇజ్రాయెల్, గాజా యుద్ధంలో వేల మంది మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ యుద్ధానికి ముగింపు పలకాలని అమెరికా ఉపాధ్యక్షురాలు పిలుపునిచ్చారు. ఇజ్రాయెల్, పాలస్తీనా ఎన్‌క్లేవ్‌ను తిరిగి ఆక్రమించవద్దని సూచించారు. అక్టోబరు 7న హమాస్ ఉగ్రవాదుల మెరుపు దాడుల నేపథ్యంలో అందుకు ప్రతీకారంగా గాజాపై ఇజ్రాయెల్ విరుచుకుపడుతున్న విషయం తెలిసిందే. ఈ యుద్ధంలో ఇప్పటి వరకు 41,252 మందికిపైగా మృతి చెందగా 95,497 మందికిపైగా గాయపడినట్లు గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ నేపథ్యంలో ఫిలడెల్ఫియాలో జరిగిన విలేకరుల సమావేశంలో హారిస్ మాట్లాడారు. ఇజ్రాయెల్, పాలస్తీనా హమాస్ మిలిటెంట్ల మధ్య కాల్పుల విరమణ జరగాలి. ఇరాన్ శక్తిమంతం కాకుండా పశ్చిమాసియా స్థిరత్వాన్ని సాధించాలి. ఇది ఆ ప్రాంతంలోని ప్రతి ఒక్కరికి ఎంతో మేలు చేస్తుంది అని కమల అన్నారు. వలసదారులపై రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలను ఆమె ఖండించారు. ఇది ద్వేషపూరితమైనదిగా అభివర్ణించారు. అమెరికాలో ఆర్థిక వ్యవస్థ, ఆర్థిక శ్రేయస్సు వంటివి ప్రస్తుతం ప్రజలను ప్రభావితం చేసే పెద్ద సమస్యలలో ఒకటిగా హారిస్ వ్యాఖ్యానించారు. అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై హత్యాయత్నం జరిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయనకు కమలాహారిస్ ఫోన్‌చేసి పరామర్శించినట్లు వైట్‌హౌస్ ఓ ప్రకటనలో పేర్కొంది. ప్రమాదం నుంచి ట్రంప్ క్షేమంగా బయటపడినట్లు తెలుసుకుని హారిస్ సంతోషం వ్యక్తం చేశారని వెల్లడించింది.

# హత్యాచారం కేసులో కీలక ఆధారాలు నాశనం

## బెంగాల్ పోలీసులపై సిబిఐ ఆరోపణలు





**కోల్‌కతా, సెప్టెంబరు18:** పశ్చిమబెంగాల్‌లో జూనియర్ వైద్యురాలిపై జరిగిన అత్యాచారం, హత్య ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. సిబిఐ చేపట్టిన ఈ కేసు దర్యాప్తులో కీలక విషయాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. హత్యాచార ఘటనలో పోలీసుల తీరుపై దర్యాప్తు సంస్థ అనుమానం వ్యక్తం చేస్తోంది. ఈ ఘటన తర్వాత నిందితుడికి సంబంధించిన వస్తువులను ఆలస్యంగా స్వాధీనం చేసుకోవడమే అందుకు కారణం. తొలుత ఈ కేసును బెంగాల్ పోలీసులు దర్యాప్తు చేశారు. అయితే ఆ విచారణపై అనుమానాలు వ్యక్తమవడంతో కోల్‌కతా హైకోర్టు ఆ కేసును సిబిఐకి బదిలీ చేసిన సంగతి తెలిసిందే. వైద్యురాలిపై అఘాయిత్యం జరిగిన రెండు రోజుల తర్వాత నిందితుడు సంజయ్‌రాయ్ దుస్తులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారని సిబిఐ ఆరోపించింది.

ఒకవేళ వెంటనే వాటిని స్వాధీనం చేసుకుని ఉంటే సాక్ష్యాధారాలు దొరికే అవకాశం ఉండేదని తెలిపింది. అప్పుడు కేసులో కొంతవరకు పురోగతి కనిపించేదని పేర్కొంది. తొలుత బెంగాల్ పోలీసులు కీలక ఆధారాలను నాశనం చేసే ఉద్దేశంతోనే విచారణ చేపట్టారని సిబిఐ ఆరోపించింది. ఈ కేసులో మరింత లోతుగా దర్యాప్తు కొనసాగుతోందని పేర్కొంది. కాగా కోల్‌కతా ఆర్‌జి కర్ వైద్యకళాశాలలో జూనియర్ డాక్టర్‌పై హత్యాచారం యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేస్తోంది. ఈ ఘటనను నిరసిస్తూ వైద్యులు నిరసనలు కొనసా గిస్తున్నారు. అయితే ఈ కేసు విచారణలో భాగంగా వైద్య కళాశాల మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్ మోసపూరిత సమాధానాలు ఇస్తున్నారని సిబిఐ పేర్కొంది. ఆయనకు పాలీగ్రాఫ్ టెస్టు, వాయిస్ అనాలిసిస్ నిర్వహించగా కీలకమైన ప్రశ్నలకు సరైన సమాధానాలు ఇవ్వడం లేదని సిబిఐ అధికారులు చెబుతున్నారు. ఈ క్రమంలోనే నిరసనలు తెలుపుతున్న వైద్యులు వినిపించిన అయిదు డిమాండ్లను సిఎం మమతా బెనర్జీ మూడింటిని అంగీకరించారు. పలు డిమాండ్లను వినిపించేందుకు మరోసారి సిఎంతో సమావేశం ఏర్పాటు చేయాలని కోరుతు చీఫ్ సెక్రటరీ మనోజ్ పంత్‌కు వైద్యులు మెయిల్ పంపించారు. అప్పటివరకు తమ నిరసనలు కొనసాగుతూనే ఉంటాయని స్పష్టం చేశారు.

# సిఎం మమతతో మళ్లీ సమావేశానికి వైద్యుల డిమాండ్

**కోల్‌కత్తా, సెప్టెంబరు 18:** కోల్‌కత్తాలో జూనియర్ వైద్యురాలిపై హత్యాచార ఘటన ఇప్పటికీ ప్రకంపనలు సృష్టిస్తూనే ఉంది. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీతో చర్చలుజరిపిన వైద్యులు తమ నిరసనలు ఇంకా కొనసాగిస్తూనే ఉన్నారు. మరికొన్ని డిమాండ్లను వినిపించేందుకు సిఎంతో మరోసారి సమావేశం ఏర్పాటు చేయాలనికోరారు. బాధితురాలికి పూర్తిగా న్యాయం జరిగేంతవరకూ తమ నిరసనలు కొనసాగిస్తామని తెలిపారు. ఆరోగ్యకార్యదర్శిని తొలగించాలని డిమాండ్‌చేస్తూ బుధవారం ఉదయంనుంచి రాష్ట్ర ఆరోగ్యశాఖ ప్రధాన కార్యాలయం ఎదుట నిరసనలు కొనసాగిస్తున్నారు. మా డిమాండ్లు పూర్తిగా నెరవేవరేంతవరకూ ఈనిరసనలు కొనసాగుతూనే ఉంటాయి. కోల్‌కత్తా ఆరోగ్యశాఖకార్యదర్శి ఎన్ఎస్ నిగమ్‌ను విధులనుంచి తొలగించాలి. అంతేకాక ప్రభుత్వ ఆసుపత్రుల్లో సురక్షిత వాతావరణం కల్పించాలి. ఆరోగ్యవ్యవస్థను పునర్నిర్మించడం అత్యవసరం మరికొన్ని డిమాండ్లను వినిపించేందుకు సిఎంతో మరోసారి చర్చలుజరపాల్సిన అవసరం ఉందని వైద్యులు చెపుతున్నారు.

సిఎం మమతతో మరోసమావేశాన్ని ఏర్పాటు చేయాలనికోరుతూ ప్రధాన కార్యదర్శిమనోజ్ పంత్‌కు మెయిల్‌పంపించినట్లు తెలిపారు. ఆసుపత్రి ప్రాంగణంలో వైద్యులకు కల్పించే భద్రతతోపాటు ప్రభుత్వం కేటాయించిన రూ.100 కోట్లను ఎలా ఖర్చుచేయాలనుకుంటున్నారనే అంశాలపై సమగ్రంగా చర్చించాలని పేర్కొన్నారు. కాగా జూనియర్ వైద్యురాలి హత్యాచారఘటన రాజకీయాలనుకుదిపేస్తోంది. ఈ ఘటనను నిరసిస్తూ ఆందోళన చేస్తున్న వైద్యులతో మమతాబెనర్జీ చర్చలుజరిపిన సంగతి తెలిసిందే. వైద్య విద్యార్థులు ఐదు డిమాండ్లలో మూడింటిని దీదీ అంగీకరించారు. ఆందోళనకారులు డిమాండ్ మేరకు కోల్‌కత్తా నగర పోలీస్ కమిషనర్ వినీత్ గోయల్‌పై వేటుపడింది. ఈ క్రమంలోనే నూతనకమిషనర్‌గా మనోజ్‌ఖుమార్ వర్మను నియమిస్తూ దీదీప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలోనే మరికొన్ని డిమాండ్లు వినిపించేందుకు మరోసారి సిఎంతో సమావేశం నిర్వహించాలని వైద్యులు కోరుతున్నారు.

# ఏకకాలంలో ఎన్నికలు ఆచరణకు అసాధ్యం



## ఇండియా కూటమిలోని 15 పార్టీల వ్యతిరేకత

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 18:** ఏకకాలంలో ఎన్నికల నిర్వహణను దేశంలోని 15 రాజకీయ పార్టీలు వ్యతిరేకించాయి. కాంగ్రెస్‌తోపాటు కూటమిలోని ఇతర పార్టీలు కూడా కొన్ని తీవ్రంగా వ్యతిరేకించాయి. కాంగ్రెస్ తన వైఖరినిచెపుతూ ఇది ఎంతమాత్రం ఆచరణసాధ్యం కాదని ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే అన్నారు. వచ్చేనెలలో జరిగే హర్యానా ఎన్నికలకోసం పార్టీమేనిఫెస్టోను విడుదలచేస్తూ ప్రజల దృష్టిని మరల్చేందుకు బిజెపి ఆధ్వర్యంలోని ఎన్డీయే సర్కారుచేస్తున్న కొత్తకుట్ర అని వ్యాఖ్యానించారు. దేశప్రజలు ఈ పద్ధతిని ఎంతమాత్రం ఆమోదించరని ఆయన అన్నారు. ఎన్నికలు వచ్చినపుడల్లా వారికి సమస్యలు కనిపించవని అందువల్లప్రజల దృష్టిని మరల్చేందుకు ఇలాంటివి తెరపైకి తెస్తుంటారని ఖర్గే ఎద్దేవాచేసారు. గతవారంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పిచిదంబరం కూడా ఏకకాలం ఎన్నికలు ఆచరణ సాధ్యం కాదని వాదించారు. ప్రస్తుత రాజ్యాంగ వ్యవస్థలో ఒకే ఎన్నిక ఒకేదేశం ఎట్టిపరిస్థితుల్లోను అమలుచేయలేరని ఇందుకు సంబంధించి కనీసం ఐదు రాజ్యాంగ సవరణలు అవసరం అవుతాయన్నారు. ఇతర పార్టీలపరంగా సమాజ్ వాదిపార్టీ, తృణమూల్‌కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీలుకూడా ఈ ఏకకాలం ఎన్నికలను వ్యతిరేకిస్తున్నాయి. తమిళనాడులోని డిఎంకె అయితే గత లోక్‌సభ ఎన్నికల్లోనే అధినేత స్టాలిన్‌మాట్లాడుతూ ఇండియా కూటమి అధికారంలోకి వస్తే ఒకదేశం ఒకే ఎన్నిక విధానాన్ని రద్దుచేస్తుందని అన్నారు. రెండునెలల తర్వాత టిఎంసి అధినేత్రి బెంగాల్ సిఎం మమతా బెనర్జీ కూడా రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని మార్చివేసేందుకు ఎన్డీయే కుట్రచేస్తోందని ఆరోపించారు.

అలాగే కొన్నిప్రాంతీయ పార్టీలు కూడా కొంత ఆందోళన వ్యక్తంచేసాయి. పరిమిత వనరులున్న తమ పార్టీలకు ఎన్నికల వ్యయం అధికం అవుతుందని, ఓటర్లకు ప్రధాన సమస్యలను ప్రస్తావించలేనిపరిస్థితి వస్తుందని, కేవలం జాతీయ స్థాయి సమస్యలు లోక్‌సభ ఎన్నికలకే పరిమితం అవుతాయని వాదిస్తున్నాయి. అలాగే మరింత సంఖ్యలో ఇవిఎంలను కొనుగోలుచేయాలని, ఇందుకు సంబంధించి ప్రతి 15 ఏళ్లకోసారి పదివేలకోట్లు వ్యయం అవుతుందని చెపుతోంది. ఒకేదేశం ఒకే ఎన్నిక అంటే దేశంలోని ఓటర్లు అందరూకూడా లోక్‌సభ, అసెంబ్లీ, స్థానిక సంస్థలకు ఒకేసారి ఓటుహక్కు వినియోగించుకుంటారు. ఏకకాలంలో అంటే ఒకే సంవత్సరంలో మాత్రమే ఎన్నికలప్రక్రియముగుస్తుంది. ప్రస్తుతం కొన్ని రాష్ట్రాల్లో కొత్తప్రభుత్వాలు ఏర్పడ్డాయి. ఆంధ్రప్రదేశ్, సిక్కిం, ఒడిశా రాష్ట్రాలు కొత్తప్రభుత్వాలతో ఉన్నాయి. అలాగే ఇప్పటికే దేశం మొత్తం ఏప్రిల్,జూన్‌నెలల్లో లోక్‌సభ ఎన్నికలు పూర్తిచేసింది. ఇక వచ్చేనెలలో హర్యానా ఎన్నికలు జరుగుతాయి. జార్ఖండ్, మహారాష్ట్రలు కూడా ఈ ఏడాదిలోనే ఎన్నికలుజరగాలి. జమ్ము కాశ్మీర్‌లో ఇప్పటికే ఎన్నికలప్రక్రియ ప్రారంభం అయింది. మిగిలిన రాష్ట్రాలు ఐదేళ్లకాలం సైకిల్‌ను అనుసరించాలి. కర్ణాటక, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తెలంగాణ రాష్ట్రాలు ఇప్పటికే ఓటింగ్ పూర్తిచేసుకున్నాయి. ఇపుడు విపక్షాలకు ఈ అంశాలే ప్రధాన అస్త్రాలుగా మారాయి. ఎన్నికైన ప్రభుత్వాల కాల వ్యవధిని కూడా కట్‌చేయడం వల్ల ఆరాష్ట్రాలకు అదనపు భారం పెరుగుతుందని వాదిస్తున్నాయి. నాలుగింటిలో బిజెపి మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో అధికారంలోకి వస్తే కాంగ్రెస్ పార్టీ కర్ణాటక తెలంగాణల్లో అధికారంలోకి వచ్చింది. ఈ రాష్ట్రాలు వచ్చే 2028లో మాత్రమే మళ్లీఎన్నికలకు వస్తాయి.

# రాహుల్ గాంధీ హత్యకు కుట్ర

## - అజయ్ మాకెన్ ఆరోపణ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 18:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హత్యకు కుట్ర జరుగుతోందని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. ఈ మేరకు పలువురు బిజెపి నేతలపై బుధవారం ఢిల్లీలోని తుగ్లక్ రోడ్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అజయ్ మాకెన్ ఫిర్యాదు ప్రతిని కేంద్ర ఎన్నికల సంఘానికి పంపారు. రాహుల్‌గాంధీని ఉగ్రవాదిఅని సంభోధిస్తూ పలువురు ఎన్డీఎ నేతలు వారి మిత్ర పక్షాలు ఆయనపై దాడి చేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారు. రాహుల్ పేదలు, దళితులు, మహిళలు, విద్యార్థుల సమస్యలపై కేంద్రాన్ని నిరంతరం ప్రశ్నిస్తున్నారు. వారి సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నారు. ప్రజల్లో అశాంతి నెలకొనేలా చేయడానికి కుట్రలు పన్నుతున్నారు అని ఫిర్యాదులో పేర్కొన్నారు. సెప్టెంబరు 11న రాహుల్‌పై బహిరంగ బెదిరింపులకు పాల్పడిన బిజెపినేత తర్వేందర్ సింగ్ మార్వా, రైల్వేశాఖ సహాయ మంత్రి రవ్‌నీత్ బిట్టు, శివసేనఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్‌ల పేర్లను ఫిర్యాదులో పేర్కొన్నారు. రాహుల్ గాంధీ నాలుకను ఎవరైనా కోసేస్తే వారికి రూ.11 లక్షల రివార్డు అందిస్తానంటూ ఇటీవల మహారాష్ట్రలోని బుల్దానా నియోజకవర్గ శివసేన ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.

# కేరళలోమరో ఎంపాక్స్‌కేసు నమోదు

**మలప్పురం(కేరళ), సెప్టెంబరు 18:** ప్రాణాంతకంగా మారుతున్న మంకీపాక్స్ వ్యాప్తి ఇప్పటికే పలు దేశాలను కలవరపెడుతోంది. ఇప్పటికే ఒక కేసు వెలుగులోకి రావడం వాటిపై కట్టడిచర్యలు చేపట్టిన ఆరోగ్యశాఖకు ఇపుడుమరోకేసు కూడా నమోదుకావడంతో ఆందోళన పెరిగింది. యుఎఇ నుంచి వచ్చిన 38ఏళ్ల వ్యక్తికి ఈ వైరస్ సోకినట్లు కేరళ ఆరోగ్య శాఖ వెల్లడించింది. మలప్పురం జిల్లాకు చెందిన వ్యక్తి మంకీపాక్స్ లక్షణాలతో ఆసుపత్రిలోచేరి చికిత్సపొందుతున్నాడని ఆరోగ్యశాఖమంత్రి వీణాజార్జ్ ఫేస్‌బుక్ వేదికగా వెల్లడించారు.

విదేశాలనుంచి వచ్చే ఎవ రైనా మంకీపాక్స్ లక్షణాలు కనబడితే వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని, త్వరగా చికిత్స పొందాలని ఆమె విజ్ఞప్తిచేసారు. బాధితుడు ఈ లక్షణాలను ముందుగానే గుర్తించి తన కుటుంబం నుంచి ఐసొలేట్ అయ్యాడని తెలిపారు. ప్రస్తుతం మంజేరి వైద్యకళాశాలలో చికిత్సపొందుతున్నట్లు ఆరోగ్యశాఖ తెలిపింది.

ఆతడి నమూనాలను పరీక్షలకు పంపించగా మంకీపాక్స్ పాజిటివ్ లక్షణాలు నిర్ధారణ అయ్యాయని ఆరోగ్యమంత్రి వీణాజార్జ్ వెల్లడించారు.

# లాలూప్రసాద్, తేజస్వికి ఢిల్లీ కోర్టు సమన్లు



**పాట్నా, సెప్టెంబర్ 18:** మనీలాండరింగ్ కేసులో లాలూ ప్రసాద్ యాదవ్, తేజస్వినీ యాదవ్‌కు ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు సమన్లు జారీ చేసింది. ఆర్జేడి అధినేత లాలూప్రసాద్ యాదవ్ రైల్వే మంత్రిగా ఉన్న సమయంలో జరిగిన భూమికి ఉద్యోగం కుంభకోణంతో సంబంధమున్న మనీలాండరింగ్ కేసులో ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు లాలూకు సమన్లు జారీచేసింది. ఎకె ఇన్ఫోసిస్ లిమిటెడ్‌కు డైరెక్టర్ ప్రతాప్ యాదవ్‌కు, మరికొందరికి న్యాయస్థానం సమన్లు పంపింది. అక్టోబరు 7 లోపు తమ ముందు హాజరుకావాలని ఆదేశించింది. 2004 నుంచి 2009 మధ్య లాలూ రైల్వే మంత్రిగా ఉన్న సమయంలో భారతీయ రైల్వేలో గ్రూప్ డి ఉద్యోగాల నియామకాల్లో అవకతవకలు జరిగినట్లు సిబిఐ అభియోగాలు నమోదు చేసింది. ఇదే వ్యవహారంపై నగదు అక్రమ చెలామణి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసిన ఇడి గతేడాది మార్చిలో ఢిల్లీ, బీహార్, ముంబయిలలో మొత్తం 25 చోట్ల సోదాలు చేపట్టింది.

అనంతరం లాలూ కుటుంబ సభ్యులు ముగ్గురితోపాటు మరో ఇద్దరు వ్యక్తులు, రెండు సంస్థల పేర్లతో చార్జిషీట్‌ను దాఖలు చేసింది. లాలూ సతీమణి, బీహార్ మాజీ సిఎం రబ్రీదేవి, కుమార్తెలు ఎంపి మీసాభారతి, హేమాయాదవ్, లాలూ కుటుంబ సన్నిహితుడు అమిత్ కత్యాల్, రైల్వే ఉద్యోగి, లబ్ధిదారుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న హృదయానంద్‌లతో పాటు ఎకె ఇన్ఫోసిస్టమ్స్, ఎబి ఎక్స్‌పోర్ట్స్‌లపై అభియోగాలు మోపింది.

# అధికార నివాసాన్ని వీడనున్న కేజ్రివాల్

## ఆయన భద్రతపై ఆప్ ఆందోళన

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 18:** ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. దీంతో ఆయన అధికార నివాసాన్ని ఖాళీ చేయనున్నారు. ఇంటితో పాటు అన్ని రకాల సౌకర్యాలను వదులుకునేందుకు సిద్ధమయ్యారని ఆప్ ఎంపి సంజయ్‌సింగ్ వెల్లడించారు. దీంతో ఆయన భద్రతపై పార్టీ నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వారం రోజుల్లోగా కేజ్రీవాల్ అధికార నివాసాన్ని ఖాళీ చేయనున్నారు. అంతేకాకుండా ప్రభుత్వం కల్పించిన అన్ని రకాల వసతులను వదులుకునేందుకు ఆయన సిద్ధమయ్యారు. కొత్త ఇంటి కోసం అన్వేషణ జరుగుతోంది. కేజ్రీవాల్ ప్రజల మనిషి, ఆయన ఢిల్లీవాసులతో కలిసి జీవించాలని అనుకుంటున్నారు. ప్రస్తుతం ఉంటున్న నివాసం ఆయనకు సరైన భద్రత కల్పిస్తోంది. ఇప్పుడు ఆయన బయటకు రాబోతున్నారు. కేజ్రీవాల్ భద్రతపై మేమంతా ఆందోలన చెందుతున్నాం అని సంజయ్‌సింగ్ పేర్కొన్నారు. కేంద్రంలోని మోడీ సర్కార్‌పై ఆప్ నేత విమర్శల బాణాలు ఎక్కుపెట్టారు. కేజ్రీవాల్ రాజీనామాపై ఢిల్లీ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆయన రాజీనామా చేయాల్సిన అవసరం ఏముందని ప్రశ్నిస్తున్నారు. ఆయన అవినీతిపరుడంటూ పరువు తీసేందుకు బిజెపి రెండేళ్లుగా ప్రయత్నిస్తోంది. తప్పుడు ఆరోపణలతో కేజ్రీవాల్‌ను జైలుకు పంపింది అని ఆరోపించారు. కాగా ఢిల్లీ మద్యం విధానం కేసులో మనీలాండరింగ్ ఆరోపణలపై సిఎం కేజ్రీవాల్ అరెస్టయిన విషయం తెలిసిందే. ఇటీవల తీహార్ జైలు నుంచి విడుదలైన ఆయన సిఎం పదవికి రాజీనామా చేస్తానని ప్రకటించారు. దీంతో ఆప్‌నేతలంతా ఢిల్లీ మంత్రి అతిశిని సిఎంగా ఎన్నుకున్నారు. ఈ క్రమంలోనే లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనాకు కేజ్రీవాల్ తన రాజీనామా లేఖను అందచేశారు. పదవి నుంచి వైదొలగడంతో అధికార నివాసాన్ని ఖాళీ చేయనున్నారు. కొత్తనివాసంకోసం కుటుంబసభ్యులు వెతుకుతున్నట్లు తెలుస్తోంది. కేజ్రీవాల్ భద్రతపై ఆప్ ఆందోళన వ్యక్తం చేస్తోంది.

19-9Pg6exHMNWJQE.qxd:19-9Pg6exHMNWJQE.qxd 01/01/01 9:34 AM Page 1



# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల మార్గదర్శకాలపై కసరత్తు

## రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడి



**విజయవాడ సెప్టెంబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల మంజూరుకై ఎటువంటి మార్గదర్శకాలను అనుసరించాలనేదానిపై కసరత్తు చేస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడించారు. ఇళ్ల స్థలాల మంజూరు ఎలా చేయాలి ఎంత అనుభం ఉన్న వారికి చేయాలి. ఎంత భూమిని చేయాలి. ఇళ్ల స్థలం ఇవ్వాలాలేదా ఇల్లు కట్టించి ఇవ్వాలా అనేఅంశాలపై కసరత్తు చేస్తున్నట్లు చెప్పారు. త్వరలోనే జర్నలిస్టుల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి వారి అభిప్రాయాలు కూడా తీసుకుంటామని చెప్పారు. ముందుగా ఎంత మంది జర్నలిస్టులు మంత్రి అనగానిని కలిశారు. నవ్యాంధ్ర ఏర్పడిన తర్వాత ఒక్కసారి కూడా జర్నలిస్టులకు ఇల్ల స్థలాలు ఇవ్వలేదని ఈ సారైనా మంజూరు చేయాలని సీనియర్ జర్నలిస్టులు కోరారు. గత టీడీపీ ప్రభుత్వం అమరావతిలో జర్నలిస్టులకు 30 ఎకరాల స్థలం కేటాయించిందనీ, కానీ గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఆ భూ కేటాయింపు జరగలేదని తెలిపారు.

కాగా మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పందిస్తూ జర్నలిస్టు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, మార్గదర్శకాల రూపకల్పనపై కసరత్తు పూర్తయిన వెంటనే మంజూరుపై నిర్ణయం తీసుకుంటామని హామీనిచ్చారు.

# ప్రేమించి పెళ్లి చేసుకుంటే ప్రాణమే తీసింది!

**- భర్తను కత్తెరతో పొడిచి చంపేసిన భార్య - అక్రమ సంబంధానికి అడ్డుపడటమే ఆయన చేసిన నేరం**

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:** ప్రాణంగా ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్యే భర్తను అమానుషంగా కత్తెరతో గుండెల్లో పొడిచి చంపిన ఉదంతం తూర్పుగోదావరి జిల్లా ఉ ండ్రాజవరం మండలం సూర్యారావుపాలెం పంచాయతీ రెడ్డి చెర్వు గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. చింతలపూడి శ్రీనివాసరావు అనే వ్యక్తిని అతని భార్య చింతలపూడి రాణి పొట్ట పై భాగంలో కత్తెరతో పొడిచి చంపింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలో వినాయక చవితి సందర్భంగా బుధవారం అన్న సంతర్పణకు ఏర్పాట్లు చేస్తున్నారు. రాత్రి 11.30 గంటల సమయంలో చింతలపూడి శ్రీనివాసరావు తన భార్య రాణి తనను కత్తెరతో పొడిచేసిందని ఇంట్లో నుండి కేకలు వేసుకుంటూ బయటకు పరిగెత్తుకు రావడం జరిగింది. అక్కడే ఉన్న స్థానికులు వెంటనే తణుకు ఆసుపత్రికి తీసుకువెళ్లారు. వివరాల కోసం ఆధార్ కార్డు తీసుకోవడం కోసం ఇంటికి వెళ్తే, అతని భార్య రాణి ఇంటి లోపల గడియ వేసుకుని ఇంట్లో రక్తం మరకలు తుడుచుకుంటూ గడియ తీయకపోతే సమీప బంధువులు బలవంతంగా తలుపు తెరచి శ్రీనివాసరావు ఆధార్ కార్డు తీసుకోవడం జరిగింది. శ్రీనివాసరావు 15 ఏళ్ళ క్రితం రాణిని ప్రేమించి కులాంతర ప్రేమ వివాహం చేసుకున్నాడు. వీరికి ఒక అబ్బాయి ఇద్దరు ఆడపిల్లలు సంతానం. సొంత ఇల్లుల , శ్రీనివాసరావు దుబాయ్‌లో ఉద్యోగం చేసుకుంటూ ఉండేవాడు. ఎనిమిది నెలల క్రితం ఊరికి తిరిగి రావడం జరిగింది. శ్రీనివాస్ వ్యక్తిగతంగా సౌమ్యుడు అని, ఎటువంటి దురలవాట్లు లేవని, అతను ఇక్కడ ఉన్నప్పుడు ఇంట్లో అన్ని పనులు తానే చూసేవాడని, చుట్టప్రక్కల వాళ్లు చెబుతున్నారు. భర్త ఊళ్ళో లేనప్పుడు రాణి వేరే వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకున్న విషయం ఇటీవల శ్రీనివాస్‌కు తెల్సింది. తండ్రి ఇంట్లో లేనప్పుడు ఎవరో వ్యక్తి తరచుగా ఇంటికి వస్తున్న విషయం పిల్లలు తండ్రికి చెప్పారు. ఈ విషయంపై గత రెండు నెలలుగా భార్యభర్తలు మధ్య మనస్పర్థలు రావడం జరిగింది. శ్రీనివాస్ మరోమారు దుబాయ్ వెళ్లే ప్రయత్నంలో ఉన్నాడు. అంతలోనే ఈ సంఘటన జరగడం, శ్రీనివాసరావు మృతి చెందడం అక్కడి వారిని దిగ్భ్రాంతికి గురిచేసింది.

రాణి వ్యవహారం పట్ల స్థానికులు మండి పడుతున్నారు. ఆమె అక్రమ సంబంధం కారణంగా అమాయక భర్తను పొట్టన పెట్టుకుందని అటువంటి వ్యక్తిని కఠినంగా శిక్షించాలని గ్రామస్థులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నిడదవోలు సిఐ వి.శ్రీనివాసరావు, ఉండ్రాజవరం ఎస్సై శ్రీనివాసరావు తెలిపారు.

# నల్లబ్యాడ్జీలతో విధులు నిర్వర్తిస్తున్న రైల్వే డీజిల్ షెడ్ కార్మికులు

## సమస్యలు పరిష్కారం అయ్యేవరకు తగ్గేదేలేదు..

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త** తమ న్యాయమైన సమస్యలు పరిష్కారమయ్యే వరకు తమ పోరాటాన్ని విరమించే ప్రసక్తే లేదని రైల్వేకార్మిక సంఘాలు ముక్తకంఠంతో తేల్చిచెప్పాయి. దక్షిణ మ ధ్య రైల్వే గుంతకల్లు డీజిల్ షెడ్డులో సుమారు 550కి పైగా కార్మికులు పని చేస్తుండగా వీరిలో దాదాపు డెబ్బై మందికిపైగా మహిళా కార ఇమకులు కూడా పని చేస్తున్నారు. షెడ్‌ను విద్యుదీకరించడంతో విద్యుత్ రైలింజనర్ల సంఖ్య 180 వరకు చేరింది. కొత్తగా నిర్మించిన విద్యుత్‌లోకో షెడ్డులో ఇంజన్‌లను మరమ్మత్తులు చేసేందుకు సరైన యాంత్రిక, సాంకేతిక పరికరాలు, వస్తు సామాగ్రి (టూల్స్, మెటీరియల్స్) డిమాండుకు సరిపడినంతగా లేకపోవడం కార్మికులు ఎలాగలా నెట్టుకొస్తున్నారు. అలాగే కార్మికులకు సంబంధించిన మౌలిక సదుపాయాల కల్పన అవసరాలకు తగినంతగా లేకపోవడాన్ని పలు దఫాలుగా యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లిన యాజమాన్యం నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో పోరుబాట అనివార్యం అయిందని డీజిల్ షెడ్ కార్మికులు, కార్మిక సంఘాలు పేర్కొంటున్నాయి. మూడు రోజులుగా నల్లబ్యాడ్జీలు ధరించివిధులకు హాజరవుతున్నారు. మూడు రైల్వే కార ఇమక సంఘాలకు చెందిన ప్రతినిధులు, అధిక సంఖ్యలో కార్మికులు మాట్లాడుతూ.. డీజిల్ షెడ్‌కార్మిక సమస్యలను పరిష్కరించేందుకు పర్సనల్ విభాగం క్లరికల్ సిబ్బందిని సంబంధత అది కారులు వెనక్కి తప్పించు కోవడం ఎంత వరకు న్యాయమని కార్మికులు ప్రశ్నిస్తున్నారు. గత మూడేళ్లుగా విద్యుత్ లోకో ఇంజన్లను మరమ్మత్తులు చేస్తు న్నామని కానీ యాజమాన్యం పూర్తి స్థాయిలో మరమ్మత్తులు చేసేందుకు సరైన యాంత్రిక సాంకేతిక పరికరాలు వస్తు సామాగ్రి టూల్స్ మెటీరియల్స్ డిమాండ్‌కు సరిపడినంతగా సమకూర్చడం లేదని ఆరోపిస్తున్నారు. విద్యుత్ లోకో షశ్రీడ్డులో క్రేసన్లు మొరాయిస్తున్నాయని, డీజిల్ షెడ్ నుంచి విద్యుత్ లోకో షెడ్డుకు వెళ్లే మార్గంలో రోడ్లు, సరిగ్గా లేవని, వీధిలైట్లు కూడా లేకపోవడం రాత్రి వేళల్లో విధులు నిర్వర్తించాలంటే భయం భయంతోనే పని చేస్తున్నామన్నారు. వర్షాకాలంలో పిట్ లైన్‌లలో వర్షపు నీరు, డ్రైనేజీతో నిండిపోతున్నాయని వాటిలో ఎలా పని చేయాలని, తాగునీరు, వాష్ రూములు, హ్యాండ్ వాష్ వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలని కోరారు. మధ్యాహ్న భోజన సమయాన్ని గంట సమయం మాత్రమే ఇస్తున్నారని మరో అరగంట పెంచానలి



నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరైన డీజిల్ షెడ్ కార్మికులు

కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. తాము తమ న్యాయమైన డిమాండ్ల గురించి అడుగుతుంటే యాజమాన్యం నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తోందని కార్మికులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. స్థానిక డీజిల్ షెడ్‌లో నెలకొన్న సున్నితమైన సమస్యలను పరిష్కరించే విషయంలో యాజమాన్యం అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరితో సమస్యలు మరింత జఠిలంగా చేస్తున్నదని కార్మిక సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా డీజిల్ షెడ్ కార్మిక సంఘాల ప్రతినిధులతో సంప్రదింపులు, చర్చలు జరిపి కార్మికుల అభిప్రాయాలను తెలుసుకుని సున్నితమైన సమస్యలను సానుకూలంగా పరిష్కరించేందుకు డీజిల్ షెడ్ యాజమాన్యం దృష్టి సారించవలసిన అవసరం ఎంతైనాఉంది.

# 'స్కిట్ ఇంజనీరింగ్ కళాశాల' పునఃప్రారంభానికి చర్యలు, ప్రత్యేక కమిటి నియామకం





**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 18 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా 1999లో దేవాదాయశాఖ ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన స్కిట్ ఇంజనీరింగ్ కళాశాల పదేళ్ళ పాటు సమర్థవంతంగా ఉమ్మడి రాష్ట్రంలో అత్యుత్తమ కళాశాలల జాబితాలో ఉండగా 2009 నుంచి వివిధ కారణాలతో మూతదిశగా అ డుగులేసి 2019 నాటికి పూర్తిగా మూత పడింది. తరువాత ఐదేళ్ళు పరిపాలించిన ప్రభుత్వం పాలకులు పట్టించుకోలేదు. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన ఉమ్మడి ప్రభుత్వం కళాశాలను పునఃప్రారంభానికి చర్యలు తీసుకుంది. 2017లో అప్పటి మంత్రి శాసనసభ్యుడు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి జెఎన్‌టియుకుఅప్పగించుటకు ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనను ప్రస్తుత ఎంఎల్ఏ బొజ్జల సుధీర్‌రెడ్డి ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. బుధవారం విజయవాడలో ప్రత్యేక సమావేశం జరిగింది.

**ప్రత్యేక కమిటి ఏర్పాటు:** శ్రీకాళహస్తిలో మూత పడ్డ స్కిట్ ఇంజనీరింగ్ కళాశాల మనుగడకు అనంతపురంలోని జెయన్‌టియుకు అప్పగించేందుకు నివేదికలను తయారు చేయుటకు ప్రత్యేక కమిటిని నియమిస్తూ ఉత్తర్వులు జారి చేసింది. నలుగురు సభ్యులతో కూడిన కమిటిని నియమిస్తూ జిఓ ఆర్‌టి నెంబర్ 140 తేది 14.09.2024లో ఉత్తర్వులు జారి చేసారు. శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి చొరవను పలువురు అభినందిస్తున్నారు. ఈ నెల 20 లోపల నివేదికలను ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు బుధవారం విజయవాడలో ఉన్నత విద్యాశాఖ వైస్ చైర్మెన్ ప్రభుత్వం నియమించిన కమిటి కన్వీనర్ రామ్‌మనోహర్, కార్యదర్శి నజీర్ అహమ్మద్, శ్రీకాళహస్తి స్కిట్ కళాశాల ప్రిన్సిపల్ దేవేంద్రనాథ్‌రెడ్డిలను పిలించి కళాశాలకు సంబంధించిన 'డాక్యుమెంటేషన్' ఎలా చేయాలి? ఏ ఏ అంశాలను పొందుపరచాలి? కళాశాల స్థలం ఎంత? భవనాలు ఎప్పుడు నిర్మించారు? ఇక్కడ ఆస్తుల వివరాలతో కూడిన సమాచారాన్ని సిద్ధం చేయాలని కళాశాల ప్రిన్సిపల్ దేవేంద్రనాథ్‌రెడ్డికి దిశ దెశ నిర్దేశం చేసారు.

**కళాశాల పూర్వవైభవానికి ఎంఎల్ఏ చొరవ:** స్కిట్ ఇంజనీరింగ్ కళాశాలకు పూర్వవైభవం తీసుకురావటానికి శాసనసభ్యుడుబొజ్జల సుధీర్‌రెడ్డి చొరవ చూపారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా 1999లో ప్రారంభించిన స్కిట్‌ఇంజనీరింగ్ కళాశాల మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. గత వైకాపా పాలనలో ప్రైవేటు నిర్వాహకులకు, జెయన్‌టియుకు అప్పగించాలనే పరిశీలనలే తప్ప ప్రభుత్వం నుంచి స్పందన లేదు. అయితే గతంలో శాసనసభ్యుడు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి ఈ కళాశాలను అనంతపురంలోని జెయన్‌టియుకు అప్పగించుటకు ప్రభుత్వం ద్వారా ప్రయత్నించారు. కానీ జెయన్‌టియు వారు ఆస్తులను 99 సంవత్సరాల లీజుకు ఇవ్వాలని, అలాగే ప్రస్తుతం ఉన్న సిబ్బంది అవసరం లేదంటూ నిబంధనలు పెట్టడంతో ఈ ప్రతిపాదన మరుగున పడింది. అయితే శ్రీకాళహస్తీశ్వరాలయ దేవస్థానంకు సంబంధించిన ఆస్తులను గత పాలకులు ప్రైవేటు వ్యక్తులకు 99 సంవత్సరాల లీజుకు కట్టబెట్టారు. కానీ ఎందుకో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే స్కిట్ కళాశాలకు సంబంధించి ప్రభుత్వ స్థాయిలో ఫైళ్ళను కదలించలేక పోయారు. ప్రస్తుత శాసనసభ్యుడు బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి తన తండ్రి ఆశయ సాధనకు స్కిట్ కళాశాల మనుగడ కోసం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. వెంటనే ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. ఈ కళాశాల ఫైళ్ళను పరిశీలించిన ప్రభుత్వం నలుగురు సభ్యులతో కూడిన కమిటిని నియమించారు. ఈ కమిటి చైర్మెన్‌గా రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ వైస్ చైర్మెన్ రామ్‌మనోహర్‌ను నియమించారు. కార్యదర్శి నజీర్ అహమ్మద్ కన్వీనర్‌గా దేవాదాయశాఖ కమిషనర్, అనంత జెయన్‌టియు రిజిస్ట్రార్ సభ్యులుగా నియమించారు. సమగ్ర నివేదికలను ఈ నెల 20లోపల ప్రభుత్వానికి సమర్పించాలని సత్వర చర్యలు తీసుకొనుటకు సహకరించాలని ప్రభుత్వం ఆదేశించారు. దాంతో కమిటి వచ్చే లోపల సమగ్ర నివేదికను తయారు చేయుటకు అవసరమైన సమాచారాన్ని సిద్ధం చేయాలని బుధవారం విజయవాడలో జరిగిన సమావేశంలో ఉన్నతాధికారులు కళాశాల ప్రిన్సిపల్‌ను ఆదేశించారు.



ప్రత్యేక రథంపై నుండి భక్తులను అనుగ్రహిస్తున్న శ్రీ స్వామి అమ్మవార్లు

# దసరా ఉత్సవాల్లో సామాన్యభక్తులకు పెద్దపీట: కలెక్టర్ జి. సృజన


**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 18, ప్రభాత'వార్త' :** దసరా ఉత్సవాల ఏర్పాట్లు ముమ్మరమయ్యాయి. అక్టోబర్ 3నుండి 12 వరకు దుర్గమ్మ వారు పలు అవతారాలతో భక్తులను అనుగ్రహించే శుభఘడియలకోసం అన్ని శాఖల అధికారులు ఏర్పాట్లు సమన్వయంతో చేస్తున్నారు. ఈసందర్భంగా కలెక్టర్ డా. జి. సృజన నేతృత్వంలో బుధవారం విజయవాడలోని కలెక్టరేట్‌లో పింగళి వెంకయ్య సమావేశమందిరంలో ఎమ్మెల్యే సుజనా చౌదరి, నగర సిపి ఎస్‌వి రాజశేఖర్‌బాబు, పలు శాఖలకు సంబంధించిన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లు జరుగుతున్న తీరును సమీక్షించారు. పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు శరన్నవరాత్రి ఉత్సవాల విజయవంతం కోసం సమన్వయంతో పనిచేయాలని ఆదేశాలిచ్చారు. శ్రీ దుర్గామల్లేశ్వర సామివార్ల దేవస్థానం లో జరిగే శరన్నవరాత్రి ఉత్సవాల ఏర్పాట్లను త్వరితంగా చేయాలని ఆదేశించారు. సామాన్యభక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా సులభంగా దర్శనమయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. గతానుభవాలను దృష్టిలో వుంచుకుని పటిష్టబందోబస్తు చర్యలు, మెరుగైన సేవలందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతిరోజు లక్షమంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నామని ఆమేరకు ఏర్పాట్లు చేయాలన్నారు. మూలా నక్షత్రం రోజున శ్రీ అమ్మవారి జన్మదినం సందర్భంగా 3 లక్షల మందికి పైగా భక్తులు వచ్చే అవకాశముందని, ఈ మేరకు క్యూలైన్లలో భక్తులకు సౌకర్యాలందించాలన్నారు. మూలా నక్షత్రం రోజున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీ అమ్మవారికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్ర సమర్పణ చేస్తారని తగిన భద్రతా ఏర్పాటు చేయాలని ఆదేశాలిచ్చారు. ఎమ్మెల్యే సుజనా చౌదరి మాట్లాడుతూ రాష్ట్రం నలుమూలల నుండి శ్రీ అమ్మవారి దర్శనానికి వచ్చే లక్షలాది భక్తులకు సులభంగా దర్శనమయ్యేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ట్రాఫిక్‌ను ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ అవసరమైనంత మేర నియంత్రణా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాకు చెందిన పోలీస్ యంత్రాంగంతో పాటు ఇతరజిల్లాలకు చెంది 3,500 మంది పోలీసులను దసరా ఉత్సవాల్లో సేవలందించేలా చర్యలు తీసుకున్నామన్నారు. దుర్గాఘాట్ సమీపంలో వున్న కమాండ్‌కంట్రోల్ రూం ద్వారా ఉత్సవాలనిర్వహణను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలుతీసుకోవాలన్నారు. భక్తులనుండి సలహాలు సూచనలు పొందేందుకు వీలుగా ప్రత్యేక వెబ్‌సైట్‌ను రూపొందించాలని ఆదేశించారు. వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులు, విఐపిలు, వివిఐపిలకు ప్రత్యేక టైంస్లాట్‌లను కేటాయించి వారికి ముందుగా తెలిపి ఆయా సమయాల్లోనే దర్శనం కలిగించే చర్యలు తీసుకుంటే సామాన్యభక్తులకు శ్రీ అమ్మవారి దర్శనంలో ఎటువంటి ఇబ్బందులుండవని సూచించారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు మాట్లాడుతూ ఈ ఉత్సవాల్లో శ్రీ అమ్మవారు అక్టోబర్ 3వ తేదీన శ్రీ బాలా త్రిపుర సుందరీదేవి, 4న శ్రీ గాయత్రి మాత, 5న అన్నపూర్ణాదేవి, 6న శ్రీ లలిత త్రిపుర సుందరీ దేవి, 7న శ్రీ మహాచండీదేవి, 8న శ్రీ మహాలక్ష్మి దేవి, 9న శ్రీసరస్వతి దేవి(మూలా నక్షత్రం), 10 శ్రీ దుర్గాదేవి, 11న శ్రీ మహిషాసుర మర్ధిని దేవి, 12న శ్రీ రాజరాజేశ్వరి దేవి అవతారాలతో దర్శనమిస్తారన్నారు. 9వ తేదీ మూలా నక్షత్రం రోజు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీ అమ్మవారి రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్ర సమర్పణ చేస్తారని తెలిపారు.



గిరి ప్రదక్షణంలో శ్రీ స్వామి అమ్మవార్ల కు ముందుగా కోలాటాలు, చెక్కభజనలు చేస్తున్న భక్తబృందాలు

# సియం సహాయనిధికి విరాళాల వెల్లువ

**విజయవాడ, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :** వరదలతో అతలాకుతలం అయిన కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాలోని వరద బాధితులకు సాయం అందించేందుకు దాతలు ముందుకు వస్తున్నారు. ఈమేరకు ప్రతిరోజూ సియం సహాయనిధికి పలువురు వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలు, విద్యాసంస్థల ప్రతినిధులు, ఇతరదాతలు చెక్కుల రూపంలో విరాళాలు ఇస్తూనే ఉన్నారు. బుధవారం రాష్ట్రముఖ్యమ ంత్రి నారా చంద్రబాబునాయుడును కలిసి పలువురు సియంసహాయనిధికి చెక్కుల రూపంలో విరాళాలు అందించారు. విరాళాలు అందించిన వారి వివరాలు ఇలా ఉన్నాయి.



సియం సహాయనిధికి విరాళాలను చంద్రబాబుకు అందిస్తున్న దాతలు

అల్ట్రాటెక్ సిమెంట్స్ డాక్టర్ వసంతరావు పాలపల్లి రూ.2కోట్లు, విశాఖపట్నం యంపి శ్రీభరత్(గీతం యూనివర్శిటి) కోటిరూపాయలు, రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చియ్యచౌదరి రూ.5లక్షలు, నియోజకవర్గ ప్రజల తరుపున రూ.83.44లక్షలు, భాగ్యనగర్ గ్యాస్ యండి రామ్మోహనరావు రూ.50లక్షలు, స్టీల్ ఎక్స్‌చేంజ్ ఇండియా లిమిటెడ్ మోహిత్ బన్సల్ రూ.50లక్షలు, ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, డాక్టర్ యం.పెద్దరత్తయ్య, నియోజకవర్గప్రజలు కలిపి రూ.35లక్షలు, ఆంధ్రప్రదేశ్ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోసియేషన్ డాక్టర్ విజయకుమార్ రూ.20లక్షలు, ఏపిఎస్ఆర్టీసి అద్దెబస్సుల యజమానుల అసోసియేషన్ ఎస్.వెంకటేశ్వరరెడ్డి రూ.24లక్షలు, చార్టెర్డ అకౌంటెంట్ గడ్డిపాటి సుధాకర్(గుంటూరు) రూ.20లక్షలు, మల్లవల్లి ఇండస్ట్రీస్ అసోసియేషన్ రూ.14.50లక్షలు, ఫ్యూచర్ కిడ్స్ స్కూల్ రాజమండ్రి వై.రఘుబాబు రూ.10లక్షలు, 108 ఉద్యోగుల సంఘం రూ.10లక్షలు, ఈస్ట్‌పాయింట్ గోల్ఫ్‌క్లబ్ రూ.10లక్షలు, రాయదుర్గం గార్మెంట్స్ అసోసియేషన్ అండ్ స్పాంజ్ ఐరన్‌ప్లాంట్స్ రూ.8.20లక్షలు, నెయ్యలకుల మత్యకారుల సంక్షేమసంఘం రూ.6.50లక్షలు, కిన్నెర మాల్యాద్రి కిన్నెరఫౌండేషన్ రూ.5లక్షలు, కె.వెంకటరెడ్డి ఎస్ఏఎస్ఆర్ ఇన్‌ఫ్రాలిమిటెడ్ రూ.5లక్షలు, ఓంశ్రీషిర్డీసాయిబాబా సేవాసమితి రూ.3లక్షలు, శ్రీనివాసాగార్మెంట్స్ రూ.3లక్షలు, వక్కా వరప్రసాద్ రూ.1.50లక్షలు, సాయిబాలాజీ స్పాంజ్ ఐరన్ ఇండియా లిమిటెడ్ రూ.1.11లక్షలు, ఆచార్య ఎన్‌జి.రంగా విశ్వవిద్యాలయం మాజీ వైస్‌చాన్సలర్ వి.దామోదర్‌నాయుడు, మైథిలి ఫౌండెషన్, వి.శకుంతలమ్మ, గుడ్లూరు శ్రీధర్, జెఆర్.మెటల్ చెన్నై, ఎస్ఎల్వీ స్టీల్స్ అండ్ అల్లాయిస్, రావూస్ ఎడ్యుకేషనల్ సొసైటీ, కొండారెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీలు లక్షరూపాయల చొప్పున విరాళాలు అందించారు.

# వరద బాధితులకు రాయదుర్గం గార్మెంట్ అసోసియేషన్ మూడు లక్షల రూపాయలు సిఎం రిలీఫ్ ఫండ్‌కు బహూకరణ

**- చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు**

**అనంతపురం, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త బ్యూరో** విజయవాడ వరద బాధితులను ఆదుకోవడానికి రాయదుర్గం నియోజకవర్గానికి చెందిన పలు వురు దాతలు ముందుకు వచ్చారని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తెలిపారు. అందులో భాగంగా గార్మెంట్స్ అసోషియేషన్ రూ.3 లక్షలను డిడి రూపంలో సిఎం సహాయ నిధికి అందించినందన్నారు. అలాగే వారితోపాటు పలువురు పరిశ్రమ యాజ మానులు కూడా సహాయం అందించారన్నారు. రాయదుర్గం నియోజకవర్గం తరపున ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, ముఖ్యమ ంత్రి నారా చంద్రబాబు నాయుడుకి బుధవారం మధ్యాహ్నం రూ.8.20 లక్షలను డిడిల రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం గార్మెంట్స్ అసోషియేషన్ అధ్యక్షులు టంకశాల హను మంతు, కెబి మురళీకృష్ణ, బిసా శ్రీని వాసులు, జి.నాగేంద్ర ప్రసాద్, మంత శ్రీనివాసులు పాల్గొన్నారు. అలాగే విజయవాడ సింగ్ నగర్‌లో ఉదయం 5వేల జీన్స్ ప్యాంట్లను స్థానిక ఎమ్మెల్యే బోండా ఉమ మహేశ్వరరావు ఆధ్వర్యంలో కలిసి వరద బాధితులకు అందజేశారు.

# వాస్తవాలు మాట్లాడితే ఉగ్రవాది అంటారా? :ఏపిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**- రాహుల్ గాంధీని టెర్రరిస్టు అన్న బిజెపి నేతలు - విజయవాడలో కాంగ్రెస్ పార్టీ ధర్నా - బిజెపి మతతత్వ పార్టీ అంటూ షర్మిల విమర్శలు**

**విజయవాడ.సెప్టెంబర్18, ప్రభాతవార్తప్రతినిధి:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పెద్ద టెర్రరిస్టు అంటూ బిజెపి, శివసేన(షిండే) పార్టీలకు చెందిన నేతలు చేసిన వ్యాఖ్యలపై ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల మండిపడ్డారు. వీరి వ్యాఖ్యలకు నిరసనగా విజయవాడలో కాంగ్రెస్ పార్టీ ధర్నా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో షర్మిల, మస్తాన్ వలి, జెడీ శీలం, కొలనుకొండ శివాజీ తదితరులు పాల్గొన్నారు. 'మోడీ కేడీ, మోడీ కిలాడి' అంటూ ఈ సందర్భంగా వీరు నినాదాలు చేశారు. షర్మిళ మాట్లాడుతూ రాహుల్ గాంధీపై బిజెపీ, శివసేన నేతల వ్యాఖ్యలను ఖండిస్తున్నానన్నారు. రాహుల్ గాంధీ వాస్తవాలు మాట్లాడితే టెర్రరిస్ట్ అంటారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ అని ఉగ్రవాదులకు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ బలయ్యారన్నారు. బిజెపి, శివసేన మతతత్వ పార్టీలని ఆ పార్టీల నేతలు మతం మంటలు రేపి అందులో చలి కాచుకుంటారని విమర్శించారు. రాహుల్ అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పే ధైర్యం బిజెపీకి ఉందా అని ప్రశ్నించారు. పలువురు కాంగ్రెస్ నాయకులు ఈ ఆందోళనలో పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అందుబాటులో ఉన్న ఇసుక 13,87,504 మెట్రిక్ టన్నులు

**రాష్ట్ర గనులు, అబ్కారీ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా**

**విజయవాడ సెప్టెంబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో బుధవారం నాటికి 24 ఇసుక నిల్వ కేంద్రాలలో 13,87,504 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉందని వాణిజ్య పన్నుల శాఖ ఛీఫ్ కమీషనర్ గనులు, అబ్కారీ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నిన్నటికి 6585 మెట్రిక్ టన్నుల ఇసుక కోసం రాష్ట్ర వ్యాప్తంగా 650 మంది దరఖాస్తు చేసుకోగా వీరందరితో పాటు పెండింగ్ లో ఉన్న 488 దరఖాస్తుదారులకు 6810 మెట్రిక్ టన్నుల ఇసుకను వెరసి మొత్తంగా 1138 దరఖాస్తుదారులకు 13395 మెట్రిక్ టన్నుల ఇసుకను సరఫరా చేసామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నెలకొన్న వాతావరణ పరిస్థితులు వరవ ప్రభావిత ప్రాంతాల వల్ల ఇసుక నిల్వలు తగ్గుముఖం పడుతున్నాయని, వర్షాకాలం ముగిసిన తరువాత ఇసుక నిల్వలకు కొరత ఉండబోదని మీనా తెలిపారు.

# వైఎస్సార్సీ జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష పథకం పేరు మార్పు

**ఎపి రీ-సర్వే ప్రాజెక్ట్ పేరుతో కార్యకలాపాలు**

**విజయవాడ,సెప్టెంబరు 18,ప్రభాతవార్త ప్రతినిధి:** భూముల రీ-సర్వేకు జగనన్న పేరును తొలగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్ రీ-సర్వే ప్రాజెక్ట్ పేరుతో కార్యకలాపాలు కొనసాగించేలా భూ పరిపాలన ప్రధాన కమీషనర్ పంపిన ప్రతిపాదనలకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. జగనన్న పేరు తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. భూముల రీ-సర్వేకు జగనన్న పేరు తొలగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్ రీ-సర్వే ప్రాజెక్ట్ పేరుతో కార్యకలాపాలు కొనసాగించేలా భూ పరిపాలన ప్రధాన కమీషనర్ పంపిన ప్రతిపాదనలకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. రెవిన్యూ శ్రాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సిసోడియా ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. దీని ప్రకారం వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష పథకం పేరుతో జరిగే కార్యకలాపాలను ఇకపై ఆంధ్రప్రదేశ్ రీ-సర్వే ప్రాజెక్ట్ పేరుతో నిర్వహించను న్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో ప్రభుత్వం భూముల రీ-సర్వే కొనసాగింపునకు సిద్ధమవుతున్నట్లుగా కనిపిస్తోంది. జగనన్న పేరుతో పంపిణీ చేసిన పట్టాదారు పాసు పుస్తకాల స్థానంలో పూర్వంలో మాదిరిగానే ఎవరి పేరు లేకుండా రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు ముద్రించే పనులు వివిధ దశల్లో ఉన్నాయి. రెవిన్యూ సర్వే శాఖలో సాధారణ బదిలీలను త్వరలో ముగించి రీ-సర్వే కొనసాగించే అవకాశాలున్నాయి. ఇందుకు మరో 2 వారాల వరకు సమయం పడుతుందని అంచనా వేస్తున్నారు.

## రాష్ట్రంలో వరదలను జాతీయ విపత్తుగా గుర్తించి, ప్రత్యేక నిధిగా రూ.10వేల కోట్లు కేటాయించాలి - సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ

**విజయవాడ,సెప్టెంబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో వరదలను జాతీయ విపత్తుగా గుర్తించేందుకు కేంద్రప్రభుత్వంపై ఏపీ సీఎం చంద్రబాబు వత్తిడి తీసుకుని రావాలని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కంకణాల నారాయణ డిమాండ్ చేసారు. బుధవారం రాష్ట్రానికి జాతీయ విపత్తు ప్రత్యేక నిధిగా ఏర్పాటు చేసి రూ.10వేల కోట్లను కేటాయించాలన్నారు. విపత్తులప్పుడు ఈ నిధులు వాడుకోవచ్చును అన్నానరు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సీపీఐ నాయకులతో కలిసి ఆయన పర్యటించారు..పాత రాజేశ్వరిపేటలో వరద బాధితులకు చీరలు, దుప్పట్లు, టవల్స్ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతే ప్రభుత్వం బుడమేరను యుద్ధ ప్రాతిపదికన ఆధునీకరించాలన్నారు. వరదల కారణంగా ముంపుకు గురైన ప్రాంతాల్లో ప్రజలు సర్వం కొల్పోయారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వరద ప్రభావిత ప్రాంతాల్లో రాత్రింబవళ్ళు తిరిగి బాధితులకు సహాయక చర్యలు చేపట్టడం సంతోషకరమన్నారు. వరద బాధితులకు ప్రభుత్వం ప్రకటించిన ఆర్థిక సాయం అందించాలి.

19-9P□g7exHMNWJQE.qxd:19-9P□g7exHMNWJQE.qxd 01/01/01 9:35 AM Page 1



## నేటితో డిగ్రీలో చేరడానికి ముగియనున్న గడువు

### స్పెషల్ డ్రైవ్ ఫేజ్‌లో 12,756 మందికి సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరంలో చేరడానికి నేటితో గడువు ముగియనుంది. దోస్త్-2024 ద్వారా స్పెషల్ డ్రైవ్ ఫేజ్‌లో సీట్లు పొందిన విద్యార్థులు కాలేజీల్లో చేరడానికి నేడు(గురువారం) తుది గడువు. ఈ నెల 16 వరకు ఉన్న గడువును కాస్త నేటి వరకు పొడిగించారు. స్పెషల్ డ్రైవ్ ఫేజ్‌లో 12,756 సీట్లను కేటాయిస్తూ ఈ నెల 12న దోస్త్ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. స్పెషల్ డ్రైవ్‌లో సీట్లు పొందిన విద్యార్థులు ఆయా కాలేజీల్లో చేండానికి ఈ నెల 13నుంచి 16 వరకు అవకాశమిచ్చారు. ఆయా కాలేజీల్లో చేరడానికి సోమవారంతో గడువు ముగియడంతో విద్యార్థుల విజ్ఞప్తుల మేరకు గడువును పొడిగించారు. ఇప్పటికే దోస్త్ ద్వారా మూడు విడతల్లో సీట్ల కేటాయింపు చేసిన అధి కారులు స్పెషల్ ఫేజ్‌లో మరోసారి సీట్ల కేటా యింపును చేపట్టారు. ఇవి పూర్తయిన తరువాత ఇంజనీరింగ్ కౌన్సెలింగ్‌లో సీట్ల కేటాయింపులు పూర్తయిన తరువాత ఇప్పుడు స్పెషల్‌డ్రైవ్‌లో సీట్లను కేటా యించారు. స్పెషల్ డ్రైవ్‌లో 13,093 మంది వెబ్ ఆప్షన్లను ఇవ్వగా వారిలో 12,756మందికి సీట్లను కేటాయించారు.

ఆప్షన్లు ఇచ్చిన వారిలో 337 మందికి సీట్లను కేటాయించలేదు. స్పెషల్ డ్రైవ్‌సీట్లను కేటాయించిన తరువాత వారికి కాలేజీల్లో చేరడానికి నేటివరకు అవకాశం కల్పించారు.

## అక్టోబర్ 3 నుంచి టాస్ టెన్త్, ఇంటర్ పరీక్షలు

### 9 వరకు రెండు సెషన్లలో కొనసాగింపు

### అక్టోబర్ 16 నుంచి 23 వరకు ప్రాక్టికల్ పరీక్షలు

### టైమ్ టేబుల్‌ను విడుదల చేసిన టాస్ డైరక్టర్ శ్రీహరి

**హైదరాబాద్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా నిర్వహించనున్న టెన్త్, ఇంటర్ పరీక్షలను అక్టోబర్ 3 నుంచి ప్రారంభించనున్నారు. అక్టోబర్ 16 నుంచి ప్రాక్టికల్ పరీక్షలను నిర్వహించనున్నట్టు తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ(టాస్) డైరక్టర్ పివి శ్రీహరి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు సంబంధించిన పూర్తి టైమ్ టేబుల్‌ను టాస్ డైరక్టర్ విడుదల చేశారు. టెన్త్, ఇంటర్ థియరీ పరీక్షలను అక్టోబర్ 3 నుంచి 9 వరకు రెండు సెషన్లలో నిర్వహించనున్నారు. ఉదయం సెషన్ 9 గంటల నుంచి 12 గంటల వరకు.. మధ్యాహ్నం సెషన్ 2.30 గంటల నుంచి 5.30 గంటల వరకు నిర్వహించనున్నారు. ప్రాకిక్టకల్ పరీక్షలను అక్టోబర్ 16 నుంచి 23 వరకు నిర్వహించనున్నట్టు టైమ్ టేబుల్‌లో ప్రకటించారు. టాస్ ద్వారా టెన్త్, ఇంటర్ పరీక్షల కోసం ఫీజును చెల్లించిన అభ్యర్థులు ఈ టైమ్ టేబుల్‌ను ఫాలోకావల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

## బిసి, ఇబిసి విద్యార్థుల నుంచి అక్టోబర్ 15 వరకు ఓవర్‌సీస్ దరఖాస్తులు

### ఈ నెల 15 నుంచే ప్రారంభమైన దరఖాస్తుల ప్రక్రియ

### వార్షికాదాయం రూ. 5 లక్షలు దాటరాదు

**హైదరాబాద్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని బీసీ, ఈబీసీ విద్యార్థులు విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించడం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహాత్మా జ్యోతిబాపూలే బీసీ ఓవర్సీస్ విద్యానిధి పథకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. అక్టోబర్ 15 వరకు దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నట్టు బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ ప్రకటించారు. ఈ నెల 15 నుంచే దరఖాస్తులను స్వీకరిస్తున్నట్టు తెలిపారు. అర్హత ఉన్న బీసీ,ఈబీసీ విద్యార్థులు ఫాల్‌సీజన్ (ఆగస్టు,సెప్టెంబర్)-2024కి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వారి తల్లిదండ్రులు వార్షికాదాయం రూ.5 లక్షలకి దాటకుండా ఉండాలని తెలిపారు. ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్, ఫ్యూర్ సైన్స్, అగ్రికల్చర్ సైన్స్, మెడిసిన్, నర్సింగ్, సోషల్ సైన్సెస్, హ్యూమానిటీస్‌లో పీజీ చేయడానికి ఓవర్సీస్ పథకంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులు జులై 1నాటికి 35 సంవత్సరాలు దాటని వారు, డిగ్రీలో 60 శాతం మార్కులను సాధించి ఉండాలి. ఈ యేడాది 300మంది బీసీ విద్యార్థులకి ఓవర్సీస్ విద్యానిధి పథకం అమలు చేయనున్నారు.

## ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా పథకాల అమలు

### వంద రోజుల పాలనలో సాహసోపేత నిర్ణయాలు: బిజెపి ఎంపి డా.లక్ష్మణ్



బుధవారం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతున్న ఎంపి డా.లక్ష్మణ్

**హైదరాబాద్, సెప్టెంబరు 18 ప్రభాతవార్త:** ఎన్‌డిఎ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చి 100 రోజుల్లో పూర్తిచేసుకుందని, ఈ వంద రోజుల్లో ఎన్నో సాహసోపేత నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మోడి 100 రోజుల పాలనలో పేద, మధ్య తంగతి ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా పథకాల అమలు చేస్తున్నట్లు తెలిపారు. విద్య, వైద్యం, ఆరోగ్యం, మౌలిక సదుపాయాలు, రోడ్లు, రైల్వేలు, భద్రత, ఇంధనం, సాంకేతికత వంటి అనేక రంగాలలో ఈ ప్రాజెక్టులను నరేంద్రమోడి ప్రభుత్వం గత వంద రోజుల పాలనలో సాహసోపేత నిర్ణయాలు తీసుకున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను, చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రగతి నివేదన రూపంలో ప్రజల మందుంచారన్నారు. అయితే దేశంలో మోడి ప్రభుత్వం చేస్తున్న సుపరిపాలనను మెచ్చి ప్రజలు పట్టం కడుతుంటే, కాంగ్రెస్ పార్టీకి, రాహుల్‌గాంధీ, నెహ్రూ కుటుంబం జీర్ణియించుకులేక అబద్ధపుప్రచారంతో దాడి చేస్తున్నారంటూ లక్ష్మణ్ మండిపడ్డారు. రాహుల్‌గాంధీ భారత ప్రజలు ఇచ్చిన తీర్పును శిరసావహించకుండా, విదేశాలకు వెళ్లి అక్కడ దేశంపై విషం చిమ్ముతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. భారతదేశంలో ప్రజాస్వామ్యం లేదని, ప్రధాని మోడి నిందల వేయడం రాహుల్‌గాంధీకి పరిపాటిగా మారిందంటూ దుయ్యబట్టారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలకు అనుగుణంగా వాటిని నెరవేర్చేలా నరేంద్రమోడి పాలన అందిస్తుంటే కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో మాత్రం ప్రజలను కాంగ్రెస్ మోసం చేస్తూ కాలం వెల్లదీస్తుంటూ విమర్శించారు. హిమాచల్ ప్రదేశ్, కర్నాటక, తెలంగాణలో గ్యారెంటీల పేరుతో మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజల హామీలను అమలు చేయకుండా తీవ్ర అన్యాయం చేసిందని మండిపడ్డారు. ఈ సందర్భంగా మోడి 3.ఓ పాలనలో 100 రోజుల్లో జరిగిన అభివృద్ధిని వివరించారు. ఈసమావేశంలో రాష్ట్రఉపాధ్యక్షుడు మనోహర్‌రెడ్డితోపాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

## అక్టోబరు 2వ తేదీ వరకు సేవా పక్షోత్సవాలు

### బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 18 ప్రభాతవార్త:** ప్రధాన మంత్రి నరేంద్రమోడి జన్మదినోత్సవం సందర్భంగా అక్టోబరు 2వ తేదీ వరకు సేవా పరమోధర్మం సూత్రాన్ని పాటిస్తూ బిజెపి తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో సేవా పక్షోత్సా వాలు నిర్వహిస్తున్నట్లు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డి తెలిపారు. సెప్టెంబరు 17,18,19 అన్ని జిల్లా కేంద్రాలలో రక్తదాని శిబిరాలు, సెప్టెంబరు 23న జన ఆరోగ్య యోజన కార్డుల జారీ, ఆయూష్మాన్ భారత్ ప్రధాన మంత్రి జన్‌యోజన కింద భరోసా, 70 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయస్సున వృద్దులందరికి ఆరోగ్య భీమా, రూ.5లక్షల వదరకు ఉచిత వైద్య సేవలు అందనున్నాయి. సెప్టెంబరు 18 నుంచి 24 వరకు అక్టోబరు 2న అన్ని అసెంబ్లీ కేంద్రాల్లో స్వచ్ఛత అభియాన్ కార్యక్రమం ఉంటుందన్నారు. సెప్టెంబరు 18 నుంచి సెప్టెంబరు 25 వరకు అన్ని అసెంబ్లీ కేంద్రాలలో మెగా హెల్త్ క్యాంపుల నిర్వహణ, సెప్టెంబరు 17 నుంచి అక్టోబరు 2వ వరకు వరంగల్, హైదరాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో మోడి సేవా భావన గురించి సదస్సులు. అక్టోబరు 2న హైదరాబాద్‌తో పాటు అన్ని జిల్లా కేంద్రాలు, మండల కేంద్రాల్లో మహాత్మగాంధీ, లాల్‌బహుదూర్ శాస్త్రీ విగ్రహాలను శుభ్రపరిచి అలకరించడం, ఖాధీ దుస్తువులను కొనడం, పారా ఒలంపిక్స్‌లో తెలంగాణ నుంచి పథకం సాధించిన వారికి సన్మానం, 15 రోజులు పాటు నిర్వహించే సేవా మహాయజ్ఞంలో పార్టీ కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు.

## జీవన ప్రమాణాల మెరుగే లక్ష్యం

### 100 రోజుల పాలనలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు: మహేశ్వరరెడ్డి



**హైదరాబాద్, సెప్టెంబరు 18 ప్రభాతవార్త:** దేశంలోని అన్ని సామాజిక వర్గాల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పరడమే లక్ష్యంగా మోడి వంద రోజుల పాలన పూర్తిచేసుకుందని బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కార్మిక, కర్షక, శ్రామికుల అభివృద్ధికి మోడి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. మహిళల సాధికారత కోసం మోడి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. 75 సంవత్సరాల పైబడిన ఆరు కోట్ల మందికి హెల్త్‌కార్డులు ఇచ్చినట్లు, పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకుని ఈకో సిస్టంను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక దేశంగా భారత్ నిలవబోతుందన్నారు. జమిలీ ఎన్నికలు దేశం అభివృద్ధి కోసమే అన్నారు.

## క్షేత్ర విశిష్టతకు భంగం కలుగకుండా..

# దేవాలయాల్లో అభివృద్ధి పనులు చేపట్టాలి

### యాదాద్రి వద్ద దేశంలోనే అతిపొడవైన లింక్ బ్రిడ్జి

### భద్రాచలం ఆలయానికి వరద పోటెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టాలి: మంత్రి కొండా సురేఖ



**హైదరాబాద్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాల్లో చేపట్టే అభివృద్ధి పనులలో వాటి ప్రాశస్త్యం, క్షేత్ర విశిష్టతకు భంగం వాటిల్లకుండా, చారిత్రక ఆనవాళ్లు దెబ్బతినకుండా చూడాలని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సూచించారు. రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలైన కీసరగుట్ట,వైటీడీఏ ఆధ్వర్యంలో యాదాద్రి దేవాలయ పురోగతి పనులు, భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయ మాస్టర్ ప్లాన్ పలు దేవాలయాల్లో సౌకర్యాల కల్పనపై బుధవారం తెలంగాణ సచివాలయంలో దేవాదాయ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, వైటిడిఎ చైర్మన్ కిషన్ రావు, చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ వెంకన్న గౌడ్, డీఈఈ ఐశ్వర్య, వైటిడిఎ ఎస్టేట్ ఆఫీసర్ సంతోష్, కంచి కామకోఠి వేదపాఠశాల చైర్మన్ గోవింద హరి, కన్జర్వేషన్ ఆర్కిటెక్ట్ సూర్యనారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ దేవాలయాల ప్రగతికి చేపట్టే పనులు, ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి అధ్యక్షతన ఏర్పాటు చేసిన మానిటరింగ్ కమిటీ నివేదిక సమర్పించిన తరువాత యాదగిరిగుట్ట గర్భగుడి విమాన గోపురం స్వర్ణ తాపడం, వేదపాఠశాల నిర్మాణ పనులను ప్రారంభించనున్నట్లు తెలిపారు. కంచి కామకోఠి పీఠం ఆధ్వర్యంలో గోవింద హరి చైర్మన్‌గా రాయగిరిలో 20 ఎకరాల్లో రూ.43 కోట్ల అంచనా వ్యయంతో వేదపాఠశాలను నిర్మించనున్నట్లు ప్రకటించారు. యాదగిరిగుట్ట వద్ద ఇండియాలోనే అతి పొడవైన లింక్ బ్రిడ్జ నిర్మాణం, యాదాద్రి దేవస్థానానికి రాకపోకల నిమిత్తం ఎగ్జిట్ ఫ్లై ఓవర్‌పైనే ఆధారపడిన భక్తులకు నెట్వర్క్ ఆర్చ్ బ్రిడ్జ్‌తో గొప్ప ఉపశమనం లభించనున్నట్లు వెల్లడించారు. మెకల్లె స్టీల్‌తో నిర్మించనున్న 64 మీటర్ల ఈ ఫ్లై ఓవర్ ఇండియాలోనే రెండవ అతి పొడవైన బ్రిడ్జ్ కావడం తెలంగాణకు ప్రత్యేకతను తెచినచ పెడుతుందని అన్నారు. 3 నెలల్లోనే ఈ లింకింగ్ ఫ్లై ఓవర్ పనులు పూర్తి చేసే దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. గోదావరి నదీ తీరంలో భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానం కొలువై ఉన్నందున నదికి వరదలు వస్తే ఆ ముంపు ప్రభావం లేకుండా పలు దశల్లో చేపట్టిన వివరాలను కన్జర్వేషన్ ఆర్కిటెక్ట్ సూర్యనారాయణ మూర్తి వివరించారు. యాదాద్రితో పాటు భద్రాచలంలోనూ పూజా కార్యక్రమా లకు పూలు, తులసి వంటి పవిత్ర పత్రాలను బయటి నుంచి కొనకుండా దేవాలయ భూము ల్లోనే వాటి పెంపకం చేపట్టాలని ఇందుకోసం ఉద్యానవన శాఖ సహకారం తీసుకోవాలని ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ అధికారులనూ ఆదేశించారు.

## ఉద్యోగులకు వరంగా మారనున్న కొత్త హెల్త్ స్కీం

### తొలగిపోనున్న మెడికల్ రీయింబర్స్‌మెంట్ ఇబ్బందులు

### ఆపద సమయంలో ఉద్యోగులపై ఆర్థిక భారం లేకుండా చర్యలు

### వైద్య శాఖ మంత్రి దామోదరకు ఉద్యోగుల సంఘం జెఎసి ప్రతిపాదనలు



బుధవారం మంత్రి దామోదర రాజనరసింహకు ప్రతిపాదనలు అందచేస్తున్న జెఎసి నేతలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగులు, పెన్షనర్లు, వారిపై ఆధారపడ్డ కుటుంబ సభ్యుల కోసం ఎంప్లాయిస్ హెల్త్ స్కీంను అమలు చేయాలని తెలంగాణ ఉద్యోగుల జెఏసి కోరింది. ఈమేరకు వివిధ ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపి నూతన ఇహెచ్ఎస్ విధానం అమలు కోసం ఒక ముసాయి దాను రూపొందించి ప్రభుత్వానికి అందజేసింది. ఈ ప్రతిపాదనను బుధవారం తెలంగాణ ఉద్యోగుల జెఏసి చైర్మన్ వి.లచ్చిరెడ్డితో పాటు పలువురు జెఏసి నేతలు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మాకు అందజేశారు. ఈ సందర్భంగా లచ్చిరెడ్డి ప్రస్తుతం రాష్ట్రంలో అమలవుతున్న హెల్త్ స్కీంలో ఉన్న లోటుపాట్లు కొత్తగా ప్రతిపాదించిన హెల్త్ స్కీం ఉద్యోగులకు వారి కుటుంబాలకు కలిగే ప్రయోజనాలు, తద్వారా ప్రభుత్వానికి వచ్చే పేరు గురించి మంత్రికి వివరించారు. కొత్త ప్రతిపాదనలతో ప్రభుత్వానికి ఆర్థిక భారం పడకుండా అలాగే, ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందే వైద్య సేవల గురించి మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో పాటు రాష్ట్రంలో గత ప్రభుత్వం తీసుకొచ్చిన 317 జీవోతో ఉద్యోగులు పడుతున్న కష్టనష్టాల గురించి మంత్రికి వివరించారు. వెంటనే జీవో నం.317ను రద్దు చేసి ఉద్యోగులకు న్యాయం చేయాలని మంత్రిని లచ్చిరెడ్డి కోరారు. కాగా, తెలంగాణ ఉద్యోగ సంఘాల జెఏసి ప్రతిపా దించిన కొత్త హెల్త్ స్కీం అమలులోకి వస్తే ఉద్యోగుల మెడికల్ రీయింబర్స్ ఇబ్బందులు తొలగిపోనున్నాయి. అలాగే, అపరిమిత నగదు రహిత సేవలతో ఈహెచ్ఎస్ అమలు చేయాలని సూచించారు. ఇదిలా ఉండగా, ప్రస్తుత మెడికల్ రీయింబర్స్‌మెంట్ విధానం వల్ల ఆపద సమయంలో ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అత్యవసర సమయంలో ముందుగా ప్రభుత్వం పేర్కొన్న రిఫరెల్ హాస్పిటల్‌కు వెళాల్సి వస్తోంది. చికిత్స కోసం అప్పులు చేసి ఆసుపత్రుల్లో ఆసుపత్రుల్లో ఖర్చు చేసిన తరువాత మళ్లీ ఆ డబ్బులను ప్రభుత్వం నుంచి తిరిగి పొందేందుకు ఏడాది నుంచి రెండేళ్ల వరకు సమయం పడుతున్నది. అప్పటి వరకు ద్యోగులపై వడ్డీ భారం తప్పడం లేదు. తెలంగాణ ఉద్యోగుల జెఏసి ప్రతిపాదించిన కొత్త హెల్త్ స్కీం అమలులోకి వస్తే ఉద్యోగులకు ఈ ఇబ్బందులు తీరనున్నాయి.

## 2050 నర్సింగ్ ఆఫీసర్ల నియామకానికి నోటిఫికేషన్

### 28 నుంచి దరఖాస్తుల స్వీకరణ

**హైదరాబాద్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:** తెలంగాణలో 2050 నర్సింగ్ ఆఫీసర్లు (స్టాఫ్ నర్సు) పోస్టుల భర్తీకి సంబంధించి రాష్ట్ర మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఈ రిక్రూట్‌మెంట్‌లో భాగంగా డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ప్యామిలీ వెల్ఫేర్, డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌లలో 1576 పోస్టులను భర్తీ చేయనున్నారు. అలాగే, తెలంగాణ వైద్య విధాన పరిషత్‌లో 332 నర్సింగ్ ఆఫీసర్ల పోస్టులను భర్తీ చేయనున్నారు. ఆయుష్ శాఖలో 61 నర్సింగ్ ఆఫీసర్ల పోస్టులను భర్తీ చేయనుండగా, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్‌లో 1 నర్సింగ్ ఆఫీసర్‌ను భర్తీ చేయనున్నారు. ఎంఎన్‌జె క్యాన్సర్ ఆసుపత్రిలో 80 మంది నర్సింగ్ ఆఫీసర్ల పోస్టులను భర్తీ చేయనున్నారు. ఈ పోస్టుల భర్తీకి సంబంధించి ఈ నెల 28 నుంచి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించనుండగా, దరఖాస్తుల సమర్పణకు అక్టోబర్ 14 చివరి తేది. కాగా, తెలంగాణ ప్రభుత్వం 2050 నర్సింగ్ ఆఫీసర్ల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయడం పట్ల తెలంగాణ నర్సస్ అసోసియేషన్ హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మాకు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్ కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ దవాఖానాలను నాశనం చేసే కుట్రలు మానుకోండి

### గాంధీ హాస్పిటల్‌పై బురదజల్లి పేదల మనోస్థైర్యాన్ని దెబ్బతీయొద్దు

### కేటీఆర్‌కు మంత్రి దామోదర హెచ్చరిక



**హైదరాబాద్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:** తెలంగాణలోని ప్రభుత్వ దవాఖానాలను నాశనం చేసే కుట్రలను మానుకోవాలని రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మా కేటీఆర్‌ను హెచ్చరించారు. గాంధీ హాస్పిటల్‌పై బురదజల్లి ట్రీట్‌మెంట్ కోసం వచ్చే నిరుపేదల మనోస్థైర్యాన్ని దెబ్బతీయడం దారుణమని పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో పదేళ్ల పాలనలో గాంధీ, ఉస్మానియా వంటి ప్రభుత్వ దవాఖానాలను నాశనం చేసిన బీఆర్ఎస్ ఇప్పుడు ప్రతిపక్షంలో ఉండి కూడా ఇదే తరహా కుట్రలు చేయడం సిగ్గుచేటని పేర్కొన్నారు. గాంధీ వంటి ఆసుపత్రులకు అత్యంత విషమంగా ఉన్న పేషెంటు వస్తుంటారనీ, చివరి నిమిషంలో కూడా వాళ్ల రోగాన్ని నయం చేసి ఎలాగైనా వాళ్లను బ్రతికించేందుకు డాక్టర్లు తమ శక్తి మేర ప్రయత్నిస్తారన్నారు. అప్పటికే పరిస్థితి విషమంగా ఉండటం వల్ల కొంత మంది ప్రాణాలు కోల్పోతారనీ, అందుకే ఏ హాస్పిటల్‌లో అయినా వందల సంఖ్యలో మరణాలు చోటు చేసుకుంటాయని గుర్తు చేశారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే మరణాలు జరిగాయంటూ నంబర్లను భూతద్దంలో పెట్టి చూపించే ప్రయత్నాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ చేస్తున్నారని విమర్శించారు. ఆయన అజ్ఞానానికి కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాసే ఆయన సహజ గుణానికి ఆయన మాటలు అద్దం పడుతున్నాయని వ్యాఖ్యానించారు. గాంధీ ఆసుపత్రిని నాశనం చేసి పేషెంట్లను రానీయకుండా చేసి కార్పొరేట్ హాస్పిటళ్లకు లబ్ది చేకూర్చాలని కేటీఆర్ కుట్ర పన్నుతున్నారనీ, అందులో భాగంగానే గాంధీ హాస్పిటల్‌పై బురద జల్లుతున్నారని ఆరోపించారు. గాంధీ దవాఖానకు వచ్చేది దొరజనం కాదు, నా జనం.. నేను కూడా పాత గాంధీ హాస్పిటల్‌లోనే పుట్టిన ఆ జనాల బాగోగులు చూసుకోవడం నా బాధ్యత అని మరోమారు స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నాశనం చేసిన ప్రభుత్వ వైద్య వ్యవస్థను గాడిన పెడుతున్నామనీ, అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ కుట్రలను నమ్మి భయపడవద్దనీ, ధైర్యంగా వచ్చి చికిత్స చేయించుకోవాలనీ, బీఆర్ఎస్ ప్రభుత్వం నాశనం చేసిన ప్రభుత్వ వైద్య వ్యవస్థను గాడిలో పెడుతున్నామని స్పష్టం చేశారు. ఇకనైనా పేదలకు ఉపయోగపడే ప్రభుత్వ వ్యవస్థలను నాశనం చేయడం కేటీఆర్ మానుకోకపోతే ప్రజలే ఆయనకు బుద్ధి చెబుతారని ఈ సందర్భంగా మంత్రి దామోదర హెచ్చరించారు.

## ఐఐటీల్లో 17,760 సీట్లకి 17,695 మంది చేరిక

### టాప్-1000 ర్యాంకర్లలో 246 మంది ఐఐటీ ముంబయిలో అడ్మిషన్లు

### ఐఐటీ హైదరాబాద్‌లో 41 మంది చేరిక

**హైదరాబాద్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:** దేశంలోని 23 ఐఐటీల్లో సీట్ల ప్రక్రియను జాయింట్ సీట్ అలకేషన్ అథారిటీ(జోసా) పూర్తి చేసింది. దేశంలో ఉన్న 23 ఐఐటీల్లో మొత్తం 17,760 సీట్లకి గానూ 17,695 సీట్లు భర్తీ అయ్యాయి. జేఈఈ అడ్వాన్స్‌డ్-2024కి 2,50,284 మంది అర్హత సాధించారు. వారిలో 1,80,200 మంది పరీక్షలు రాశారు. జోసా కౌన్సెలింగ్‌కి 48,248 మంది అర్హత సాధించారు. దేశంలో ఉన్న 23 ఐఐటీల్లో 3,566 సూపర్ న్యూమరీ సీట్లు కలిపి 17,760 సీట్లు అందుబాటులో ఉన్నాయి. వాటిలో 17,695 మంది చేరారు. అత్యధికంగా ఐఐటీ ఖరగ్‌పూర్‌లో 363 మంది అమ్మాయిలు చేరారు. టాప్-1000 ర్యాంకర్లు ఎక్కువ మంది ఐఐటీ బాంబేలో చేరారు. టాప్-100 ర్యాంకర్లలో 246 మంది ఐఐటీ బాంబేలో చేరారు. ఐఐటీ ఢిల్లీలో 204 మంది చేరగా.. మద్రాస్ ఐఐటీలో 128 మంది, ఐఐటీ కాన్పూర్‌లో 117 మంది, ఐఐటీ ఖరగ్‌పూర్‌లో 82 మంది, గువాహటీ ఐఐటీలో 89 మంది, ఐఐటీ హైదరాబాద్‌లో 41 మంది, వారణాసి ఐఐటీలో 23 మంది చేరగా గాంధీనగర్ ఐఐటీలో ఒకరు చేరారు. మొత్తం 17,695 మంది ఐఐటీల్లో చేరారు. జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో అమ్మాయిల అర్హతా శాతం గత ఏడాది కంటే తగ్గింది. గత ఏడాది జోసా కౌన్సెలింగ్‌లో 43,596 మంది అర్హత సాధించగా వారిలో అమ్మాయిలు 7509 మంది ఉన్నారు. అర్హత పొందిన వారిలో 17.22 శాతం ఉన్నారు. ఈ ఏడాది 48,248 మంది అర్హత సాధించగా వారిలో బాలికలు 7964 మంది ఉన్నారు. అర్హత పొందిన వారిలో 16.50 శాం ఉంది. గత ఏడాది 17.22 శాతం పొందగా.. ఈ ఏడాది 16.50 శాతం అర్హత సాధించారు.

### నారాయణ విద్యా సంస్థల దాతృత్వం

## వరద బాధితుల కోసం రూ. 2.50 కోట్ల విరాళం



**హైదరాబాద్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:** భారీ వర్షాలతో తెలంగాణ అతలాకుతలం అయింది. ముఖ్యంగా హైదరాబాద్‌తో పాటు పలు జిల్లాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. వేలాది మంది నిరాశ్రయులయ్యారు. దీంతో చలించిన నారాయణ యాజమాన్యం తమ దాతృత్వాన్ని చాటుకుంది. విపత్కర సమయంలో మేమున్నాం అంటూ నారాయణ విద్యాసంస్థ ఆపన్నహస్తం అందించింది. సంస్థకి చెంది మేనేజింగ్ డైరెక్టర్లు పునీత్ కొత్తప్ప, డాక్టర్ పి సింధూర నారాయణ, శరణి నారాయణ తమ విద్యా సంస్థల తరఫున రూ. 2.5 కోట్లు విరాళంగా ముఖ్యమంత్రి సహాయనిధికి చెక్కును అందించారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని స్వయంగా కలిసి బాధితుల కోసం ఆయన సేవల్ని ప్రశంసించారు. ప్రభుత్వానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఇప్పటికే వరద బాధితులను ఆదుకునేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని రాష్ట్ర ప్రభుత్వం పిలుపునిచ్చింది.

బాధితులకు ఏ రూపంలోనైనా సాయం అందించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. దీతో ఎవరికి తోచిన సాయం వారు చేస్తూ బాధితులకి అండగా నిలుస్తున్నారు.

## భారీగా పెరిగిన వంట నూనెల ధరలు

### దిగుమతి సుంకం 20 శాతం పెంచిన కేంద్రం

**హైదరాబాద్, సెప్టెంబరు 18, ప్రభాతవార్త:** పండుగుల వేళ కేంద్రం సామాన్యులకు భారీ షాక్ ఇచ్చింది. వంట నూనెలపై దిగుమతి సుంకాన్ని 20 శాతం వరకూ పెంచేసింది. దీంతో సన్‌ఫ్లవర్, సోయాబీన్, రిఫైన్డ్ పామాయిపై ఇంపోర్ట్ టాక్స్ 12.5శాతం నుండి 32.5 శాతానికి చేరింది. ఇంపోర్ట్ టాక్స్ పెంపుతో వంట నూనెల ధరలు ఒక్కసారిగా భారీగా పెరిగాయి. మొత్తంగా ముడి నూనెలపై సుంకం 5.5 శాతం నుండి 27.5శాతానికి, రిఫైన్డ్ నూనెలపై సుంకం 13.75శాతం నుండి 35.75 శాతానికి పెరిగింది. ఈ విధంగా కేంద్రం దిగుమతి సుంకాన్ని 20శాతం పెంచడంతో అన్ని రకాల వంట నూనెల ధరలు లీటరుపై ఒక్కసారిగా 15 రూపాయల నుండి 25 రూపాయల వరకూ పెరిగాయి. హైదరాబాద్‌లో పామాయిల్ ధరకిలో 100 రూపాయల ఉండగా, అది 115నుండి 120 రూపాయల వరకూ విక్రయిస్తున్నారు. అలాగే సన్‌ఫ్లవర్ ఆయిల్ 115రూపాయలు ఉండగా, ఇప్పుడది 130నుండి 145 రూపాయల వరకూ, 155 రూపాయలు ఉండే వేరుశెనగ నూనె 165 నుండి 170 రూపాయల వరకూ అమ్ముతున్నారు. ఇదే అదనుగా కొందరు వ్యాపారులు స్టాక్ లేదంటూ బోర్డులు పెట్టి అధిక ధరలకు అమ్ము కుంటున్నారు. మరికొందరు పాతస్టాక్‌ను కూడా పెరిగిన ధరలకు అమ్ముకుంటున్నారు.

## అవినీతి నిర్మూలనే సింగరేణి లక్ష్యం

### అక్రమాల సమాచారమిస్తే రూ.10 వేల నజరానా: సిఎండి బలరాం

**హైదరాబాద్, సెప్టెంబరు 18, ప్రభాతవార్త:** అవినీతి నిర్మూలన, అక్రమాలకు అడ్డుకట్ట వేయడమే తమ సంస్థ ప్రధాన లక్ష్యమని సింగరేణి సిఎండి ఎన్ బలరాం స్పష్టం చేశారు. అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సంస్థకు చెందిన విజిలెన్స్ అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో బుధవారం విజిలెన్స్ విభాగంపై జరిగిన సమావేశంలో మాట్లాడుతూ సింగరేణిలో జరిగే అవినీతి, అక్రమాలకు సంబంధించిన సమాచాం అందిస్తే వారికి 10 వేల రూపాయల చొప్పున నజరానా ఇస్తామని ప్రకటించారు. సంస్థకు చెందిన మెడికల్ బోర్డుతో సహా, కంపెనీకి నష్టం కలిగించే ఉద్యోగులు, ఇతరు సమాచారాన్ని సంస్థ విజిలెన్స్ విభాగం 9491144104కు ఫోన్ చేయాలని సూచించారు. అవినీతి రహిత కార్యకలాపాలకు ప్రాధాన్యతనిస్తుంటే కొందరు అక్రమార్కులు అమాయకులైన కార్మికులను మోసం చేస్తున్నారన్నారు. అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే సంస్థకు చెందిన మెడికల్ బోర్డులో అక్రమాల ఆరోపణలపై రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ, నేర దర్యాప్తు సంస్థతో విచారణ చేయించడం జరిగిందన్నారు. వీటి ఆధారంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అక్రమార్కులపై విజిలెన్స్ విభాగం గట్టి నిఘాను ఉంచాలన్నారు.

19-9pg10exHMNWJQEV.qxd:19-9pg10exHMNWJQEV.qxd 01/01/01 9:04 AM Page 1



# కావాలనే నగాల్ గైర్హాజర్

## అఖిల భారత టెన్నిస్ సంఘం ఆరోపణ

**ఢిల్లీ:** భారత్ సింగిల్స్ స్టార్ సుమిత్ నగాల్ ఉద్దేశపూర్యకంగానే వరుసగా డేవిస కప్ పోటీలకుగైర్హాజరవుతున్నాడని అఖిలభారత్ టెన్నిస్ సంఘం (ఐటా) ఆరోపించింది. గాయాలు, ఇతరత్రా కారణాలతో ఈ ఏడాది నగాల్ పాకిస్థాన్, స్వీడెన్‌లోతో జరిగిన డేవిస్ కప్ వరల్డ్ గ్రూప్-1 టైలకు దూరంగా ఉన్నాడు. ఇటీవల స్టాక్‌హోమ్‌లో జరిగిన పోరులో భారత్ 0-4తో స్వీడన్ చేతిలో చిత్తుగా ఓడింది. సుమిత్, యూకీ బంబ్రీ లాంటి స్టార్ ఆటగాళ్లు బరిలోకి దిగితే కచ్చితంగా ఫలితాలు మరోలా ఉండేవని అఖిల భారత్‌టెన్నిస్ సంఘం కార్యదర్శి అనిల్ ధూపర్ తెలిపారు. స్టాక్‌హోమ్‌కు వెళ్లిన భారత్ జట్టులో ఒక్క రామ్‌కుమార్ రామనాధన్ మాత్రమే అనుభవజ్ఞుడు ఉన్నాడని, డబుల్స్ స్పెషలిస్టు శ్రీరామ్ బాలాజీని సింగిల్స్‌లో ఆడించామని వివరించారు. ఆర్యన్ షా, సిద్దార్థ్ విశ్వకర్మ అరంగేట్రం చేసిన ఆటగాళ్లని, అందువల్లే భారత్ చిత్తుగా ఓడిందని వెల్లడించారు. వెన్ను గాయాన్ని కారణంగా చూపించిన నగాల్ అదే సమయంలో చైనాలో అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెషనల్స్ (ఏటీపీ) టోర్నమెంట్ ఆడుతున్నాడని అభ్యంతరం వ్యక్తం చేశారు. కాగా ముకుంద్ శశికుమార్‌పై సస్పెన్షన్‌ను ఎత్తివేస్తామని పేర్కొన్నారు.

## మహిళల ఫుట్‌బాల్ కొత్త హెడ్ కోచ్‌గా కశ్యప్



**ఢిల్లీ:** భారత్ సీనియర్ మహిళల ఫుట్‌బాల్ జట్టుకు కొత్త హెడ్ కోచ్ వచ్చాడు. భారత్ మాజీ ఫుట్‌బాలర్ సంతోష్ కశ్యప్‌ను హెడ్ కోచ్‌గా నియమిస్తూ ఆల్ ఇండియా ఫుట్‌బాల్ ఫెడరేషన్ (ఏఐఎఫ్ఎఫ్) నిర్ణయం తీసుకుంది. పీవీ ప్రియ అసిస్టెంట్ కోచ్‌గా, రఘువీర్ ప్రవీణ్ గోల్ కీపర్ కోచ్‌గా ఉండనున్నారు. నేపాల్‌లో అక్టోబరు నెలలో జరిగే శాఫ్ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్ కశ్యప్‌కు తొలి పరీక్ష కానుంది. ఈ టోర్నీ కోసం 29 మందితో కూడిన భారత్ జట్టు ఈ నెల 20వ తేదీ నుండి గోవాలో ట్రైనింగ్ క్యాంప్‌లో పాల్గొంటుంది. కశ్యప్‌కు దాదాపు 10 ఏళ్ల కోచింగ్ అనుభవం ఉంది. జాతీయజట్టుకు కోచింగ్‌ఇవ్వడం ఎప్పుడూగౌరవమేనని, ఈ సారి శాఫ్ ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను తిరిగి దక్కించుకుంటామని కశ్యప్ ఈ సందర్భంగా తెలిపాడు.

## అవార్డుల రేసులో భారత్ హాకీస్టార్లు



**ఢిల్లీ:** ప్రతిష్టాత్మక అవార్డుల రేసులో భారత్ పురుషుల హాకీ స్టార్లు అర్హత సాధించారు. భారత్ దిగ్గజం, మాజీ గోల్‌కీపర్ పిఆర్ శ్రీజేశ్, కెప్టెన్ హర్మన్ ప్రీత్ సింగ్ అంతర్జాతీయ హాకీ సమాఖ్య (ఎఫ్‌ఐహెచ్) స్టార్స్ అవార్డుల రేసులో నిలిచారు. అంతర్జాతీయ హాకీ సమాఖ్య విడుదల చేసిన తుది జాబితాలో భారత్ పురుషుల జట్టు నుండి వీరిద్దరు మాత్రమే నామినేట్ అయ్యారు. ఇక మహిళల జట్టులో ఏ ఒక్కరూ రేసులో నిలవలేకపోయారు. కాగా ఇటీవల ప్యారిస్ ఒలింపిక్స్‌లో భారత్ జట్టు కాంస్యం గెలవడంలో హర్మన్ ప్రీత్‌తో పాటు, గోల్‌కీపర్ శ్రీజేశ్‌లు కీలక పాత్ర పోషించిన నేపథ్యంలో ప్లేయర్ ఆఫ్ ది ఇయర్ కేటగిరీలో హర్మన్‌తో పాటు, నెదర్లాండ్స్‌కు చెందిన బ్రింక్‌మన్, జోఫ్ డిమోల్, జర్మనీకి చెందిన ముల్లర్, ఇంగ్లండ్‌కు చెందిన వాలెస్ నామినేట్ అయ్యారు. ఇక బెస్ట్ గోల్‌కీపర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు కోసం శ్రీజేశ్‌తో పాటు, నెదర్లాండ్స్‌కు చెందిన పిర్మన్ బ్లాక్, స్పెయిన్‌కు చెందిన కాల్‌జడో, జర్మనీకి చెందిన డేన్‌బర్గ్, అర్జెంటీనాకు చెందిన శాంటియగో పోటీ పడుతున్నారు. అంతర్జాతీయ హాకీ సమాఖ్య నియమించిన నిపుణుల ప్యానెల్ వీరిని తుది జాబితాకు ఎంపిక చేసింది. ఈ ప్యానెల్‌లో పలువురు ప్లేయర్లు, కోచ్‌లు, వివిధ దేశాలకు చెందిన సమాఖ్యలోని సీనియర్ అధికారులు సభ్యులుగా ఉన్నారు. కాగా అక్టోబరు నెల 11 వరకూ జరిగే ఓటింగ్‌లో పోల్ అయిన ఓట్ల శాతంతో విజేతలను ప్రకటిస్తారు.

ఆట



# కరీబియన్ లీగ్‌లో ప్లే ఆఫ్స్‌కు రాయల్స్ క్వాలిఫై

## సెయింట్ కిట్స్‌పై 9 వికెట్ల తేడాతో ఘన విజయం

**ఢిల్లీ:** కరీబియన్ ప్రీమియర్ లీగ్‌లో బార్బడోస్ రాయల్స్ ప్లే ఆఫ్స్‌కు క్వాలిఫై అయింది. ఈ సీజనులో ప్లే ఆఫ్స్‌కు క్వాలిఫై అయిన తొలి జట్టు రాయల్స్ కావడం విశేషం. బుధవారం జరిగిన మ్యాచ్‌లో రాయల్స్ సెయింట్ కిట్స్ అండ్ సెవిన్ పేట్రియాట్స్‌పై 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన పేట్రియాట్స్ బ్యాటర్ రకీమ్ కార్న్‌వాల్ (4-0-16-5), నవీన్ ఉల్ హక్ (4-0-21-3), ఒబెద్ మెక్‌కాయ్ (2.1-0-11-2) ధాటికి 19.1 ఓవర్లలోనే 110 పరుగులకే కుప్పకూలింది. పేట్రియాట్స్ ఇన్నింగ్స్‌లో ఆండ్రీ ఫ్లెచర్ 32 పరుగులు, జాషువ దసిల్వ 25 పరుగులు, అన్రిచ్ నోర్జే 22 పరుగులు, హసరంగ 10 పరుగులు మాత్రమే రెండంకెల స్కోర్లు చేయగలిగారు. అనంతరం స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిఇలోకి దిగిన రాయల్స్ 11.2 ఓవర్లలో వికెట్ మాత్రమే కోల్పోయి ఆడుతూపాడుతూ విజయ తీరాలకు చేరింది. క్వింటన్ డికాక్ 59 పరుగులతో నాటౌట్‌గా అర్ధ సెంచరీ చేసి రాణించాడు. ఈ సీజనులో డికాక్‌కు ఇది మూడో ఫిఫ్టీ ప్లస్ స్కోరు. డికాక్ గత మ్యాచ్‌లో సెంచరీ చేశాడు. పాయింట్ల పట్టిక విషయానికి వస్తే ఈ సీజనులో రాయల్స్ వరుస విజయాలతో దూసుకుపోతోంది. ఇప్పటి వరకూ ఆడిన ఆరు మ్యాచ్‌ల్లో ఐదింటిలో విజయాలతో అగ్రస్థానంలో కొనసాగుతోంది. మరోవైపు సెయింట్ కిట్స్ అండ్ సెవిన్ పేట్రియాట్స్ ఈ సీజనులో పేలవ ప్రదర్శనలు కనబరుస్తూ పాయింట్ల పట్టికలో చివరి స్థానానికి పరిమితమైంది. ఆ జట్టు ఇప్పటి వరకూ ఆడిన ఎనిమిది మ్యాచ్‌ల్లో కేవలం ఒక్క దాంట్లో మాత్రమే విజయం సాధించింది. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో సెయింట్ లూసియా కింగ్స్ రెండో స్థానంలో, గయానా అమెజాన్ వారియర్స్ మూడు, ట్రినిబాగో నైట్ రైడర్స్ నాల్గవ, ఆంటిగ్వా అండ్ బార్బుడా ఫాల్కన్స్ ఐదో స్థానంలో ఉన్నాయి.

# మారిన మహిళల టి-20 వరల్డ్ కప్ షెడ్యూల్

## భారత్-పాక్ మధ్య 6న హై ఓల్టేజ్ మ్యాచ్





**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) మహిళల టీ20 ప్రపంచ కప్ షెడ్యూల్‌లో మార్పులు చోటు చేసుకున్నాయి. అక్టోబరు 3 నుండి ప్రారంభం కానున్న ఈ మహిళల టీ 20 వరల్డ్ కప్‌కు సంబంధించి సవరించిన షెడ్యూల్‌ను ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ బుధవారం ప్రకటించింది. ఈ మహిళల వరల్డ్ కప్ టోర్నమెంట్ అక్టోబరు 20వ తేదీ వరకూ జరుగనున్నాయి. ఈ టోర్నీలో మొత్తం 10 జట్లు పాల్గొంటుండగా, 23 మ్యాచ్‌లు ఆడనున్నాయి. ఇవి కాకుండా సెమీ ఫైనల్స్, ఫైనల్స్ కోసం రిజర్వ్ డే కూడా ఉంచారు. వాస్తవానికి మహిళల టీ20 ప్రపంచ కప్‌ను తొలుత బంగ్లాదేశ్‌లో నిర్వహించాల్సి ఉంది. కానీ అక్క రాజకీయ పరిణామాలు, అనంతరం చోటు చేసుకున్న ఘర్షణల నేపథ్యంలో ఈ టీ20 ప్రపంచ కప్ టోర్నీ మ్యాచ్‌లను యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు మార్చారు. అయితే ఈ టోర్నమెంట్‌కు మాత్రం ఆతిథ్య దేశంగా బంగ్లాదేశ్ కొనసాగనుంది. ఈ టోర్నమెంట్‌లోని మ్యాచ్‌లు షార్జా క్రికెట్ స్టేడియంలో జరుగుతాయి. అలాగే అక్టోబరు 3 నుండి ప్రారంభమయ్యే టోర్నమెంట్ తొలి మ్యాచ్ దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో బాంగ్లాదేశ్, స్కాట్లాండ్ జట్ల మధ్య జరుగనుంది. టీమిండియా షెడ్యూల్‌ను పరిశీలిస్తే హర్మన్ ప్రీత్ కర్ నేతృత్వంలోని భారత్ మహిళా క్రికెట్ జట్టు అక్టోబరు 4వ తేదీన న్యూజిలాండ్‌తో తన తొలి మ్యాచ్ ఆడనుండి. ఆ తర్వాత అక్టోబరు 6వ తేదీన భారత్-పాకిస్తాన్ జట్ల మధ్య హై ఓల్టేజ్ మ్యాచ్ జరగనుంది. ఈ టోర్నమెంట్‌లో పాల్గొనే 10 జట్లను రెండు గ్రూపులుగా విభజించారు. గ్రూప్ ఎ లో ఆస్ట్రేలియా, భారత్, న్యూజిలాండ్, పాకిస్థాన్, శ్రీలంక జట్లు ఉండగా, గ్రూప్ బి లో ఆతిథ్య బంగ్లాదేశ్, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా, వెస్టిండీస్, స్కాట్లాండ్ జట్లు ఉన్నాయి. ఈ రెండు గ్రూప్‌ల్లో ఏదైనా మొదటి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు సెమీ ఫైనల్స్‌కు అర్హత సాధిస్తాయి. సెమీ ఫైనల్స్‌లో గెలిచిన జట్లు ఫైనల్స్‌కు అర్హత సాధిస్తాయి.

**మ్యాచ్‌ల వివరాలు**

ఇక మ్యాచ్‌ల విషయానికి వస్తే అక్టోబరు 3న ఫస్ట్ మ్యాచ్ షార్జా స్టేడియంలో మధ్యాహ్నం 3.30కు బంగ్లాదేశ్-స్కాట్లాండ్ జట్లు తలపడనున్నాయి. అదే రోజు అదే స్టేడియంలో రాత్రి 7.30కు పాకిస్థాన్-శ్రీలంక మధ్య, 4న 3.30కు దుబాయ్‌లో దక్షిణాఫ్రికా-వెస్టిండీస్, 7.30కు ఇండియా-న్యూజిలాండ్, 5న షార్జాలో .30కు బంగ్లాదేశ్-ఇంగ్లండ్, 7.70 ఆస్ట్రేలియా-శ్రీలంక, 6న దుబాయ్‌లో 3.30కు భారత్-పాకిస్థాన్, 7.30కు వెస్టిండీస్-స్కాట్లాండ్, 7న షార్జాలో 7.30కు ఇంగ్లండ్-దక్షిణాఫ్రికా, 8న షార్జాలో 7.30కు ఆస్ట్రేలియా-న్యూజిలాండ్, 9న దుబాయ్‌లో 3.30కు దక్షిణాఫ్రికా-స్కాట్లాండ్, 7.30కు భారత్-శ్రీలంక, 10న షార్జాలో 7.30కు బంగ్లాదేశ్-వెస్టిండీస్, 11న దుబాయ్‌లో 7.30కు ఆస్ట్రేలియా-పాకిస్థాన్, 12న షార్జాలో 3.30కు న్యూజిలాండ్-శ్రీలంక, 7.30కు దుబాయ్‌లో బంగ్లాదేశ్-దక్షిణాఫ్రికా, 13న షార్జాలో 3.30కు ఇంగ్లండ్-స్కాట్లాండ్, 7.30కు ఇండియా-ఆస్ట్రేలియా, 14న దుబాయ్‌లో 7.30కు పాకిస్థాన్-న్యూజిలాండ్, 15న దుబాయ్‌లో 7.30కు ఇంగ్లండ్-వెస్టిండీస్ మధ్య గ్రూప్ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఇక 17న దుబాయ్‌లో రాత్రి 7.30కు సెమీఫైనల్-1, 18న షార్జాలో రాత్రి 7.30కు సెమీఫైనల్స్-2, 20న దుబాయ్‌లో రాత్రి 7.30కు ఫైనల్ మ్యాచ్ జరగనున్నాయి.

# వాణిజ్యం


# స్వల్ప నష్టాల్లో ముగిసిన స్టాక్ సూచీలు



**ముంబై, సెప్టెంబరు 18:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు స్వల్ప నష్టాల్లో ముగిసాయి. వడ్డీరేట్లపై నిర్ణయం తీసుకొనేందుకు అమెరికా ఫెడరల్ రిజర్వ్ సమావేశమైన నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తం కావడంతో సూచీలు ఉదయం ఫ్లాట్‌గా ప్రారంభమయ్యాయి. ఆ తర్వాత పెట్టుబడులు పెరగడంతో సూచీలు సరికొత్త గరిష్టాలకు చేరాయి. అయితే మధ్యాహ్నం నుంచి ఐటి, ఎనర్జీ స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడితో నష్టాల్లోకి జారుకున్నాయి. ఉదయం సెన్సెక్స్ 83,037.13 పాయింట్ల వద్ద స్వల్ప లాభంతో ప్రారంభమైంది. కాసేపట్లోనే సూచీలు రాణించడంతో సరికొత్త గరిష్టాలకు చేరాయి. గరిష్టాల వద్ద లాభాల స్వీకరణతో చివరకు నష్టాల్లో ముగిసింది. ఇంట్రాడేలో 83,326.38 పాయింట్ల వద్ద సరికొత్త గరిష్టానికి చేరింది. చివరికి 131.43 పాయింట్ల నష్టంతో 82,948.23 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ 25,482.20 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరింది. చివరికి 41 పాయింట్లు కోల్పోయి 25,377.55 పాయింట్ల వద్ద నిలిచింది. టిసిఎస్, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్, సన్‌ఫార్మా, టాటా స్టీల్, టాటా మోటార్స్, టైటాన్, ఏసియన్ పెయింట్స్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, రిలయన్స్ ఇండస్ట్రీస్, మారుతిసుజుకి, ఎన్‌టిపిసి, భారతీ ఎయిర్‌టెల్‌వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. బజాజ్ ఫైనాన్స్, బజాజ్ పిన్‌సర్వ్, నెస్లే ఇండియా, ఐసిఐసిఐ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఎస్‌బిఐ, ఎల్అండ్‌టి వంటి షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 72.66 డాలర్లు, బంగారం ఔన్సు ధర 2,598.80డాలర్ల వద్ద ట్రేడయింది.

## ఆగస్టులో రెట్టింపు పెరిగిన బంగారం దిగుమతులు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18:** కస్టమ్స్ డ్యూటీఓ భారీగా కోత విధించడం, పండుగ సీజన్ మొదలైన నేపథ్యంలో డిమాండ్ పెరగడంతో ఆగస్టులో బంగారం దిగుమతులు రికార్డు స్థాయిలో పెరిగాయి. వాణిజ్య మంత్రిత్వ శాఖ విడుదల చేసిన గణాంకాల ప్రకారం గత నెలలో 10.06 బిలియన్ డాలర్ల విలువైన బంగారం దిగుమతులు నమోదయ్యాయి. గతేడాది ఆగస్టులో దిగుమతి అయిన 4.83 బిలియన్ డాలర్ల కంటే ఇది రెట్టింపు. బంగారం దిగుమతులపై మాట్లాడిన వాణిజ్య కార్యదర్శి సునీల్ బర్త్వాల్, బంగారంపై సుంకం రేట్లను భారీగా తగ్గించామని, దానివల్ల స్మగ్లింగ్, ఇతర కార్యకలాపాలు తగ్గుతాయని చెప్పారు. బడ్జెట్‌లో సుంకాన్ని 15 శాతం నుంచి 6 శాతానికి ప్రభుత్వం తగ్గించింది. ఇదే సమయంలో దేశవ్యాప్తంగా పండుగ సీజన్ మొదలవడంతో ఆభరణాల వ్యాపారులు నిల్వ చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ గణాంకాల ప్రకారం, ఏప్రిల్-జులై మధ్యకాలంలో దేశ కరెంట్ ఖాతా లోటుపై ప్రభావం చూపే భారత బంగారం దిగుమతులు 4.23 శాతం తగ్గి 12.64బిలియన్ డాలర్లకు చేరాయి. ఇక ప్రపంచంలోనే అత్యధికంగా బంగారం దిగుమతి చేసుకునే దేశాల్లో భారత్ రెండో స్థానంలో ఉంది. అగ్రస్థానంలో చైనా ఉంది. భారత్ దిగుమతి



చేసుకునే మొత్తం బంగారంలో 40 శాతం స్విట్జర్లాండ్ నుంచే వస్తుంది.

## యాక్సెంచర్ ఉద్యోగులకు బ్యాడ్ న్యూస్

**ముంబై, సెప్టెంబరు 18:** ప్రమోషన్‌ల కోసం ఎదురు చూస్తున్న ఉద్యోగులకు ప్రముఖ కన్సల్టింగ్, ఐటి సంస్థ యాక్సెంచర్ చేదు వార్త చెప్పింది. కన్సల్టెన్సీ రంగంలో కొనసాగుతున్న సవాళ్లను సూచిస్తూ యాక్సెంచర్ తన ప్రమోషన్ సైకిల్‌లో గణనీయమైన మార్పును ప్రకటించింది. పదోన్నతుల ప్రక్రియను ఆరు నెలలు ఆలస్యం చేసింది. యాక్సెంచర్‌లో ప్రమోషన్లు ఆనవాయితీ ప్రకారం డిసెంబర్‌లో చేపడతారు. కానీ బ్లూమ్‌బెర్గ్ ద్వారా పొందిన



అంతర్గత కంపెనీ సందేశం ప్రకారం, ప్రమోషన్‌లు ఇప్పుడు వచ్చే జూన్‌లో జరుగుతాయి. కార్పొరేట్ వ్యయం, స్థూల ఆర్థిక అస్థిరత కఠినతరం కావడం వంటి వాటితో ఆర్థిక అనిశ్చిత పరిస్థితులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో కంపెనీ ఈ మార్పు చేసినట్లు తెలుస్తోంది. క్లయింట్ వ్యూహాలు, డిమాండ్ స్థాయిలకు అనుగుణంగా కంపెనీ విజిబులిటీకి కొత్త ప్రమోషన్ షెడ్యూల్ సరిగ్గా సరిపోతుందని కంపెనీ ప్రతినిధి ధ్రువీకరించారు. ఎందుకంటే ఇవి సాధారణంగా సంవత్సరం మధ్య నాటికి స్పష్టంగా తెలుస్తాయి. ఈ వార్తల తర్వాత యాక్సెంచర్ స్టాక్ దాదాపు 5శాతం క్షీణతను చూసింది.

## ఆర్ఇసితో సన్‌షూర్ ఎనర్జీ డీల్

**ముంబై, సెప్టెంబర్ 18:** గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టుల కోసం రూ.10వేల కోట్ల రుణం పొందడానికి, ప్రభుత్వ యాజమాన్యంలోని ఆర్ఇసి (రూరల్ ఎలక్ట్రికల్ కార్పొరేషన్) లిమిటెడ్‌తో ఒప్పందం కుదుర్చుకున్నట్లు సన్‌షూర్‌ఎనర్జీ బుధవారం తెలిపింది. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో మినిస్ట్రీ ఆఫ్ న్యూఅండ్ రెన్యూవబుల్ ఎనర్జీ (ఎంఎన్ఆర్ఇ) నిర్వహించిన 4వ గ్లోబల్ రీ-ఇన్వెస్ట్ మీట్ అండ్ ఎక్స్‌పో సందర్భంగా ఈఒప్పందంపై సంతకాలు జరిగాయి. భారత్‌లో 3 గిగావాట్ల సౌర, పవన, హైబ్రిడ్ ప్రాజెక్టుల అభివృద్ధికి తోడ్పాటునందించడం ఈ భాగస్వామ్యం లక్ష్యం. ఈ ఒప్పందంపై సన్‌షూర్ ఎనర్జీ డైరెక్టర్ అండ్ సిఇఒ శంతను ఫౌగాత్, ఆర్ఇసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (రెన్యూవబుల్ ఎనర్జీ అండ్ బిజినెస్ డెవలప్‌మెంట్) సౌరభ్ రస్తోగ సంతకం చేశారు. ఈ భాగస్వామ్యంతో సన్‌షూర్ ఎనర్జీకి, సోలార్, పవన, హైబ్రిడ్ ప్రాజెక్టులతో భారత్ అంతటా గణనీయంగా విస్తరించడానికి అవకాశం ఉంటుంది.

## రుణాలు తగ్గించుకున్న రిలయన్స్ ఇన్‌ఫ్రా..

**ముంబై, సెప్టెంబరు 18:** అనిల్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ సంస్థ స్టాండెలోన్ రుణాలను భారీగా తగ్గించుకుంది. మొత్తం రుణాలను రూ.3,831 కోట్ల నుంచి రూ.475 కోట్లకు తగ్గించుకున్నట్లు కంపెనీ ప్రకటించింది. దీంతో కంపెనీ షేర్లు రాణిస్తున్నాయి. బిఎస్ఇలో 7శాతం పెరిగి రూ.252.15 వద్ద గరిష్టానికి చేరింది. బకాయిలు తగ్గించుకున్న తర్వాత రిలయన్స్ ఇన్‌ఫ్రా కంపెనీ నికర విలువ రూ.9,041 కోట్లుగా ఉందని కంపెనీ తన ఎక్చేంజ్ ఫైలింగ్‌లో తెలిపింది. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, ఎడెల్వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్, ఐసిఐసిఐ బ్యాంకు, యూనియన్ బ్యాంకుతో పాటు ఇతర రుణదాతల బకాయిలు క్లియర్ చేసినట్లు రిలయన్స్ ఇన్‌ఫ్రా స్పష్టం చేసింది. దీంతో తన స్టాండెలోన్ మొత్తం రుణాలు 87శాతం తగ్గి రూ.475 కోట్లకు చేరాయి.



## విండ్‌ఫాల్ టాక్స్ రద్దు..

**ముంబై, సెప్టెంబర్ 18:** కేంద్ర ప్రభుత్వం ముడి చమురుపై విండ్‌ఫాల్ టాక్స్‌ను తొలగిస్తున్నట్లు ప్రకటించింది. ఈ పన్ను తొలగింపు నిర్ణయం బుధవారం నుంచే అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. ప్రస్తుతం టన్ను ముడి చమురుపై రూ.1,850 వరకు విండ్‌ఫాల్ టాక్స్‌ను 2022 నుంచి గ్యాసోలిన్, డీజిల్, విమాన ఇంధనాల ఎగుమతులపై పన్నును పొడిగిస్తూ వచ్చారు. ప్రస్తుతం దాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం ఆగస్టు 31న దేశీయంగా ఉత్పత్తి చేసే ముడి చమురుపై టన్నుకు రూ.2,100గా ఉండే విండ్‌ఫాల్ టాక్స్‌ను రూ.1,850కి తగ్గించింది.


వసూలు చేస్తున్నారు. కేంద్రం జులై 19, 2022 నుంచి విండ్‌ఫాల్ పన్నును విధించింది. ఈ టాక్స్ అమల్లోకి వచ్చిన తర్వాత దీన్ని పూర్తిగా తొలగించడం ఇది రెండో సారి. చివరిసారి ఏప్రిల్ 4, 2023న ఈ టాక్స్‌ను రద్దు చేస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. ప్రైవేట్ రిఫైనర్‌లు స్థానికంగా చమురు ఉత్పత్తులను విక్రయించడానికి బదులు అధిక మార్జిన్‌ల కోసం విదేశాల్లోని రిఫైనరీలకు అమ్ముతుంటారు. దాన్ని అరికట్టడానికి ప్రభుత్వం విండ్‌ఫాల్ టాక్స్ విధిస్తుంది. పెట్రోలియం ఉత్పత్తులపై రూ.2,400గా ఉన్న లెవీని రూ.2,100కి చేర్చింది. ప్రభుత్వం ప్రతి పదిహేను రోజులకు ఒకసారి ఈ పన్నుకు




సంబంధించి సమీక్ష నిర్వహిస్తోంది. గ్లోబల్ బెంచ్‌మార్క్ బ్రెంట్ క్రూడాయిల్ ధర ఏప్రిల్‌లో బ్యారెల్‌కు 92యుఎస్ డాలర్లుగా ఉండేది. ప్రస్తుతం అది 75 డాలర్లకు పడిపోయింది.

## అమెజాన్ ఇండియా అధిపతిగా సమీర్‌కుమార్

**ముంబై, సెప్టెంబర్ 18:** అమెజాన్ ఇండియా అధిపతిగా సమీర్‌కుమార్ నియమితులయ్యారు. ఈ విషయాన్ని ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్ బుధవారం ప్రకటించింది. అక్టోబర్ 1 నుంచి బాధ్యతలు స్వీకరించనున్నట్లు పేర్కొంది. మనీశ్ తివారీ రాజీనామా అనంతరం ఆ స్థానంలో సమీర్‌కుమార్ బాధ్యతలు చేపట్టనున్నారని వెల్లడించింది.



సమీర్‌కుమార్ 1999లో అమెజాన్‌లో చేరారు. 2013లో అమెజాన్‌డాట్ ఇన్‌ను తీసుకొచ్చిన బృంద సభ్యుల్లో ఈయన కూడా ఒకరు. 'అమెజాన్ వ్యాపార విభాగంలో భారత్ ముఖ్య పాత్ర పోషిస్తుంది. భారత్‌లోని అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఆసక్తిగా ఉన్నాం. అమెజాన్‌డాట్‌ఇన్ తీసుకురావడంలో సమీర్‌కుమార్ కీలకపాత్ర పోషించారు' అని అమెజాన్ ఇండియా ప్రెసిడెంట్ అమిత్ అగర్వాల్ అన్నారు. అమెజాన్ ఇండియా అధిపతిగా ఉన్న మనీశ్ తివారీ ఆగస్టు 6న తన పదవికి రాజీనామా చేశారు. కంపెనీకి వెలుపల ఇతరత్రా వృద్ధి అవకాశాలను అందిపుచ్చుకోవడానికి తివారీ రాజీనామా చేశారు. దీంతో ఈ స్థానంలో తాజాగా సమీర్ కుమార్ బాధ్యతలు చేపట్టనున్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14